LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,123 | పేజీలు -12 | ఆదివారం - 01 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## “ఆప్”ను అంతం చేసేందుకు స్వతంత్ర భారతంలో జరిగిన అతిపెద్ద రాజకీయ కుట్ర ఇది



ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితులందరినీ కోర్టు నిర్దోషులుగా ప్రకటించడంతో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని మోదీ, అమిత్ షాల మీద తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితులందరినీ కోర్టు నిర్దోషులుగా ప్రకటించడంతో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ మిగతా 2లో

## ‘యుద్ధాన్ని మీరు మొదలుపెట్టారు.. మేం ముగిస్తాం’



తమ భూభాగంపై ఇజ్రాయెల్, అమెరికా జరిపిన దాడులపై ఇరాన్ నిప్పులు చెరిగింది.

ఈ దాడులను తీవ్రంగా పరిగణిస్తున్నామని, తగిన సమయంలో గట్టి బుద్ధి చెబుతామని ఇరాన్ స్పష్టం చేసింది.

తమ భూభాగంపై ఇజ్రాయెల్, అమెరికా జరిపిన దాడులపై ఇరాన్ నిప్పులు చెరిగింది. ఈ దాడులను తీవ్రంగా పరిగణిస్తున్నామని, మిగతా 2లో

## ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ అంటే ఎందుకంత ప్రేమ?



- మోదీ ఇజ్రాయెల్ ప్రేమ వెనుక ఉన్నది ఆర్ఎస్ఎస్ భావజాలమేనన్న ఒవైసీ
- నెతన్యాహు లాంటి యుద్ధ నేరస్తుడిని ఆలింగనం చేసుకోవడం సరికాదని వ్యాఖ్యలు
- బంగ్లా మాజీ ప్రధానిని వెనక్కి పంపాలన్న అసదుద్దీన్ ఒవైసీ
- దేశంలో ముస్లింలపై ద్వేషపూరిత దాడులు పెరిగాయని ఆవేదన
- ఓటర్ల జాబితా సవరణ పేరుతో బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపణ

ప్రధాని నరేంద్ర మోదీకి ఇజ్రాయెల్ పట్ల ఉన్న ప్రేమ వెనుక బలమైన భావజాలం ఉందని, ఆర్ఎస్ఎస్ మరియు జియోనిస్టుల సిద్ధాంతాలు మిగతా 2లో

ఓఆర్ఆర్ లోపల రోడ్లలన్నింటినీ పురపాలక శాఖ

# పరిధిలోకి తేవాలి

జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో తయారు చేయాలని అధికారులకు ఆదేశం

అన్నింటికీ ఆ చట్టమే ఆధారంగా ఉండాలని సూచన.. కోర్ ఏరియాలో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యమివ్వాలి

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

ఔటర్ రింగురోడ్డు పరిధిలోని (కోర్ అర్బన్) మూడు మున్సిపల్ కార్పొరేషన్లకు వర్తించేలా గ్రేటర్ హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) చట్టం స్థానంలో కోర్ అర్బన్ చట్టాన్ని తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

అనుమ తులు, రుసుములు, అభివృద్ధి పనుల నిర్వహణ, ఇతర వ్యవహారాలన్నింటికీ ఆ చట్టమే ఆధారంగా ఉండాలని సూచించారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 99 రోజుల కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలో చేపట్టే పనులు తొలుత చేపడతామని సీఎం తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పథకం పింఛన్ సొమ్మును మరో రూ.వెయ్యి పెంచనున్నట్లు తెలుస్తోంది.

2026--27 ఆర్థిక సంవత్సరంలో తీపి కబురు అందించనున్నట్లు తెలుస్తోంది.

**ఇక కోర్ అర్బన్ చట్టం**

**పెన్షన్ రూ 4 వేలకు పెంపు!**

**రోడ్ల నిర్మాణంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి**

**భవనాల పనులు వేగవంతం చేయాలి**



పలు ప్రాంతాల్లో చెత్త ఎక్కడ వేయాలో తెలి యక ప్రజలు ఖాళీ ప్రదేశాల్లో వేస్తున్నారని, ముందుగా చెత్త వేయాల్సిన ప్రాంతాలను గుర్తించి అక్కడ బోర్డులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేసే వారిపై చర్యలు తీసుకోవాలని సీఎం పేర్కొన్నారు.

ఔటర్ రింగురోడ్డు పరిధిలోని (కోర్ అర్బన్) మూడు మున్సిపల్ కార్పొరేషన్లకు వర్తించేలా గ్రేటర్ హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) చట్టం స్థానంలో కోర్ అర్బన్ చట్టాన్ని తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అనుమ తులు, రుసుములు, అభివృద్ధి పనుల నిర్వహణ, ఇతర వ్యవహారాలన్నింటికీ ఆ చట్టమే ఆధారంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 99 రోజుల కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలో చేపట్టే పనులు తొలుత చేపడతామని సీఎం తెలిపారు. పురపాలక, పట్టణాభివృద్ధిశాఖపై రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. కోర్ అర్బన్ ఏరి యాలో పారిశుధ్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పలు ప్రాంతాల్లో చెత్త ఎక్కడ వేయాలో మిగతా 2లో

## ఉపాధ్యాయులకు జీతాలు తగ్గించాలని నివేదిక ఏమిటి?

కాంగ్రెస్ అంటేనే కూల్చివేతలు.. బీజేపీ ఉద్యమమే

రిటైర్ ఉద్యోగులకు బెనిఫిట్స్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు.

విద్యారంగంపై రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళి ఇచ్చిన నివేదిక అసంబద్ధంగా ఉందని అన్నారు.

ఎవరితోనూ చర్చికుండా, క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా నివేదిక ఇచ్చారని విమర్శించారు.




హైదరాబాద్: రిటైర్ ఉద్యోగులకు బెనిఫిట్స్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. విద్యారంగంపై రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళి ఇచ్చిన నివేదిక అసంబద్ధంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎవరితోనూ చర్చికుండా, క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా నివేదిక ఇచ్చారని మిగతా 2లో

## ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు



- ప్రభుత్వ తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డ జగదీశ్ రెడ్డి
- తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ బాధ్యతల స్వీకార కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ బాధ్యతల స్వీకార కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి, మిగతా 2లో

## రాజస్థాన్‌లో పలు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన

**ఆవిష్కరణల స్ఫూర్తికి నీరాజనం: ప్రధాని మోదీ**

సర్వైకల్ క్యాన్సర్‌పై సమరం.. దేశవ్యాప్త హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించిన ప్రధాని మోదీ

14 ఏళ్లు పైబడిన బాలికల కోసం దేశవ్యాప్త హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం

21,800 మందికి పైగా కొత్త ఉద్యోగులకు నియామక పత్రాల పంపిణీ



న్యూఢిల్లీ: భారత గడ్డపై విజ్ఞాన శాస్త్ర వైభవాన్ని చాటిచెప్పిన మహోన్నత ఘట్టం ‘రామన్ ఎఫెక్ట్’ ఆవిష్కరణకు గుర్తుగా శనివారం దేశవ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి మిగతా 2లో

## నేను పార్టీని ప్రకటించాక చాలా సర్‌ప్రైజ్‌లు ఉంటాయి

**నేను చెప్పినట్టే తీర్పు వచ్చింది**

పార్టీ పెట్టేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఇది నాకు ఆశీర్వాదమే

ఢిల్లీ మద్యం కేసు ఇంకా ఉందని బీజేపీ నేతలు మాట్లాడటం విడ్డూరమన్న కవిత

తనను ఐదు నెలల పాటు జైల్లో పెట్టి క్షోభకు గురి చేశారన్న కవిత



తాను రాజకీయ పార్టీని ప్రకటించిన తర్వాత చాలా సర్‌ప్రైజ్‌లు ఉంటాయని తెలంగాణ జాగృతి మిగతా 2లో

## కలెక్టర్.. ఆ 30 ఎకరాల లెక్క చెప్పగలడా?



- నీకు దమ్ముంటే.. రేవంత్ కు ఓపెన్ ఛాలెంజ్
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేతల ప్రభుత్వమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
- భూములు పంచడం చేత కాదు.. భూములు లాక్కోవడం మాత్రమే తెలుసు అంటూ ఘాటు విమర్శలు చేశారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేతల ప్రభుత్వమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు పంచడం చేత కాదు.. భూములు లాక్కోవడం మాత్రమే తెలుసు అంటూ ఘాటు విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోవాలని మిగతా 2లో

శారదా పీఠాన్ని కూల్చడానికి

# రేవంత్ సర్కార్ కుట్ర

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల హరీశ్ రావు మండిపడ్డారు.

కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు అకస్మాత్తుగా చుట్టుముట్టి ఖాళీ చేయాలంటూ భయాందోళనలకు గురిచేస్తున్న నేపథ్యంలో హరీశ్‌రావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు.

ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు రేవంత్ రెడ్డి పాలన తయారైందని హరీశ్‌రావు అన్నారు.

అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని విమర్శించారు.

2019లో కేసీఆర్ ప్రభుత్వంలో కోకాపేట సర్వే నెంబర్ 240లో విశాఖ శారద పీఠానికి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదంతో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించామని తెలిపారు.

పీఠం నిర్వాహకులు ప్రభుత్వానికి 1.05 కోట్లు చెల్లించి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని పేర్కొన్నారు.

**పేదల ఇండ్లతో పాటు గుళ్లు, మఠాలను వదలట్లేదు**

**హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చావు**

**ఉన్న రెండు ఎకరాలను మాత్రం లాక్కుని కూలుస్తావా**

వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు రేవంత్ రెడ్డి పాలన తయారైందని హరీశ్‌రావు అన్నారు. అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని విమర్శించారు.



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ మిగతా 2లో

## రేవంత్, యోగి ఒకటే.. తెలంగాణలోనూ బుల్డోజర్ల పాలన



- రేవంత్ రెడ్డి, యోగి ఆదిత్యనాథ్ ఇద్దరిదీ ఒకటే తీరన్న అక్బరుద్దీన్
- తెలంగాణలోనూ బుల్డోజర్లతో మసీదులు కూల్చివేస్తున్నారని ఆరోపణ
- ముస్లింల విషయంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటైపోతాయని విమర్శ

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరిదీ ఒకటే తీరని ఎంఐఎం శాసనసభ్యుడు అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. యూపీ తరహాలోనే మిగతా 2లో

## సురక్షితమైన డ్రైవింగ్‌తోనే రోడ్డు ప్రమాదాలకు చెక్: టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



నారాయణపేట ఫిబ్రవరి 28(లోకల్ గైడ్)సురక్షితమైన డ్రైవింగ్ తోనే రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చని నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు.రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఉద్దేశంతో అరయివ్,అలైవ్ 2వ విడత కార్యక్రమంలో భాగంగా నారా యణపేట జిల్లా కేంద్రంలోని శాతవాహన డిగ్రీ కళాశాల విద్యార్థులకు సురక్షితమైన డ్రైవింగ్, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రైవర్లు యువకులు ఎవరైనా సరే వాహాలను నడిపేటప్పు డు సురక్షితమైన డ్రైవింగ్ తోనే రోడ్డు ప్రమాదాలు నివా రించవచ్చు అని, వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉంటూ సైన్ బోర్డ్స్ జాగ్రత్తగా గమనిస్తూ వాహనాలు నడ పాలని తెలిపారు.యువత రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మితిమీరిన వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణ మని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించడం ద్వారా ప్రమాదాల్లో ప్రాణ నష్టాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదని, ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం ప్రమాద కరమని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి తన కుటుంబం సమాజ భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై2 గాయత్రి, కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధికి సైన్స్ వెన్నుముక..

డి ఈ ఓ గోవిందరాజు




నారాయణపేట ఫిబ్రవరి 28:(లోకల్ గైడ్)నేటి తరం తోపాటు దేశఅభి వృద్ధికి సైన్స్ వెన్నుముక అని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ గోవిందరాజు అన్నారు. శనివారం కృష్ణ గోకులం పాఠ శాలలో జాతీయ సైన్స్ దినో త్సవం సందర్భంగా చిన్నా రులు నిర్వహించిన సైన్స్ ఫేర్ ను ఆయన సందర్శించి మాట్లాడుతు దేశంలో డాక్టర్స్ ఇంజనీర్స్ సంఖ్యపెరిగిందని కానీ సివి రామన్ లాంటి సైంటిస్ట్ ల కొరత ఉందని అన్నారు. విద్యార్థులు బాగ చదువుకొని పరిశోదనలు చేసి నూతన ఆవిష్కరణలతో గొప్ప శాస్త్ర వేత్తలుగా ఎదిగి పేట జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలని అన్నారు.అంతకు ముందు సివి రామన్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వివిధ వంటకా లతో చిన్నారులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ తిలకించి వంటకాలను రుచిచూసి చిన్నారులతోపాటు వారి తల్లి దండ్రులను ఉపాధ్యాయు లను అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చేర్మెన్ సుదర్శన్ రెడ్డి సైన్స్ అధికారి బాను ప్రకాష్ ,ఎం ఈ రాజేంద్రకు మార్ సూపరింటెండెంట్ నర్సింహా రెడ్డి సీనియర్ అసిస్టెంట్ ఉదయభాను మిడ్డె మిల్స్ జిల్లా అధికారి యాద య్య శెట్టి,ప్రయివేట్ పాఠశాల ల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజేష్ పాఠశాల కరస్పాం డెంట్ డాక్టర్ ఉమాదేవి ప్రిన్సిపాల్ సాజీవ్ కృష్ణ వేణి రిషి స్కూల్ కరస్పాశీ డెంట్ సూరజ్ విద్యార్థులతల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ ఆస్పత్రి నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి శ్రీహరి



నారాయణపేట ఫిబ్రవరి 28:(లోకల్ గైడ్)మక్తల్ పట్టణంలో నూతనం గా నిర్మిస్తున్న 150 పడకల ఆసుపత్రి పనులను రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శనివారం పరిశీలించారు.ఆసుపత్రి పనులు తుది దశ కు చేరుకు న్నాయని తెలిపారు. నిర్మా ణంలో నాణ్యతను మంత్రి స్వయంగా పరిశీలించారు. మిగిలిన పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించా రు.అతి త్వరలో ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి వస్తుందని మంత్రి తెలియజేశారు.

## అమీన్‌పూర్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు -ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, ,(లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్‌పూర్ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని అమీన్‌పూర్ గ్రామంలోని మస్జిద్-ఈ-ఆలంగీర్ వద్ద ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ మోయిన్ ఖాన్ (అలియాస్ బాబా బాయ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుమారు 800 మంది ముస్లిం సోదరులు పాల్గొని సామూహిక ప్రార్థనలు నిర్వహించి అనంతరం ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ కార్యక్రమానికి పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారితో పాటు అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రంజాన్ మాసం క్రమశిక్షణకు దాతృత్వానికి ప్రతీక. ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ పవిత్ర సమయంలో అందరూ కలిసి మెలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉంది. గంగా-జమునా తెహజీబ్‌కు అమీన్‌పూర్ నిలువెత్తు నిదర్శనం. ముస్లిం సోదరులకు అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను," అని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు బాబా బాయ్ మాట్లాడుతూ..రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టే సోదరుల కోసం ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, యునుస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రమోద్ రెడ్డి, కొల్లూరు గోపాల్, ఆసిఫ్, కొల్లూరి యాదగిరి, గాలి గిరి, మైపాల్ రెడ్డి, దాసు యాదవ్, ఐలాపురం నర్సింగ్ రావు, అమీన్‌పూర్ గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ మైనారిటీ మండల అధ్యక్షుడు షోకత్ అలీ, మైనారిటీ పెద్దలు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ .ఏ .రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టివిక్రమార్క ,

లోకల్ గైడ్ :ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ నవీన్ మిట్టల్ గార్ల స్వీయ పర్యవేక్షణ, వారి మార్గదర్శకత్వంలో నేడు ఎస్పీడీసీఎల్ చరిత్రలోనే అత్యధిక గరిష్ట విద్యుత్ డిమాండ్ 6057 మెగావాట్లు శనివారం నమోదు అయ్యిందని సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు . గత ఏడాది మార్చి 11న 5816 మెగావాట్లు గరిష్ట డిమాండ్ నమోదు కాగా, ఈ ఏడాది ఫిబ్రవరి లోనే అత్యధిక గరిష్ట విద్యుత్ డిమాండ్ 6057 మెగావాట్లు నమోదు కావడం గమనార్హం అని స్పష్టం చేశారు . అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించడానికి ముందస్తు ప్రణాళికతో సత్వర చర్యలు చేపట్టినట్లు సీఎండీ వివరించారు. మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. 35 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్ల ఛార్జ్ చేశామని , 366 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేశామని , 7600 ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు చేపట్టామని , ఓవర్‌లోడ్ ఉన్న 33 కెవి 8 ఫీడర్ల ను విభజన చేశామని , 1200 కిలో మీటర్ల మేర 33 కెవి ప్రత్యామ్నాయ (ఆల్టర్నేట్) లైన్ల ఏర్పాటు చేశామని వివరించారు . లో వోల్టేజి తగ్గించడానికి 392 కెపాసిటర్ బ్యాంకులు పెట్టామని చెప్పారు . వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేపట్టడం జరిగిందని తెలిపారు . ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ , లైన్ల పర్యవేక్షణ, లూజ్ లైన్ కనెక్షన్లలు సరిదిద్దడం, అవసరమైన మెటీరియల్ సిద్ధంగా ఉంచడం వంటి పనులు ముమ్మరంగా చేపట్టినట్లు వెల్లడించారు. ప్రతి డివిజన్‌లో అత్యవసర స్పందన బృందాలను సిద్ధంగా ఉంచి, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థ అమలు చేస్తున్నామని తెలిపారు.డిమాండ్ ఎంత పెరిగినా సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ అందించేందుకు . రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకత్వంలో వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.మార్చి, ఏప్రిల్, మే నెలల్లో డిమాండ్ మరింత పెరిగే అవకాశాలు ఉన్నప్పటికీ, అందుకు పూర్తిగా సిద్ధంగా ఉన్నామని, వేసవికాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయని సీఎండీ ఈ సందర్భంగా వివరించారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించిన -ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామి యాదవ్




శేరిలింగంపల్లి, ,(లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భేల్ టౌన్ షిప్‌లోని శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ (విజ్ఞానశాస్త్ర) దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.కవిత అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ భౌతికశాస్త్ర ఆచార్యులు జి.వెంకటయ్య హాజరై ప్రసంగించారు. 1987 నుండి ప్రతి సంవత్సరం ఒక నినాదంతో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం "విజ్ఞానశాస్త్రంలో ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడం" అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రామన్ కాంతి పరిక్షేపంపై చేసిన పరిశోధన (రామన్ ప్రభావం) ఆధారంగా అభివృద్ధి చెందిన రామన్ స్పెక్ట్రోస్కోపీ పద్ధతి రసాయన, వైద్య, నానో టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్ రంగాలలో విస్తృతంగా ఉపయోగపడుతున్నదని వివరించారు. 1930లో నోబెల్ బహుమతి పొందిన ఆయన ఆశియాలోనే తొలి భౌతికశాస్త్రవేత్త అని పేర్కొన్నారు. ఇండియన్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ సైన్స్ తొలి భారతీయ డైరక్టర్‌గా సేవలందించి, బెంగళూరులో సి.వి.రామన్ రీసెర్చ్ ఇన్స్ ట్యూట్‌ను స్థాపించి పరిశోధనలకు పునాది వేశారని కొనియాడారు. శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధ ఆలోచనలు, యువతలో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించడమే ఈ కార్యక్రమాల లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మూఢనమ్మకాల నివారణకు శాస్త్రీయ అవగాహన అవసరమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిశోధన రంగానికి మరింత నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్లు, వర్క్‌షాపులు, ఉపన్యాసాలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సత్య ప్రకాష్, డాక్టర్ అనురాధ, జ్యోతిర్మయి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## 52 మంది లబ్ధిదారులకు రూ.52,06,032 చెక్కుల పంపిణీ

-పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కూకట్పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, కూకట్పల్లి (పార్ట్) డివిజన్లకు చెందిన 52 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన రూ.52,06,032 (యాభై రెండు లక్షల ఆరు వేల ముప్పై రెండు రూపాయలు) ఆర్థిక సహాయాన్ని వివేకానంద నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో చెక్కుల రూపంలో అందజేశారు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ..పేదల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, సిఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతిగా, పేదింటి ఆడబిడ్డలకు పెద్ద అన్నలా అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. దేశంలోనే ప్రత్యేకమైన మానవతా దృక్పథంతో ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తోందని, అర్హులైన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అగస్త్య, నాయకులు దొడ్ల రామకృష్ణ గౌడ్, దామోదర్ రెడ్డి, చిరుమర్తి రాజు, మల్లయ్య, గోపాల్, తిరుపతి, నిఖిల్, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మేరీ మెమోరియల్ స్కూల్ లో ఘనంగా విద్యార్థులు స్వపరిపాలన



నారాయణపేట ఫిబ్రవరి 28:(లోకల్ గైడ్ తెలంగాణ ) కృష్ణా మండలంలోని గుడె బల్లూరు మేరీ మెమోరియల్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినో త్సవంజరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్ కలెక్టర్ గా త్రివేణి, డి ఈ ఓ గా ఐశ్వర్య, ప్రిన్సిపాల్ గా పవన్ కుమార్,వివిధ విద్యార్థులు ఉపాధ్యా యులుగా వ్యవహరించి విశేషంగా ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్, జఖరయ్య, ప్రిన్సిపాల్, వెంకటేష్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అశోక్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీహరి



నారాయణపేట ఫిబ్రవరి 28(లోకల్ గైడ్ తెలంగాణ ) మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ తల్లి ఈడిగి ఉషేనమ్మ శనివారం మరణించారు. మరణ వార్త తెలుసుకొన్న రాష్ట్ర క్రీడా,మత్స్య ,పాడి పరిశ్రమ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శనివారం వారి ఇంటికి వెళ్లి ఉషేనమ్మ భౌతికకా యానికి పూల మాలవేసి నివాళులుఅర్పించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ గౌడ్ ను కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు అద్వితీయం

రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు కిట్లు పంపిణీ హమీద్ షేక్



మిర్యాలగూడ ఫిబ్రవరి 28 (లోకల్ గైడ్ తెలంగాణ)మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రఖ్యాత చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు అద్వితీయమని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కొనియాడారు. పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేసేందుకు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ ముందుకొచ్చారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో హమీద్ షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో మానవతా దృక్పథంతో పలు ముస్లిం కుటుంబాలకు ప్రతి ఏడాది రంజాన్ కిట్లను



అందజేసిన డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు స్ఫూర్తిదాయకమని హమీద్ షేక్ కొనియాడారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదరసోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొవాలని, ప్రతీ ఒక్కరిపై అల్లా అనుగ్రహం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసూద్, ముజీబ్ రెహ్మాన్, నజీర్, బాబా, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి అధికారులు.. ప్రజల ప్రాణాలను కాపాడండి..!



ఖమ్మం జిల్లాచింతకాని :లోకల్ గైడ్ : ఖమ్మం-బోనకల్ ప్రధాన రహదారి అయిన మత్కేపల్లి బస్ స్టాప్ వద్ద ముదిగొండ మండలానికి,జగన్నాధపురం గ్రామానికి మరియు చింతకాని మండలానికి వెళ్లే రింగ్ వద్ద నూతనంగా నిర్మించిన రోడ్డు...తరచూ ప్రమాదాలు జరుగుతున్నవి. ప్రజలు నిత్యం జీవనం చేస్తూ..జగన్నాధపురం గ్రామంలోకి మరియు చింతకాని వెళ్ళటానికి, మరియు మత్కేపల్లి మీదగా ముదిగొండ చేరుకోవటానికి వేసిన రోడ్డుకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయకపోవడం ,ప్రమాదక హెచ్చరిక బోర్డులను లేకపోవడం వల్ల నిత్యం అక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల బారిన పడినవారు, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు స్పందించి వెంటనే అక్కడ ( వాహనాలు నిదానంగా వెళ్లే సదుపాయం) బలమైన స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేయాలని, ప్రమాదక హెచ్చరికలు బోర్డులను పెట్టాలని, ప్రజల ప్రాణాలు కాపాడాలని, వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు .

## విజయవంతంగా ముగిసిన ప్రమాణ-2026

-అలరించిన సాంకేతిక- సాంస్కృతికోత్సవాలు

-విద్యార్థులలో మిన్నంటిన కోలాహలం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లో, ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన వార్షిక సాంకేతిక- సాంస్కృతికోత్సవాలు (ప్రమాణ-2026) శనివారం నిర్వహించిన ఈడీఎం-డీజే నైట్ తో విజయవంతంగా ముగిశాయి. ఈ రెండు రోజుల వేడుకకు విద్యార్థులు, ఇతరుల నుంచి అద్భుతమైన స్పందన కనిపించింది. గీతం హైదరాబాదు ప్రాంగణాన్ని సాంకేతిక, సృజనాత్మక, సాంస్కృతిక వ్యక్తీకరణ యొక్క శక్తివంతమైన సంగమంగా మార్చింది. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసిద్ధ చలనచిత్ర దర్శకుడు బోయపాటి శ్రీను ప్రమాణ- 2026ను లాంఛనంగా ప్రారంభించి, విద్యార్థులను ఉన్నతాశయాల వైపు ప్రేరేపించేలా స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. ప్రసిద్ధ భారతీయ సినిమా దర్శకుడు, స్క్రీన్ రైటర్ హరీష్ శంకర్ కూడా విద్యార్థులను తమ కలలను ఆసక్తి, ధైర్యంతో అనుసరించాలని ప్రేరేపిస్తూ ఉత్సాహభరిత, ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. గ్రాండ్ ఆటో ఎక్స్ పోతో ఆరంభమైన ప్రమాణ-2026, విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేలా పలు కార్యక్రమాలకు నెలవుగా మారింది. సాంస్కృతిక సాయంత్రాలలో ది డెక్కన్ ప్రాజెక్ట్, హెడ్ లైనర్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ప్రఖ్యాత నేపథ్య గాయని గీతా మాధురి తన శ్రావ్యమైన గాత్రవిన్యాసం తో అందరినీ మంత్రముగ్ధులను చేశారు. తరువాత హై-ఎనర్జీ డీజే యువతతో చిందులేయించింది. ఇక ముగింపు వేడుక మరింత శోభాయమానంగా మారి విద్యార్థుల కేరింతలతో మార్మోగిపోయింది. కాశ్యప్-ది మ్యూజికల్ సెన్సేషన్, డీజే స్వాట్రెక్స్ ల అద్భుతమైన ప్రదర్శనతో గ్రాండ్ ఫినాలే ఉత్సాహాన్ని రెట్టింపు చేసి, మరపురాని ఈడీఎం అనుభూతిని అందించింది. నృత్యం, సంగీతం, స్కిట్లు, సాంస్కృతిక యుద్ధాలతో ఉన్నత స్థాయి పోటీలు విద్యార్థులకు వారి ప్రతిభ, సృజనాత్మకతను ప్రదర్శించడానికి అసాధారణమైన వేదికను అందించింది. హైదరాబాదు చుట్టుపక్కల కళాశాలల నుంచి విద్యార్థులను ప్రమాణ-2026 ఆకర్షించి, వారిలో ఆరోగ్యకర మైన పోటీ, సహకార స్ఫూర్తిని పెంపొందించింది. గీతం హైదరాబాద్ నాయకత్వం ఖచ్చితమైన ప్రణాళిక, తిరుగులేని మద్దతు ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేయడానికి దోహదపడింది. ప్రమాణ-2026తో, గీతం మరోసారి ఆవిష్కరణ, ప్రతిభ, సమగ్రాభివృద్ధిని పెంపొందించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించ డమే గాక, సృజనాత్మకత, శ్రేష్ఠతకు కేంద్రంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.

## సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా 'కొండా అశ్వత్

రంజాన్ కిట్ల పంపిణి అభినందనీయం హమీద్ షేక్



మిర్యాలగూడ ఫిబ్రవరి 28 (లోకల్ గైడ్ తెలంగాణ ) తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట్ జిల్లాకు చెందిన కొండా అశ్వత్ సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచారని స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ అభివర్ణించారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరసోదరీమణులకు సహాయసహకారాలు అందించేందుకు ఆయన ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. దీనిలో భాగంగా శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో కొండా అశ్వత్ ఆర్థిక సహకారంతో రంజాన్ కిట్లు పంపిణీ చేసిన అనంతరం హమీద్ షేక్ మాట్లాడారు. భక్తి శ్రద్ధలతో ప్రతీ ఒక్కరూ నెలరోజుల పాటు రంజాన్ ఉపవాసదీక్షలను చేపట్టాలని, ప్రపంచ శాంతి కోసం అల్లాను ప్రార్థించాలని కోరారు. నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పవిత్ర మాసంలో శక్తివంచన లేకుండా సాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని హమీద్ షేక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అలీ, మీర్జా బేగ్, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం




ఖమ్మం :లోకల్ గైడ్ :ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాల పాటు కొనసాగిన సామాజిక ఉద్యమంలో జాతి కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన దండోరా ముద్దుబిడ్డలను , మాదిగ అమరవీరులను ఘనంగా స్మరించుకుందాం . వారి ఆశయమైన ఎస్సీ వర్గీకరణను సాధించుకొని నేడు ఫలితాలను జాతి పొందుతున్న ఈ సందర్భంలో మాదిగ అమరుల త్యాగాలను ఎలుగెత్తి చాటి చెప్పుదాం .వారి జ్ఞాపకాలను మనసునిండా స్మరించుకుందాం .కావునా మార్చి 1న ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో, ప్రతి మాదిగ పల్లెల్లో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మె దగ్గర రేపు ఉదయం మాదిగ అమరవీరుల సంస్మరణ సభలు జరపాలి. ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలోపాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. సామాజిక ఉద్యమాభివందనాలతో...ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి అనుబంధ సంఘాల ఖమ్మం జిల్లా కమిటీలు

## శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో గణంగు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కొండాపూర్ శ్రీరాంనగర్ బి-బ్లాక్‌లోని శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ లో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రకృతి, నిత్య జీవితానికి సంబంధించిన అనేక శాస్త్రీయ నమూనాలను విద్యార్థులు స్వయంగా తయారు చేసి, వాటి పనితీరు, అవసరాన్ని స్పష్టంగా వివరిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. యూకేజీ నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో రూపొందించిన శాస్త్ర నమూనాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు తయారు చేసిన రోబో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆ రోబో అటూ ఇటూ సంచరిస్తూ అందరినీ పలకరించడం విశేషంగా నిలిచింది. పాఠశాల మేనేజ్‌మెంట్ తరఫున డైరెక్టర్ సాయి కార్యక్రమాన్ని సందర్శించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుధా మాట్లాడుతూ..ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు పిల్లలలోని సృజనాత్మకతను వెలికితీస్తాయని, వారు నేర్చుకున్న అంశాలను ప్రదర్శించే మంచి వేదికగా నిలుస్తాయని తెలిపారు. ఆహ్వానితులైన తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమం చివరగా ప్రిన్సిపాల్ సుధా విద్యార్థులు మరింత శ్రమించి విజ్ఞాన రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి

**-హఫీజ్‌పేట్‌లో మెగా అవగాహన సదస్సు-2000 మందికి పైగా మహిళలకు ఉచిత చీరల పంపిణీ**



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హఫీజ్ పేట బీజేపీ రాష్ట్ర నాయకులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరేలా పార్టీ కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. బీజేపీ హఫీజ్‌పేట్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని బిల్వై హోమ్ వద్ద మెగా కేంద్ర ప్రభుత్వ పథకాల అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవి కుమార్ యాదవ్ హాజరై సేవకులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఉజ్వల, ఆయుష్మాన్ భారత్, పీఎం ఆవాస్ యోజన తదితర పథకాలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించారు. మహిళా సాధికారత, యువత ఉపాధి అవకాశాలు, ఆరోగ్య పరిరక్షణ, విద్యాభివృద్ధి అంశాలపై ప్రత్యేక చర్చలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 2000 మందికి పైగా మహిళలకు ఉచిత చీరలు పంపిణీ చేశారు. అలాగే విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖులను సత్కరించి మెమోరాండాలు అందజేశారు. జనప్రియ ప్రాంతానికి చెందిన పార్టీ కార్యకర్త కార్తిక్ మృతి పట్ల బీజేపీ రాష్ట్ర నాయకులు బోయిని మహేష్ యాదవ్ శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ..హఫీజ్‌పేట్ డివిజన్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువవుతామని తెలిపారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి వేడుకను సంతోషోత్సాహాలతో ముగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగుల్ గౌడ్, ఆకుల లక్ష్మణ్, మాణిక్ రావు, జితేందర్, కోటేశ్వరరావు, రవి గౌడ్, శ్రీధర్ రావు, రమణయ్య, సత్యనారాయణ, రాజు ముదిరాజ్, పాలం శ్రీనివాస్, జగన్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, బాబు రెడ్డి, దేవేందర్ దాస్, సురేష్ కురుమ, సురేష్, రవి ముదిరాజ్, అశోక్, రాజు యాదవ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ విద్యా నికేతన్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుక



చర్ల : లోకల్ గైడ్ :జాతీయ విజ్ఞాన దినోత్సవ సందర్భంగా శ్రీ సరస్వతి విద్యా నికేతన్ లో సైన్స్ డే ని నిర్వహించారు. 1928లో సర్ సీ వీ రామన్ ఎఫెక్టును కనుగొన్న సందర్భంగా ఈ సైన్స్ డే ని జరుపుకుంటారని, ఈ సంవత్సరపు థీమ్ విజ్ఞాన శాస్త్రంలో మహిళలు వికసిత్ భారత్ నడిపించడని, విజ్ఞాన శాస్త్రం కేవలం పాఠ్యపుస్తకాలు లేదా సూత్రాల గురించి కాదని, ఉత్సుకత, ఆవిష్కరణ, సమస్య పరిష్కారం గురించి అని, మనం రోజువారీ ఉపయోగించే సాంకేతికత నుండి వైద్య పురోగతుల వరకు, విజ్ఞాన శాస్త్రం మన జీవితంలోని ప్రతి అంశాన్ని ప్రభావితం చేస్తుంది అని, విద్యార్థులారా, శాస్త్రీయ మనస్తత్వాన్ని పెంపొందించుకోవడం, ఉత్సుకతను, ప్రయోగాలను స్వీకరించడం చాలా అవసరమని, భారతదేశ శాస్త్రీయ పురోగతికి మార్గం సుగమం చేసిన డాక్టర్ ఏ పీ జే అబ్దుల్ కలాం, హోమీ జే భాభా, కల్పనా చావ్లా వంటి వారినీ గుర్తు చేసుకుంటూ ప్రేరణ పొందాలని, విజ్ఞాన శాస్త్రం కేవలం ఒక విషయం కాదని, ఒక ఆలోచనా విధానమని విద్యార్థిని, విద్యార్థులకు సంస్థ డైరెక్టర్ లిఖిత వివరించారు. విజ్ఞాన దినోత్సవంలో భాగంగా విజ్ఞాన ప్రదర్శన విద్యార్థుల స్వయంగా శాస్త్రీయ నమూనాలను తయారుచేసి వాటిని వివరిస్తూ ప్రదర్శించి ఉపాధ్యాయులను తల్లిదండ్రులను తోటి విద్యార్థులను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా విద్యార్థి టోనీ నీటి ఆదా నమూనా, జోయెల్ ప్రిన్స్ ఫొటోసింథసిస్ నమూనా,మోక్షిక మన పర్యావరణం నమూనా మరియు జయనేష్ నీటి కాలుష్య నమూనాలను తయారు చేసి చాలా చక్కగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులందరూ పాఠశాల ఆవరణలో ముక్తకంఠంతో సైన్స్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్, సైన్స్ ఫర్ బెటర్ లైఫ్ అని నినదించారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయుని పూజ, చంద్రకళ ఆధ్వర్యంలో అరుణ రాజేశ్వరి శ్రావణి సహకారంతో నిర్వహించారు.

# జాజాపూర్ పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం



నారాయణపేట ఫిబ్రవరి 28:లోకల్ గైడ్ :నారాయణపేట మండలం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వ సందర్భంగా సైన్స్ పితా మహుడు సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు.జాతీయ సైన్స్ దినోత్సవ నిర్వహించుకొని విద్యార్థులకు క్విజ్ ముగ్గుల పోటీ డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. సి వి రామన్ పేరు ఆకృతిలో విద్యార్థులు నిలబడి ప్రదర్శించి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి , జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ మాట్లాడుతూ ద్రవాలపై పడి న కాంతి కిరణాలు ఎలా పరిక్షేపం చెందుతాయో (చెదురుతాయో) తెలిపే పరిశోధన ఫలితాన్నే రామన్ ఎఫెక్ట్ అంటారు.రామన్ 1928లో ఒక రంగు కాంతి పుంజం ఒక ద్రవంలోకి ప్రవేశించిన ప్పుడు, ఆ ద్రవం ద్వారా చెల్లాచెదురుగా ఉన్న కాంతిలో ఒక భాగం వేరే రంగులో ఉంటుందని కనుగొన్నారనీ తెలిపారు. ఆయన జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ మధుసూదన్ రావు లక్ష్మణ్ ప్రతాప్ నరసింహ శశిరేఖ నిర్మల మంగళ శ్రీదేవి రఘురాం రెడ్డి , మాణిక్యప్ప వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# చేనేత కళాకారులకు సంత్ కబీర్ అవార్డులు మార్చి 23 వరకు దరఖాస్తులు చేసుకోవాలి

చేనేత ఏ డి బాబు

నారాయణపేట ఫిబ్రవరి 28:లోకల్ గైడ్ : చేనేత వృత్తిలో నైపుణ్యం కలిగి ఉన్న చేనేత కళాకా రులకు న్యూ డిల్లీ జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమము క్రింది 2025 కు గాను సంత్ కబీర్ అవార్డులు, జాతీయ చేనేత అవార్డులు ఇవ్వటానికి నిర్ణయం తీసు కున్నట్లు చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు డి .బాబు ఒక ప్రకటనలో తెలిపారు.సంత్ కబీర్ అవార్డుకు అర్హతలు తెలుపుతూ గతములో జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డు పొందిన చేనేత కళాకారులు (వీవింగ్ కేటగిరి) 31-12-2025 నాటికి 50 సంవత్సరాల వయస్సు కలిగి, చేనేత రంగంలో 20 సంవత్సరాల అనుభవము ఉండాలనీ తెలిపారు.జాతీయ చేనేత అవార్డుకు చేనేత కళాకారులు 31-12-2025 నాటికి 30 ఏళ్ల లోపు వయస్సు కలిగి, చేనేత రంగంలో 5 ఏళ్ల అనుభవము ఉండాలనీ, ఇతర రంగములోని కళాకారులు31-12-2025 నాటికి 30 ఏళ్ల వయస్సు కలిగి, చేనేత రంగంలో 0ఆడేళ్ల అనుభవము ఉండాలనీ తెలిపారు.ఆసక్తి గల చేనేత కార్మికులు వివింగ్, డిజైనింగ్ కేటగిరీ క్రింద www.handlooms.nic.in అనే వెబ్ సైట్ లో మార్చి 23 లోగా దరఖాస్తు చేసుకొని, అట్టి దర్జాస్తును చేనేత సేవ కేంద్రం, హైదరాబాద్ కార్యాలయంలో సమాచారము ఇవ్వలని తెలిపారు.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరతో అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ స్లాబ్

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 28 : కారేపల్లి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ ఆఫీస్ నూతన నిర్మాణ క్రమంలో భాగంగా సమర్ధవంతంగా నిర్మాణా విషయంలో ఎటువంటి జాప్యం జరగకుండా స్లాబ్ వేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ప్రవీణ్, ఎమ్మెల్యే ముఖ్య అనుచరులు ఎస్. ఎన్ నాయక్, భూక్యా కాసనా నాయక్, కాంట్రాక్టర్ రాంబాబు, తదితరులు పాల్గొన్ని స్లాబ్ నాణ్యతలో ఎటువంటి రాజీ పడకుండా రాబోయే ముందు తరాలను దృష్టిలో పెట్టుకోని కాంట్రాక్టర్ కు పలు సూచనలు గవిస్తూ స్లాబ్ ను విజయవంతంగా పూర్తిగావించ్చినారు. ఈ సందర్భంగా పంచాయతీ ఆఫీస్ నిర్మాణం కొరకు నిధులను, ముందడుగు వేసిన స్థానిక ఎమ్మెల్యే మాలతో రాందాస్ నాయక్ కు అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అప్పాయిగూడెం పంచాయతీ పరిధిలోని తులిస్య తండా శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవస్థానం ప్రహరీ నిర్మాణం కై ధాత శ్రీ లక్ష్మి ప్రసన్న బోర్ వెల్ అధినేత బోర్వెల్ శ్రీను గ్రామ పంచాయతీ. పెద్దల సమక్షంలో రూ 5 వేలు అందజేసారు. ఈ కార్యక్రమం లో అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్, గుగులోత్ లచ్చిరాం, భూక్యా కాస్నా, భూక్యా రాములు, పల్తీయా వెంకటేష్, శివ, రాంజీ, వంకుడోత్ భద్రు, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లలకు బర్మవత్ కోటేశ్వరరావు (కోటి ) వైర్లెస్ మైక్ స్పీకర్ వితరణ

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 28 : కారేపల్లి మండలం మాదారం గ్రామ పంచాయతీ పరిధిలోని గోవిందు తండా గ్రామంలోని ఎం పీ పీ ఎస్ పాఠశాలలో విద్యాభివృద్ధికి పిల్లలలా మానసిక ఆనందత్సువానికై తోడ్పడే విధంగా బర్మావత్ కోటేశ్వరరావు ( కోటి ) మైక్, మౌత్ స్పీకర్‌ను పాఠశాలకు వితరణ గా అందజేసారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్‌మాస్టర్ కే రవి మాట్లాడుతూ ప్రార్థన సమయాలు, ప్రత్యేక దినోత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఈ మైక్ సిస్టమ్ పిల్లలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల ప్రతిభాభివృద్ధికై గ్రామస్థుల సహకారం అభినందనీయమని హర్షం వ్యక్తం చేసినారు. బర్మావత్ కోటేశ్వరరావు (కోటి ) మాట్లాడుతూ, గ్రామంలోని పిల్లలకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని సంగర్వాంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయురాలు దేవిక, గ్రామ పెద్దలు పాలిత్య వీరన్న, పులి బుజ్జి జానయ్య, బర్మవత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ టైలర్స్ డే టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు

గట్ల శ్రీనివాస్...వెల్లడి



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి28(లోకల్ గైడ్ న్యూస్):నర్సంపేటలో టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన టైలర్స్ డే ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపిన టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగట్ల శ్రీనివాస్అనంతరం వారు మాట్లాడుతూ.ప్రపంచ టైలర్స్ డేకుట్టు కళకు గౌరవం తెలిపే ప్రత్యేక దినోత్సవం అన్నారు. మన రోజువారీ జీవితంలో దుస్తులు ఎంత అవసరమో చెప్పనక్కర్లేదు కానీ ఆ దుస్తులు మనకు అందంగా, సౌకర్యంగా తయారయ్యే వెనుక ఉన్న శ్రమను మనం చాలాసార్లు గమనించము ఆశ్రమకు ప్రతీకగా నిలిచే వ్యక్తి టైలర్ (దర్జీ)కుట్టు కళను వృత్తిగా చేసుకుంటూ,మన అవసరాలకు తగినట్లుగా దుస్తులను రూపొందించే టైలర్లకు గౌరవం తెలపడానికి జరుపుకునే ప్రత్యేక దినమే టైలర్స్ డే అనితెలియజేశారు.ఆధునిక కాలంలో టైలర్ల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు ఈరోజుల్లో రెడీమేడ్ దుస్తులు అందుబాటులో ఉన్నప్పటికీ, కస్టమ్ టైలరింగ్కు ప్రత్యేక గుర్తింపు ఉంది. మన శరీరానికి సరిపోయే విధంగా కుట్టించిన దుస్తులు వేసుకోవడం వల్ల కలిగే సౌకర్యం వేరే స్థాయిలో ఉంటుందని తెలిపారు.ఆధునిక టైలర్లు కేవలం కుట్టు పనికే పరిమితం కాకుండా, ఫ్యాషన్ డిజైన్,ప్యాటర్న్ మేకింగ్,ఎంబ్రాయిడరీ,స్టైలింగ్ సూచనలుఇవన్నీ అందిస్తున్నారు.అందుకే టైలర్స్ డే అనేది ఈ నైపుణ్యాలన్నిటినీ గౌరవించే రోజు అన్నారు.ఈ కార్యక్రమంలో టైలర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రామగిరి రవి,పైతర్ వెంకటేష్,ప్రధాన కార్యదర్శిలు న్యాతిని రవి, కోశాధికారి రామగిరి రవి, కార్యవర్గ సభ్యులు ప్రకాష్, కమిటీ సభ్యులు కర్ణ కృష్ణ, మధు,సంగ సత్యనారాయణ, సాయి బాబా, గట్ల రాంచందర్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలపై ప్రభుత్వ ప్రభావాన్ని నియంత్రించడం: నష్టాలు, హక్కులు & సంస్కరణ" అనే అంశంపై ( టి ఎఫ్ టి ఎల్) సమావేశాన్ని నిర్వహించింది

**కృత్రిమ మేధస్సును అడ్డుకోకుండా స్వీకరించడం, ఉద్యోగాలు, కార్మికుల హక్కులు మరియు పెరుగుతున్న అసమానతలపై దాని ప్రభావంపై ఏ ఐ పి సి నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.**






కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28 ( లోకల్ గైడ్ ప్రతినిధి)ఉద్యోగాలపై ప్రభుత్వ ప్రభావాన్ని నియంత్రించడం: నష్టాలు, హక్కులు & సంస్కరణ" అనే అంశంపై "టుగెదర్ ఫర్ టెక్ లైవ్స్ ( టి ఎఫ్ టి ఎల్)" ప్రచారం కింద ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ ( ఏ ఐ పి సి) తెలంగాణ సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించింది.కృత్రిమ మేధస్సును అడ్డుకోకుండా స్వీకరించడం, ఉద్యోగాలు, కార్మికుల హక్కులు మరియు పెరుగుతున్న అసమానతలపై దాని ప్రభావంపై ఏ ఐ పి సి నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఏ ఐ పి సి ఐటీ హెడ్ నితిగ్న హర్కర మాట్లాడుతూ, రక్షణ చర్యలు లేకుండా వేగంగా విస్తరించడం వల్ల ఉద్యోగాలు స్థానభ్రంశం చెందుతున్నాయని మరియు కార్మికుల గౌరవం క్షీణిస్తోందని అన్నారు. ఏ ఐ పి సి . తెలంగాణ సభ్యుడు రాఘవేందర్, బలమైన కార్మిక రక్షణలు మరియు కార్మికుల గౌరవంతో సాంకేతికత ముందుకు సాగాలని నొక్కి చెప్పారు. క్రమబద్ధీకరించని ఏఐ అధికారాన్ని కేంద్రీకరించి అసమానతను పెంచుతుందని సీనియర్ ఏ ఐ పి సి నాయకుడు ఇర్ఫాన్ అజీజ్ హెచ్చరించారు, కార్మిక అనుకూల మరియు నియంత్రణ సంస్కరణలను కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆదిత్య రెడ్డి జి గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ కార్మికుల అల్గోరిథమిక్ దోపిడీని హైలైట్ చేసి న్యాయమైన వేతనాలు, పారదర్శకత మరియు సామాజిక భద్రత కోసం పిలుపునిచ్చారు.పరిశ్రమ, విద్యాసంస్థలు, పౌర సమాజం మరియు యువతకు చెందిన వాటాదారులు నైతిక, పారదర్శక మరియు జవాబుదారీతనం కలిగిన ఆల్ గవర్నెన్స్‌తో పాటు నైపుణ్యాభివృద్ధి మరియు సామాజిక రక్షణ అవసరాన్ని నొక్కి చెప్పారు. జీవనోపాధిని రాజీపడని విధంగా బాధ్యతాయుతమైన ఆల్ నియంత్రణ, న్యాయమైన పరివర్తన విధానాలు మరియు సమ్మిళిత వృద్ధికి ఈ సమావేశం ఏకగ్రీవంగా పిలుపునిచ్చింది. ఏ ఐ పి సి తెలంగాణ కార్మికుల హక్కులను పరిరక్షించడానికి మరియు అల్ యుగంలో ప్రజలే ప్రధాన విధానాన్ని నిర్ధారించడంలో తన నిబద్ధతను పునరుద్ఘాటించింది.ఏ ఐ పిసి రాఘవేందర్ సభ్యుడుఇర్ఫాన్ అజీజ్ - సీనియర్ ఏఐపిసి సభ్యుడుశశాంక్ పసుపులేటి ఎం ఎస్ ఎం ఈ రాష్ట్ర అధిపతిమరియా తబస్సుమ్ - రాష్ట్ర విద్యాసంస్థల అధిపతినరేష్ , శ్రవణ్, రాజ్ సిరిసిల్ల, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# చిన్నయ్య వారి వివాహ మహోత్సవంలో

**-పాల్గొన్న..మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, భేరి రామచంద్ర యాదవ్**



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): షాద్‌నగర్‌లోని సాయి రాజా ఫంక్షన్ హాల్‌లో చిన్నయ్య గారి నర్సింలు యాదవ్ దంపతుల ఆహ్వానం మేరకు వారి ఏకైక పుత్రుడు శివకుమార్ యాదవ్, కావలి సుగుణ, రవి యాదవ్ దంపతుల ఏకైక పుత్రిక లాస్య కీర్తి వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు, పరిగి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే భేరి రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. నూతన దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యాదగిరి యాదవ్, చిపిరి రవి యాదవ్, కాంటెస్టెడ్ సర్పంచ్ పద్మారం వెంకటేష్ యాదవ్, వెంకటయ్య కుమార్ యాదవ్, ఆర్‌కే సాయన్న ముదిరాజ్, సినీ దర్శకుడు మురళి యాదవ్ తదితర ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు, యాదవ సమాజానికి చెందిన పెద్దలు, మహిళలు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వివాహ వేడుక ప్రశాంతంగా, ఆనందోత్సాహాలతో ముగియగా, ఘనంగా నిర్వహించినందుకు కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు.

# ముమ్మరంగా సామాజిక, ఆర్థిక సర్వే... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం: లోకల్ గైడ్:ఇప్పటివరకు సర్వేలో ఖమ్మం జిల్లాకు చెందినవారు 522, ఇతర జిల్లాలకు చెందినవారు 107, ఇతర రాష్ట్రాలకు చెందినవారు 3అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరుసంబంధించిన వ్యక్తులు సర్వేకు సహకరింఖమ్మం,ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో ఫిబ్రవరి 24న భూదాన్ భూములలో చేపట్టిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే ముమ్మరంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని 21 మంది తహశీల్దార్లకు సంబంధిత వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేయగా, ఇప్పటి వరకు ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన 182 మంది, ఖమ్మం జిల్లాలోని ఇతర మండలాలకు చెందిన వారు 340 మంది ఉన్నారని, అలాగే రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందినవారు 107 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు.సర్వే ప్రక్రియ కొనసాగుతుందని, యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు చేపట్టినట్లు, పూర్తి అయిన తర్వాత అర్హులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. సర్వే కు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సామాజిక, ఆర్థిక సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నా

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వడ్డే కృష్ణయ్య తమ్ముడు యాదయ్య గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్

**రాష్ట్ర అధ్యక్షుడు వాలేపు శివకుమార్, వడ్డెర సంఘం నాయకులు**

లోకల్ గైడ్ తెలంగాణ /రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం:కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వడ్డే కృష్ణయ్య తమ్ముడు యాదయ్య గృహప్రవేశ కార్యక్రమానికి వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డే కృష్ణయ్య తమ్ముడు యాదయ్య గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ హాజరయ్యారు. అనంతరం గృహప్రవేశం పూజా కార్యక్రమంలో పాల్గొనీ తీర్థ ప్రసాదాల స్వీకరించారు. సంఘం నాయకులు గృహ యజమాని యాదయ్యకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణయ్య సంఘం నాయకులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర రాష్ట్ర సెక్రటరీ జరపాటి రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రవి, రిటర్న్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి, వడ్డెర సంఘం నాయకులు మంజునాథ్, షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం




సిద్ధిపేట జిల్లా (లోకల్ గైడ్ తెలంగాణ) ఫిబ్రవరి 28: సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు, పలు అంశాల గూర్చి పశు వుల డాక్టర్ల తో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ మాంసం ఉత్పత్తి పెంచడమే కాకుండా తద్వారా ఉపాధి కోసం ఎదురుచూసే వారికి ఆదాయం పెంపొందించేందుకు రైతులకు గుర్తించాలని తెలిపారు.జిల్లాలో పశు సంపద ను ప్రతి రైతును కలిసి పశువులకు చీణావీ యాప్ లో ఆధార్ సీడింగ్ ప్రక్రియ రోజు వారిగా ఒక పూర్తి చెయ్యాలని తెలిపారు.8వ విడత ఎఫ్ఎండి వాక్సినేషన్ మార్చి-2026 లో పూర్తి చెయ్యాలని తెలిపారు. పశు ఔషద విక్రయ కేంద్రాల ఏర్పాటు, పిఎఫ్ఎంఎస్ - ఎఫ్ఎండి వ్యాక్సినేషన్ రెమ్యూనరేషన్ పబ్లిసిటీ ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్, ఇంటిగ్రేటెడ్ శాంపిల్ సర్వీస్ స్కీం, నేషనల్ ఆర్టిఫిషియల్ ఇన్ సెమినేషన్ ప్రోగ్రాం మరియు సెక్స్ స్టోరేజ్ సిమెంట్ ప్రోగ్రామ్స్ లను సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు.పశు వైద్యశాలలో డాక్టర్లు రైతులకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని పశువులకు మంచి వైద్యం, వ్యాక్సిన్లు వెయ్యాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గంజాయి మత్తు నుండి యువతను కాపాడుకుందాం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి28(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం లో గంజాయి రహిత నగరంగా మారుద్దాం అన్నారు.గంజాయిని విక్రయించే కీలక వ్యక్తులను పట్టుకొండి,అక్రమ ఇసుక రవాణాకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించండి,దేశ భవిష్యత్తుయిన యువత గంజాయి మత్తు బానిసలు కాకుండా గంజాయి విక్రయించే మూలాలపై దృష్టి పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశాన్ని శనివారం కాకతీయ మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముందుగా పెండింగ్ కేసులు,నిందితుల అరెస్టు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులు,వారెంట్లు, అధికారులు, సిబ్బంది పనితీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నేరాల నియంత్రణకై తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేస్తూ కమిషనరేట్ పరిధిలో పేకాటరాయుళ్ళపై కఠినంగా వ్యవహరించాలని, ప్రధానంగా శివారు ప్రాంతాల్లో స్థానిక పోలీసులు నిరంతరం నిఘా పెట్టాలని,చోరీలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని, అధికంగా చోరీలు జరిగే ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, అదే విధంగా యం.జి.యం, రైల్వే స్టేషన్ల ప్రాంతాల్లో సైతం సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు,కృషి చేయాలని, స్టేషన్ అధికారులు తమ పరిధిలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేయాలని, గంజాయి వినియోగదారున్ని పట్టుకోవడంతో మన బాధ్యత అయిపోతుందని అనుకొంకుండా గంజాయిని విక్రయించే వారి గుర్తించి అరెస్టు చేయాలని, ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని,అక్రమ ఇసుక రవాణాపై స్టేషన్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని, ఎవరైన ఆలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని, అలాగే రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అధికారులు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్,రాజమహేంద్ర నాయక్,కవిత, శుభంనాగ్ తో పాటు అదనపు డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, అర్.ఐలు ఎస్.ఐలు పాల్గోన్నారు.



# విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలి.

- ఇందూర్ గ్రామ సర్పంచ్ వెంకటేష్.
- విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం.



లోకల్ గైడ్/తాండూర్: విద్యార్థులకు మధ్యాహ్నం వడ్డించే ఆహారం రుచికరంగా ఉండాలని ఇందూర్ గ్రామ సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృషి చేయాలన్నారు. మార్కుల కోసం కాకుండా సబ్జెక్టు పైన పూర్తి పట్టు సాధించేందుకు గుణాత్మక మార్పులు తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బలరాం, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు మీటర్ రీడర్స్ విద్యుత్ యజమాన్యం.

30 రోజుల పని దినం కల్పించాలి.



మిర్యాలగూడ ఫిబ్రవరి 28 (లోకల్ గైడ్ తెలంగాణ)మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ మీటర్ రీడర్స్ పీస్ వర్కర్స్ యూనియన్ కార్మికులు వారి సమస్యల గురించి విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్, రాష్ట్ర నాయకులకు వారి సమస్యల గురించి వినతిపత్రం ఇవ్వటం జరిగినది విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకన్న, సీతారాములు మాట్లాడుతూ రాష్ట్రంలో మీటర్ రీడర్స్ గా గత 15 సంవత్సరాల పై నుండి విద్యుత్ శాఖలో మీటర్ రీడింగ్ తీసుకుంటూ లైన్మెన్ ల కింద పనులు చేసుకుంటూ ప్రాణాలు పణంగా పెట్టి స్తంభాలు ఎక్కి పూర్తి బాధ్యతతో పనులు చేస్తున్నారు విద్యుత్తు యజమాన్యం వీరిని గుర్తించి మీటర్ రీడింగ్ తోపాటు మిగతా 15 రోజులు 30 రోజులు పని దినాలు కల్పించాలి వారి యొక్క కోరిక న్యాయమైనది మీటర్ రీడర్స్ వారు రెండవ తారీకు నుండి కరెంటు మీటర్ల రీడింగ్ లు తీయడం బందు చేస్తూ హైదరాబాదులో ధర్నా చౌక్ దగ్గర ధర్నాకు పాల్పడుతున్న కార్మికులకు వెంటనే విద్యుత్ శాఖ యజమాన్యం వారు వెంటనే మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులను పిలిపించి వారికి సంబంధించిన న్యాయపరమైన విధులను అప్పగించాలని విద్యుత్ బిసి సంక్షేమ సంఘం కోరడమైనది విద్యుత్ బిసి సంఘ నాయకులు కోచం మారయ్య, కోటేశ్వరరావు,విద్యుత్ శాఖ మీటర్ రీడర్స్ యూనియన్స్ నాయకులు మునీర్, శ్రీకాంత్, సైదా, అజయ్ నాయక్, మనసురాలి, కోటేష్, నాగార్జున, కరుణాకర్ రెడ్డి, శ్రీను, వినోద్ కుమార్, రాము, మహేష్, నాగరాజు, ప్రశాంతు, శశిధర్, మేష నాయక్, మల్లేష్, కొంపెల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులు చేస్తే సహించేది లేదు

## అగ్రవర్ణ చేతిలో దాడికి గురైన

## మొండి కత్తి లింగయ్య కుటుంబాన్ని పమర్శించిన దళిత సంఘాలు



మిర్యాలగూడ ఫిబ్రవరి 28 (లోకల్ గైడ్ తెలంగాణ)మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ కు చెందిన మొండి కత్తి లింగయ్య సతీమణి జానకమ్మ గత 15 రోజుల క్రితం తనకిష్టమైన కుక్కని రోడ్డుమీద తీసుకొని పోతుండగా పది రోజుల మీ కుక్క వల్ల ఇబ్బంది ఎదురైతుందని జానకమ్మ మీద గొడవ దిగారు. ఆ గొడవ పెద్దగా మారి మొండి కత్తి లింగయ్య జానకమ్మల మీద అగ్రవర్ణాలైనా జొన్నలగడ్డ స్వప్న రెడ్డి, కొత్త శీను దంపతులు కులం పేరుతో దూషిస్తూ దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో జానకమ్మ తీవ్రంగా గాయపడ్డారు. మొండి కత్తి లింగయ్య తక్షణమే పోలీస్ స్టేషన్ కెళ్ళి కేసు పెట్టారు. తదుపరి రోజుల్లో బిక్కుబిక్కుమంటూ భయపడుతూ. తరుణంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న దళిత సంఘ నాయకులు అంతా మేమున్నామంటూ శనివారం లింగయ్య కుటుంబాన్ని పరామర్శించారు. మొండి కత్తి లింగయ్య కుటుంబాన్ని ఏం జరిగినా ఊరుకునేది లేదు అని దళిత సంఘ నాయకులంతా అండగా ఉన్నారు. ఈ కేసు మీద డిఎస్పి వీళ్లంతా త్వరగా విచారించి వాళ్లకు తగినంత శిక్ష వేయాలని. దళిత సంఘ నాయకులు కోరారు. లేనిపక్షంలో మా దళితుల పవర్ ఏంటో చూపిస్తామంటూ.. సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు కత్తుల సూర్యనారాయణ, దైద సత్యం మాదిగ, మచ్చ ఏడుకొండలు మాదిగ, తలకొప్పుల సైదులు మాదిగ, మచ్చ శీను మాదిగ, ఉంగరాల వెంకటయ్య, సురేష్, శీను,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో శనివారం పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక అధ్యక్షులు గొడిసెల శ్రీహరి మాట్లాడుతు సమాజంలో దినదినం సైన్స్ అభివృద్ధి చెందుతు శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచంలోని ఇతర దేశాలు ప్రగతి సాధిస్తుంటే మన దేశంలో మాత్రం మూఢనమ్మకాలతో వెనుకకు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చదువు లేని వారికాంటే చదువుకున్న వారిలోనే మూఢనమ్మకాలు రోజురోజుకు పెరుగుతున్నాయి అని,కారణం విద్యాలయాల్లో శాస్త్రీయ విద్య లేకపోవడమే అని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు శాస్త్రీయ ఆలోచనాలు పెరిగే జ్ఞానన్ని అందించాలని అన్నారు. నిత్యజీవితంలో అనుభవించేది సైన్స్ అని తెలియక పోవడమే అందుకు కారణం అని,సైన్సు నేర్చుకోవడం కష్టమే కానీ అనువార్తలు రావడం సహజం అని,కాని నేటి ఆధునిక కాలంలో సైన్స్ అభివృద్ధి చెందడం వల్లనే మనం సుఖంగా జీవిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగ ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్,కోశాధికారి శ్రీధర్,వర్కింగ్ ప్రెసిడెంట్ గొడిసెల స్వామి,ఉపాధ్యక్షులు దుబాసి రవి,కార్యదర్శి ఉంద్రాల రవి,సంయుక్త కార్యదర్శి జంజర్ల రవిరాజ్,కార్యదర్శి అక్కు కృష్ణ,ప్రచార కార్యదర్శి రాసకొండ ప్రసాద్,రాసకొండ మంజుల తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నాయకుడు మృతి.

బెల్లంపల్లి (లోకల్ గైడ్)సిద్దిపేట దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన 28వ వార్డు కాంగ్రెస్ నాయకులు ఎండి రఫీ మృతి చెందారు. ఈ విషాద సంఘటన పట్ల బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే శక్తిని ఇవ్వాలని దేవుని ప్రార్థిస్తు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలి.

బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి మున్సిపాలిటీలోని గృహ,వాణిజ్య యజమానులు మార్చి 31నాటికి సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగిస్తున్నందున 2025-26సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులు,నల్లా బిల్లులు,ట్రేడ్ లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.

## త్రివేణి లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




: ఖమ్మం: లోకల్ గైడ్:ఖమ్మం పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ త్రివేణి టాలెంట్ స్కూల్లో ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు . ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ విజేత , భారత భౌతిక శాస్త్రవేత్త, శ్రీ సివి రామన్ ప్రపంచానికి అందించిన“రామన్ ఎఫెక్ట్“ కి గుర్తుగా ఈ రోజున జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారు ఈ సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ మరియు సైన్స్ క్విజ్ కాంపిటేషన్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో పనిచేస్తున్న సైన్సు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పాఠశాల ప్రధానాచార్యులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులకు సైన్స్ తల్లి వంటిదని, ప్రతి ఒక్కరు కూడా పరిశోధన సామర్థ్యాన్ని, సృజనాత్మకతని కలిగి ఉండాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు సైన్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వాస్తవాలు ఎప్పుడైనా తెలుస్తాయి నిజం నిర్భయంగా బయట పడుతుంది

రాజకీయం శాశ్వతం కాదు

రాజకీయ లబ్ధి కోసం కుమ్మెర మల్లన్న జాతర ఘటన

ప్రజలకు పోలీసులభరోసా




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా :నాగర్ కర్నూల్ జిల్లా లోని కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన పసిపిల్ల మరణం ఘటన వెనుక రాజకీయ కోణం దాగి ఉన్నట్లు స్పష్టంగా బయటపడింది. జాతరలో అగ్రవర్ణాలు పసిపాపను కాళ్లతో తన్ని చంపిన ఆధారాలు లభించలేదని కేవలం కొంతమంది రాజకీయ కుట్రతో సంచనాలను సృష్టిస్తూ హైలెట్ కోసం హైడ్రామాకు చేస్తున్నారని నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. తన సర్వీసులో ఎక్కడ కూడా ఎలాంటి చిన్న పొరపాటు లేకుండా తన విధులను బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తూ ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన తాను ఏనాడు కూడా బీసీలకు ఎస్సీలకు అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా అనుకూలంగా పని చేయలేదని ఆయన వెల్లడించారు. వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కొంతమంది కులాల కుంపటిలో రాష్ట్రంలో ప్రశాంతంగా జీవిస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలతో పాటు ఇతర వర్గాలను రెచ్చగొట్టి భయభ్రాంతులకు గురిచేస్తూ సోషల్ మీడియాలో సామాజిక మాధ్యమాలలో హల్చల్ చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన ఘటన గురించి వాస్తవాలు తెలవకుండా అవాస్తం ఎందుకు మాట్లాడుతున్నారని ఆయన ప్రశ్నించారు. దేనికైనా ఒక పద్ధతి ఒక చట్టం న్యాయం ధర్మం ఉంటుందని అదే కోణంలో పోలీస్ శాఖ పనిచేస్తుందని ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తూ పోలీస్ శాఖ పైన అభండాలు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పసిపాప మరణ విషయంలో పోస్టుమార్టం రిపోర్ట్ ప్రధాన కీలకంగా పనిచేస్తుందని ఆ విషయం తెలియకుండా ఆ సమయంలో ఏమి జరిగింది అన్న విషయం అర్థం చేసుకోకుండా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా పోలీస్ శాఖను అబాస్ పాలు చేయడానికి చేస్తున్న కుట్రలను ఆయన తిప్పి కొట్టారు. ఏనాడు కూడా చట్టాన్ని అతిక్రమించకుండా తన విధులను బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కష్టం నష్టం తెలిసిన వ్యక్తిగా పోలీస్ శాఖలో కింది స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న సంగతి కూడా గుర్తు చేసుకోవాలని ఆయన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అగ్రవర్ణాలకు ఏనాడు కూడా తాను తొత్తుగా పనిచేయలేదని కొంతమంది విధి నిర్వహణలో ఉన్న తన పైన అసభ్యంగా ప్రవర్తించిన కూడా మౌనం వహిస్తూ తన పని తాను చేస్తూ ముందుకు సాగుతున్నానని ఆయన విజ్ఞప్తి చేశారు. యూనిఫాం వదిలి పెట్టాలని కొంతమంది బహిరంగంగా డ్యూటీలో ఉన్న తనపైన అసభ్యంగా ప్రవర్తించిన కూడా తాను ఏనాడు కూడా ఆవేదనకు ఆవేశానికి గురి కాలేదు అన్న విషయం కూడా గుర్తు చేసుకోవాలని నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ యాదవ్ ప్రజలకు గుర్తు చేశారు. ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది కులం పేరుతో చందాలు వసూలు చేసుకుని రాజకీయ లబ్ధి కోసం పదవుల కోసం రకరకాల వేషాలు వేస్తున్నారని ఆయా కులంలోని అనేకమంది చేస్తున్న ఆరోపణలు తమ దృష్టికి వస్తున్నాయని ఆ విషయం కూడా కుల సంఘాల నాయకులు గుర్తుపెట్టుకోవాలని ఆయన సూచించారు. కులం పేరు చెప్పుకొని ఎవ్వరు కూడా చట్టాలను చేతుల్లోకి తీసుకొని ప్రవర్తిస్తే సహించే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. కుమ్మెర మల్లన్న జాతర ఘటన పైన అన్ని స్థాయిలో విచారణ కొనసాగుతుందని ఇప్పటికే వాస్తవాలు బయట పడ్డాయని ఆ సంగతి ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని ఆయన సూచించారు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో ఎక్కడ కూడా మళ్లీ జరగకుండా అన్ని కులాల సంఘాల నాయకులు ముందు జాగ్రత్త వహించాలని రెచ్చగొట్టే విధానాలకు స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తే సహించేది లేదని తప్పు చేస్తే తల వంచుతామని ఆయన సవాల్ విసిరారు.

# నూతన ఆవిష్కరణ లకు ప్రభుత్వ ప్రోత్సాహం...

## రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు చర్యలు

ప్రజలకు సాంకేతికత చేరువ చేయడం ద్వారా ట్రిలియన్ డాలర్ ఎకనామి గా తెలంగాణ ఎదుగుతుంది

మంథని లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



మంథని, ఫిబ్రవరి-28: (లోకల్ గైడ్)నూతన ఆవిష్కరణ లకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని బస్ డిపో ఎదురుగా టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, డ్రీమ్, రైస్, స్టార్ట్ నినాదంతో ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 ను మంథని లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మంథని లో ఉన్న టీ- వర్క్స్ యూనిట్ బృందం కలెక్టర్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటిస్తూ విద్యార్థులు నూతన ఆవిష్కరణ పట్ల ఆసక్తి పెంపొందించే దిశగా కృషి చేశారని అన్నారు. నూతన ఆవిష్కరణలు పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం జరుగుతుందని అన్నారు. టైర్ 2, టైర్ 3 , రూరల్ ప్రాంతాలకు కూడా ఐటీ, ఏఐ ఆధారిత రంగాలు విస్తరించడం వల్ల 2034 నాటికి తెలంగాణ ను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు మంచి కలలు కని, వాటిని సాధించేందుకు కార్యాచరణ ప్రారంభించాలని మంత్రి సూచించారు. పిల్లల ఆలోచనలను పదును పెట్టేందుకు డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. మంథని లోని యువకులు నూతనంగా తయారు చేసిన వ్యవసాయ పవర్ ఫీడర్, ఆధునిక హెల్మెట్ తయారి వంటి అనేక ఆవిష్కరణలు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు మంథని లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ పని చేస్తుందని ని అన్నారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,**

టీ-వర్క్స్ యూనిట్ ను 7 నెలల క్రితం మంథని లో ప్రారంభించామని, ఇక్కడ పిల్లలు అనేక నూతన ఆవిష్కరణలు తయారు చేసేందుకు ఉత్సాహంగా ముందుకు వచ్చారని తెలిపారు. జిల్లాలో ముందస్తుగా 20 ప్రభుత్వ పాఠశాలల్లో ఏ.ఐ. ఆధారిత బోధన, కృత్రిమ మేధస్సు పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించిన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మంథని లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏ.ఐ. వాడకం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడంతో రాబోయే విద్యా సంవత్సరం నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఏ.ఐ. బోధకం జరిగేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు.

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఇన్నోవేషన్ ప్రోత్సహించే దిశగా ఎంఓయూ చేసుకునేందుకు ముందుకు వచ్చిన ఔత్సాహిక వేత్తలకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉన్న రోజు వారి సమస్యల పరిష్కారానికి మన ఆవిష్కరణలు ఉపయోగపడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సి.ఈ.ఓ.జోగేందర్ , మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్ ఆరిపోద్దిన్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి...

## కొలువుల కోసం కొట్లాట....మహా ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి28(లోకల్ గైడ్ న్యూస్):స్థానిక యువతకు అవకాశం ఇవ్వకపోతే ప్రారంభోత్సవాన్ని అడ్డుకుంటాం,కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. శనివారం కొలువుల కోసం కొట్లాట పేరిట హన్మకొండ జిల్లా కాజీపేట చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఉద్యోగాలు మాకే కావాలి అనే బలమైన నినాదంతోనే నాడు కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారని, కేవలం రాష్ట్రాన్ని సాధించడమే కాక, తెలంగాణ యువతకు 95 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఏ జిల్లాకు ఆ జిల్లాలోనే 95 శాతం స్థానికత దక్కేలా రాష్ట్రపతి ఉత్తర్వులు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ దేనని,తెలంగాణ రాష్ట్రం రావడం వల్లే కాజీపేటకు ఈ కోచ్ ఫ్యాక్టరీ వచ్చిందని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని, ఇక్కడ పరిశ్రమలు రావాలని ముఖ్యంగా మన స్థానికులకు ఉపాధి ఉద్యోగాలు దొరకాలని మనం కోరుకున్నామన్నారు. కానీ ఈరోజు ఫ్యాక్టరీ వచ్చినా.. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, నాడు కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం..దేవాదాయ శాఖకు చెందిన 150 ఎకరాల భూములను హైకోర్టు నుంచి ప్రత్యేక అనుమతులు తీసుకొని మరీ కోచ్ ఫ్యాక్టరీ కోసం ఇచ్చిందని అన్నారు. కేవలం భూములు ఇవ్వడమే కాదు కోచ్ ఫ్యాక్టరీ సాధన కోసం నాడు బీఆర్ఎస్ ఎంపీలు రైల్వే మంత్రిని కలిసి, పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారని, ఆనాడు దేశంలో కోచ్ ఫ్యాక్టరీల అవసరమే లేదని మనకు సమాధానం చెప్పిన బీజేపీ ప్రభుత్వం..ఆ తర్వాత అస్సాం, లాతూర్ మహారాష్ట్రలలో కోచ్ ఫ్యాక్టరీలు మంజూరు చేసి తెలంగాణకు మాత్రం మొండిచేయి చూపిందన్నారు. కోచ్ ఫ్యాక్టరీ అడిగితే వ్యాగన్ ఫ్యాక్టరీ పెడతామన్నారని,అసలు ఇప్పుడు ఇక్కడ కడుతున్నది వ్యాగన్ ఫ్యాక్టరీనా..? లేక కోచ్ ఫ్యాక్టరీనా..? అన్న దానిపై ఇప్పటివరకు కనీసం గెజిట్ నోటిఫికేషన్ కూడా రాలేదని, వెంటనే దీనిపై స్పష్టతనిస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. మహారాష్ట్రలోని లాతూర్ వ్యాగన్ ఫ్యాక్టరీలో 70 శాతం స్థానికులకే రిజర్వేషన్ ఇచ్చారని,మరి తెలంగాణలో మన కాజీపేట యువతీ యువకులకు ఎందుకు ఆ రిజర్వేషన్ కల్పించడం లేదని,మహారాష్ట్రకు ఒక చట్టం, తెలంగాణకు ఒక చట్టం ఉంటుందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు బీజేపీకి 8 మంది, కాంగ్రెస్ కు 8 మంది ఎంపీలను గెలిపిస్తే వాళ్లు తెలంగాణకు చేస్తున్న నిర్వాకం ఇదేనా అని, ఇక్కడ కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎంపీ స్థానికుల ఉద్యోగాల గురించి ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రులు వచ్చి ఇక్కడ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం చేస్తామని అంటున్నారని, భూములు ఇచ్చిన నిర్వాసితులకు, స్థానికులకు లాతూర్ తరహాలో 70 శాతం రిజర్వేషన్ కల్పించకుండా ప్రారంభోత్సవానికి వస్తే..ఎక్కడికక్కడ అడ్డుకుంటామని,బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా నిలదీస్తామన్నారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి మోసం చేశారు. ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటివరకు 200 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, నాడు కేసీఆర్ ఆటో డ్రైవర్లకు క్వార్టర్లీ టాక్స్ రద్దు చేశారని,5 లక్షల బీమా సౌకర్యం కల్పించారని, రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కళ్లు తెరిచి, ఆటో డ్రైవర్ల డిమాండ్లను నెరవేర్చాలని, వారికి ఆర్థిక సహాయం చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఒకప్పుడు దేశంలోనే ప్రసిద్ధి గాంచిన కాజీపేట జంక్షన్ ప్రాధాన్యత రోజురోజుకూ తగ్గిపోతోందని, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నంకు రైల్వే జోన్ ఇచ్చినట్లుగానే, కాజీపేటను కూడా తక్షణమే రైల్వే జోన్ గాప్రకటించాలన్నారు. బడే భాయ్.. ఛోటే భాయ్ అంటూ మాట్లాడే రేవంత్ రెడ్డి.. కాజీపేట జంక్షన్ ను రైల్వే జోన్ గా ఎందుకు చేయించడం లేదని, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి అడగడం లేదని, కాంగ్రెస్ ఎంపీలు బీజేపీని ఎందుకు ప్రశ్నించడం లేదని, తాను చేసిన అవినీతిని కేంద్రం బయటపెడుతుందనే భయంతోనే రేవంత్ రెడ్డి మౌనంగా ఉంటున్నారా..? అన్నారు. కాజీపేటలో స్థానికుల ఉద్యోగాల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని,ఈ అంశంపై రాజ్యసభలోనూ బీజేపీ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామన్నారు. ఈ కార్యమానికి బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, పెద్ది సుదర్శన్ రెడ్డి,ఆరూరి రమేష్,శంకర్ నాయక్ నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు, సదానందం,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఎపిఓ మృతి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ములకల సత్యనారాయణ(52) అనే వ్యక్తి మృతి చెందినట్లు పట్టణ ఎస్ఐ తిరుపతి తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆయన మందమర్రిలో మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారని,రోజులాగే తన విధుల నిమిత్తం తన నివాసం రాం నగర్ నుండి బయలుదేరి వెళ్తుండగా శ్రీరాంపూర్ నుండి లక్షెట్టిపేట వైపు వెళ్తున్న టిఎస్19టిఎ 4929 నంబర్ గల లారీ అతి వేగంగా వచ్చి ఆయన మోటార్ సైకిల్‌ను వెనుక నుండి ఢీకొట్టినట్లు తెలిపారు.ఈ ప్రమాదంలో సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పట్టణ ఎస్ఐ తెలిపారు.

# విజ్ఞానం ఆవిష్కరణను ప్రేరేపిస్తుంది: డాన్ బాస్కో స్కూల్ పినపాకలో జాతీయ శాస్త్రీయ దినోత్సవ వేడుకలు



ఖమ్మం: లోకల్ గైడ్ : 2026 ఫిబ్రవరి 28 న శనివారం తల్లాడ మండలంలోని డాన్ బోస్కో స్కూల్, పినపాకలో జాతీయ శాస్త్రీయ దినోత్సవాన్ని గొప్ప ఉత్సాహంతో జరుపుకున్నారు. శాస్త్ర ఆవిష్కరణ పురోగతిపై చూపే ప్రగాఢమైన ప్రభావాన్ని కన్నులకు పండుగగా ప్రదర్శించారు. ఈ సభ కార్యక్రమం శాస్త్రీయ స్ఫూర్తికి అద్దం పట్టింది. ప్రేరణాత్మక ప్రసంగాలు, ఆవిష్కరణాత్మక ప్రయోగాలు, భారతదేశ నోబెల్ బహుళ గ్రహీత సర్ సి.వి. రామన్ వారసత్వాన్ని లోతుగా పరిశీలించింది. ఈ ఉత్సవాలు పాఠశాల పెద్దల ప్రసంగాలతో ప్రారంభమయ్యాయి. వారు "విజ్ఞానం ఆవిష్కరణను ప్రేరేపిస్తుంది" అనే ఇతివృత్తాన్ని రామన్ యొక్క సంచలనాత్మక ప్రయోగాలకు ముడిపెట్టారు. ప్రిన్సిపాల్ మరియు కరెస్పాండెంట్ ఫాదర్. వై. ప్రదీప్ రెడ్డి రామన్ యొక్క నోబెల్ బహుమతి (1930) గురించి నొక్కిచెబుతూ, ఆధునిక సవాళ్లను పరిష్కరించడానికి శాస్త్రీయ విచారణను వినియోగించుకోవాలని విద్యార్థులను కోరారు. డీన్ ఫాదర్. సుందర్ రామన్ జీవితం మరియు భౌతిక, రసాయన శాస్త్రాలను విప్లవాత్మకంగా మార్చిన రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ గురించి చింతనాత్మక ప్రసంగం చేశారు. సామాన్య శాస్త్ర ఉపాధ్యాయురాలు, మేడమ్ అమల మార్గదర్శకత్వంలో విద్యార్థులు తమ ఆవిష్కరణాత్మక ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు సివి రామన్ స్ఫూర్తిని ప్రతిబింబించాయి. "విజ్ఞాన సారం అవసరాలలో కాదు, స్వతంత్రంగా మరియు కష్టపడడంలో ఉంది." - సర్ సి. వి రామన్.డాన్ బాస్కో స్కూల్, పినపాక, విజ్ఞాన శాస్త్ర దినోత్సవ వేడుకలు ఆవిష్కరణలకు మరియు ప్రయోగాలకు శాస్త్రం శక్తిని ఇస్తుందనే దానికి ప్రతీకం, మరియు పాఠశాల విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక రంగాల భవిష్యత్తును తీర్చిదిద్దే మరిన్ని యువ మస్తిష్కాలను పెంపొందించడానికి ఎదురుచూస్తోంది.

# నేతాజీనగర్‌లో హెయిర్ ఆర్ట్ ప్రొఫెషనల్ సెలూన్ ను ప్రారంభించిన

-బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నేతాజీనగర్ కాలనీలో కిరణ్ బ్రదర్స్ స్థాపించిన హెయిర్ ఆర్ట్ ప్రొఫెషనల్ సెలూన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సెలూన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వయం శక్తితో వ్యాపారం ప్రారంభించడం అభినందనీయమని, కిరణ్ బ్రదర్స్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. యువత స్వంత ఆలోచనలతో లక్ష్యంతో ముందుకు సాగాలని చెడు మార్గాలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే విధంగా కృషి చేయాలని సూచించారు. కులవృత్తులను గౌరవిస్తూ మొహమాటపడకుండా వ్యాపారాలు చేపట్టాలని అన్నారు. కష్టపడి సంపాదించిన సంపాదన మనిషికి సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాగం దయాకర్ యాదవ్, అందెల కుమార్ యాదవ్, కాలనీ పెద్దలు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అదనపు కలెక్టర్ గా శ్రీనివాస్ రావు బాధ్యతల స్వీకరణ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మంచిర్యాల రాజస్వ మండల అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు శనివారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పనిచేసిన పి చంద్రయ్య పదోన్నతిపై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా విధులు నిర్వహిస్తున్నారు.

# కాగజ్‌నగర్ మున్సిపల్ కౌన్సిల్ తొలి సమావేశంలో ఉద్రిక్తత.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకాగజ్ నగర్ మున్సిపాలిటీలో కొత్తగా ఎన్నికైన సభ్యులతో శనివారం మొదటి కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన డాక్టర్ కొత్తపల్లి అనితకు స్టేజ్‌పై కేటాయించిన స్థానంలో సీటు ఇవ్వలేదని ఆరోపిస్తు పలువురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు పోడియం ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు.సమావేశ వేదికపై ప్రోటోకాల్ ప్రకారం తనకు సీటు ఉండాలని అనిత డిమాండ్ చేశారు.అయితే అధికారులు సీటింగ్ వ్యవస్థపై స్పష్టత ఇవ్వకపోవడంతో వివాదం చెలరేగింది.ఈ నేపథ్యంలో బిఆర్ఎస్‌కు చెందిన11మంది కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు.ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాలని,వైస్ చైర్‌పర్సన్ హోదాకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు.ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.అధికార ప్రతిపక్షాల మధ్య ప్రోటోకాల్ అంశంపై రగడకు దారి తీయడంతో జిల్లా వ్యాప్తంగా రాజకీయ చర్చలు వాడివేడిగా కొనసాగాయి.

# ఔన్నత్యాన్ని చాటిన ఆల్మో కంపెనీ.. మరణించిన కార్మికుడి కుటుంబానికి రూ.12 లక్షలు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో అందజేత.. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి సమక్షంలో

కుటుంబానికి అందజేసిన కంపెనీ యజమానులు ఎండి హుస్సేన్, ఎండి కాసిం



లోకల్ గైడ్ కొత్తూరు.: తమ పరిశ్రమలో పనిచేస్తూ మరణించిన ఓ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు పరిశ్రమ ముందుకు వచ్చింది.. యజమానుల ద్వారా పరిహారం అందించింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఇది సాధ్యమైంది. నందిగామ మండలంలోని వీర్లపల్లి గ్రామానికి చెందిన 52 సంవత్సరాల ఇటుకలపల్లి బాలయ్య గత 15 సంవత్సరాలుగా అప్పారెడ్డి గూడ గ్రామంలో ఉన్న ఆల్మో కంపెనీలో పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం ఎమ్మెల్యే వేర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే స్పందించి వెంటనే యజమాన్యంతో మాట్లాడి రూ.12 లక్షలు పరిహారంగా ఇచ్చేందుకు ఒప్పించాడు. ఇందులో భాగంగా పరిశ్రమ యజమానులైన ఎండి హుస్సేన్, ఎండి ఖాసింలు శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి సమక్షంలో రూ. ఐదు లక్షల చెక్కును మృతుడి సతీమణి, కూతురుకు అందజేశారు. ఒక నెల రోజుల్లో మిగతా మొత్తాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు. దీనిపై పరిశ్రమ యాజమాన్యంతో పాటు డబ్బులు ఇప్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అప్పారెడ్డి గూడ సర్పంచ్ చిన్నంతర గారి మల్లేష్, వీర్లపల్లి మాజీ సర్పంచ్ భారతి, నవాజ్ రెడ్డి, చిందం రాములమ్మ, నరసింహులు, అన్వర్, అప్పారెడ్డి కూడా మాజీ డిప్యూటీ సర్పంచ్ సీతారాములు, ఎండి అన్వర్, వార్డు సభ్యులు శీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్రూమ్ ఇండ్లతో నెరవేరిన నిరుపేదల సొంతింటి కల

-కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు మంచి జరుగుతుంది, నందిగామసర్పంచ్ కొమ్ము కృష్ణ




లోకల్ గైడ్ కొత్తూరు.:కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల సొంతింటి కల నెరవేరిందని సర్పంచ్ కొమ్ము కృష్ణ అన్నారు. నందిగామ మండల కేంద్రంలో నిర్మించిన డబల్ బెడ్రూమ్ ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీని సర్పంచ్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగ నర్సింహులు, ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు మెంబర్లు శివగల్ల సురేష్, శివగళ్ల ప్రవీణ్, అగ్గి ప్రసాద్, బొమ్మగల నర్సింలు, అగ్గి సురేష్ మమత,మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, దేపల్లి కుమార్ గౌడ్, నాయకులు శివ, ఎర్రగారి రమేష్, జంగయ్య గౌడ్, సీఎం నరేందర్ రెడ్డి, తడకల జంగయ్య, అంతయ్య,శివ, మహిళలు, ఇతర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కొత్తూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన

ఫ్యూచర్ సిటీ సిపి సుధీర్ బాబు



లోకల్ గైడ్ కొత్తూరు.: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు పోలీస్ స్టేషన్‌ను ఫ్యూచర్ సిటీ సిపి సుధీర్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ ప్రాంగణం,రికార్డ్ రూమ్,స్టేషన్ రైటర్ రూమ్, రిసెప్షన్ సెంటర్ వంటి విభాగాలను పరిశీలించి,వాటిని చక్కగా నిర్వహించుకోవాలని సూచించారు.నేరాల రేటు,రోడ్డు ప్రమాదాలు,చోరీ కేసులు, నమోదైన కేసుల పురోగతిపై ఆయన ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో డిసిపి సిహెచ్ శిరీష,ఏసీపీ ఎస్ లక్ష్మి నారాయణ,సీఐ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేసిన బోయపల్లి సర్పంచ్



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా తాండూరు మండలం బోయపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి బోయపల్లి సర్పంచ్ సుందిళ్ల శంకరమ్మ శనివారం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి సదుద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం నిరంతరంగా కృషి చేస్తున్నారని తెలిపారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు అన్ని బలోపేతం అవుతున్నాయని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్,ఉపాధ్యాయులు సుధ తదితరులు పాల్గొన్నారు.

# షైన్ ఇండియా స్కూల్ లో ఘనంగా సైన్స్ డే వేడుకలు..




ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం నగరం రాపర్తినగర్ లోని షైన్ ఇండియా స్కూల్ లో ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఘనంగా సైన్స్ ఎక్స్పో ని నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమం ను ఖమ్మం నగర మేయర్ పునకొల్లు నీరజ గారు,ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ గారు,ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుర్రం కాంతారావు గారు ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్ గారు ప్రారంభించారు..ఈ సందర్భంగా మేయర్ పునకొల్లు నీరజ గారు మాట్లాడుతూ ఇలాంటి సైన్స్ ఎక్స్పో లు పిల్లలలో అంతర్గతంగా దాగివున్న నైపుణ్యాలను, సృజనత్మాకత ను పెంపోందిస్థాయని తద్వారా వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుంది అని పేర్కొన్నారు..పాఠశాల లో చదువుతున్న 335మంది విద్యార్థులు తాము రూపొందించిన ప్రాజెక్ట్ లను ప్రదర్శించి వాటి ప్రధాన్యతను వివరించారు..ఈ కార్యక్రమం లో షైన్ ఇండియా స్కూల్ చైర్మన్ తాళ్లూరి సృజన్ కుమార్,కరెస్పాండెంట్ తాళ్లూరి ఉషారాణి,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ప్రాజెక్ట్ లను సందర్శించి రేటింగ్ ఇవ్వడం జరిగింది..

# బాలవికాస త్రాగునీటి శుద్ధికరణ కమిటీ మహాసభ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య






హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి28(లోకల్ గైడ్ న్యూస్):ఫాతిమా నగర్‌లోని బాలవికాస పి.డి.టి.సి కేంద్రంలో నిర్వహించిన బాలవికాస త్రాగునీటి శుద్ధికరణ పథక కమిటీల మహాసభకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కావ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన త్రాగునీటి అందుబాటును పెంచడమే ఈ పథక ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణకు త్రాగునీటి శుద్ధికరణ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో నీటి నాణ్యతను కాపాడేందుకు కమిటీలు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు.నీరు జీవనానికి అత్యవసరమని, నీరు అందరినీ ఏకం చేస్తుందని" పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా సమస్యల పరిష్కారానికి సహకారం అందించేందుకు తాము ప్రయత్నిస్తామని చెప్పారు.బాలవికాస్ సంస్థతో కలిసి పనిచేస్తే గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా మారతాయని ఎంపీ అభిప్రాయపడ్డారు. తన జిల్లాలో బాలవికాస్ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి చేరుకోలేని అంతర్గత గ్రామాలకు బాలవికాస్ ప్రాజెక్టులు విస్తరించాలని ఆకాంక్షించారు. అభివృద్ధికి కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను కుటుంబంలా భావించాలని, సమాజం ప్రాజెక్టులను స్వంతంగా స్వీకరించినప్పుడే అవి విజయవంతమవుతాయని తెలిపారు.వితంతువులు, ఒంటరి మహిళలకు మద్దతు అందిస్తున్న బాలవికాస్ సంస్థను ఎంపీ అభినందించారు. ఒక మహిళ ఎంపీ గా కేంద్ర ప్రభుత్వానికి వితంతువులు ఒంటరి మహిళల రక్షణ పునరావసం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఫార్సు చేశానని, దీనికి సంబంధించిన ప్రతిపాదన రాష్ట్రపతి ఆమోదానికి పంపబడిందని తెలిపారు. ఈ దిశగా బాలవికాస్ సంస్థ నిరంతరం కొత్త ఉత్సాహంతో పనిచేస్తున్నందుకు ప్రశంసించారు. ప్రజల అభ్యున్నతికి సంబంధించిన ఏ అంశమైనా తాను 100 శాతం శాతం మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాలవికాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరి రెడ్డి, బాలవికాస్ పథకాల ప్రతినిధులు, కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి.

- నాలుగు మిషన్ భగీరథ ట్యాంకులలో ఫిల్టరింగ్.
- గ్రామ ప్రజలకు సురక్షిత నీరు అందించడమే లక్ష్యం.
- గ్రామ సర్పంచ్ డివై నరసింహులు.




లోకల్ గైడ్/తాండూర్: గ్రామ సర్పంచ్ గా గెలిచిన నాటి నుంచి నేటి వరకు నిర్విరామంగా గ్రామంలోని ప్రతి వార్డును సందర్శించి, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ముఖ్యంగా వేసవి సమీపిస్తున్న వేళ, గ్రామంలో నీటి కొరత లేకుండా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. దాంట్లో భాగంగానే నూతన బోరు వేయించడం, పాత బోర్లను రిపేర్ చేయించడం వంటి కార్యచరణతో ముందుకు వెళ్తున్నారు. శనివారం పెద్దేముల్ గ్రామంలోని నాలుగో మిషన్ భగీరథ ట్యాంకులను శుద్ధి చేయించారు. వాటర్ ట్యాంక్ లో పేరుకుపోయిన దుమ్ము, ధూళి, క్రిమి కీటకాలు వంటి వాటిని తొలగించేందుకు నీటిని వడబోతా పోయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడమే ప్రధాన ఉద్దేశం అని అన్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా నిరంతరం తాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

# పట్టణ అభివృద్ధికి పన్నులే ఆధారం.

- ఆస్తి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం చేయొద్దు.
- 100 శాతం పన్ను వసూలు చేయాలి.
- అధికారులకు కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆదేశం.



లోకల్ గైడ్/తాండూర్: పట్టణ అభివృద్ధికి పన్నులే ప్రధాన కారణమని పన్ను చెల్లింపుల్లో ప్రజలు అధికారులకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పి మధుసూదన్ రెడ్డి సూచించారు. శనివారం తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాత బకాయలు ఉన్నవారికి రెడ్ నోటీసులు జారీ చేయాలని అన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలతో ఇంటింటికి వెళ్లి ఆస్తి పన్ను వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పట్టణ అభివృద్ధికి ఆస్తుపన్నులే మూలాధారమని సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని పట్టణ ప్రజలను కోరారు.ఒకవేళ ఆస్తి పన్ను వసూలలో అధికారులు నిర్లక్ష్యం వాయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో మేనేజర్ నరేందర్ రెడ్డి, అరేయ్ రాములు, బిల్ కలెక్టర్లు,వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో గుణాత్మక మార్పులు తీసుకురావాలి.

- సృజనాత్మకతను వెలికి తీసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి.
- గ్రామ సర్పంచ్ డివై నరసింహులు.
- జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలు.
- వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థులు.





లోకల్ గైడ్/ తాండూర్: విద్యార్థుల్లో నిజాయితీ, క్రమపద్ధతి సానుకూల ఆలోచన విధానం, సమస్యల పరిష్కారం జాగ్రత్త, సమయం వినియోగం, సామాజిక స్పృహ , నైతిక విలువలు వంటి గుణాత్మక మార్పులు విద్యార్థుల్లో తీసుకురావాలని గ్రామ సర్పంచ్ డివై నరసింహులు ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాల లో సైన్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ డివై నర్సింలు, ఉపసర్పంచ్ డివై ప్రసాద్ హాజరయ్యారు. ఈ నేపథ్యంలో భారతదేశ శాస్త్రవేత్త సివి రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు గౌరవార్థంగా విద్యార్థులు వివిధ రకాల ప్రదర్శనలు, వ్యాస చరచనలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... విద్యార్థులు బాల్య దశలోనే సైన్స్ పై ఆసక్తి పెంచుకోవాలన్నారు. అంతేకాకుండా రాబోయే పది పరీక్షల్లో మంచి మార్కులు సాధించి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఈ క్రమంలో ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు సునీత, ఆంగ్ల ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ మార్పుకు సాధనం సైన్స్.

- విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ రంగాలలో ఆసక్తి పెంచుకోవాలి.
- అధ్యక్షులు ఉదయ్ శంకర్ పటేల్.
- శివసాగర్ లో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు.





లోకల్ గైడ్/ తాండూర్: సమాజ మార్పుకు ముఖ్య సాధనం సైన్స్ అని విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ రంగాలలో ఆసక్తి పెంచుకోవాలని ఉదయ్ శంకర్ పటేల్ తెలిపారు. శనివారం తాండూర్ పట్టణంలోని శివసాగర్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలోభారత శాస్త్రవేత్త సి.వి. "రామన్ ఎఫెక్ట్" ఆవిష్కరణకు గౌరవార్థంగా... పాఠశాలలోని విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలు, ప్రయోగాల ప్రదర్శనలు, వ్యాసరచన, వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ క్రమంలో విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉదయ్ శంకర్ పటేల్, కరస్పాండెంట్ కిరణ్ మాట్లాడుతూ... శాస్త్రం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు పరిశోధనా దృక్పథం పెంపొందించుకోవాలని, ప్రశ్నించే స్వభావం అలవరుచుకోవాలని సూచించారు. శాస్త్రీయ ఆలోచన విధానం వ్యక్తిగత అభివృద్ధికే కాక, సమాజ పురోగతికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఉదయ శంకర్ పటేల్, కరస్పాండెంట్ కిరణ్, డైరెక్టర్ వినయ్, ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు రాజు, జయలక్ష్మి, శ్రీశైలం, అనూష, మాధవి, అన్నపూర్ణ, మంజు, భార్గవి, జ్యోతి, అనిత, హిమలత, లీలా, సుధా వెంకటేష్, రామ్ రెడ్డి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం నగరంలో న్యూ వరల్డ్ హైస్కూల్ ఫిఫ్టీన్త్ యాన్యువల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ఖమ్మంలోని భక్త రామదాస్ కళాక్షేత్రం లో వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకుల నీరజ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్లను దూరంగా ఉంచి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, వారి ప్రతిభను ప్రోత్సహించాలని కోరారు. పాఠశాల మేనేజ్మెంట్ మరియు ఉపాధ్యాయులను అభినందించిన మేయర్ ,విద్యార్థుల నృత్యాలు, పాటలు, నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. అనంతరం వివిధ ఆటల పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్, 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, ఓబిసి వైస్ ప్రెసిడెంట్ హారిక నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సమావేశలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి



ఖమ్మం లోకల్ గైడ్తె,:లంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సమావేశం స్థానిక ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జిల్లా అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు కార్యదర్శి వి వీరాచారి సమక్షంలో జరిగింది ఈ సమావేశమునకు రాష్ట్ర అధ్యక్షులు వెంకన్నగారు ప్రముఖ న్యాయవాది



సుగుణ రావు గారు అరుణోదయ అధ్యక్షురాలు విమలక్క కొత్తగూడెం అధ్యక్ష కార్యదర్శి వెంకట్రావు నటరాజు మరియు సూర్యాపేట జిల్లా కార్యదర్శి రాజేందర్ రాజబాబు రెడ్డి హాజరైనారు ఈ సమావేశంలో గ్రామీణ వైద్యుల చట్టపరమైనగుర్తింపు కొరకు ప్రతి సభ్యుడు ఒక సైనికుడిలా పనిచేయాలని తెలియజేయడం జరిగింది అప్పటి ముఖ్యమంత్రి కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డి గారు ఇచ్చిన జీవో నెంబర్ 429&428 లను యధావిధిగా అమలుపరిచి అంతకుముందు 75 శాతం ట్రైనింగు పూర్తి చేయడం జరిగింది మిగిలిన 25% సభ్యులకు టైమింగ్ ఇప్పించి చట్టపరమైన వైద్యం చేసుకొనుటకు ప్రభుత్వపరమైనటువంటి సర్టిఫికెట్ ఇప్పించాలని కోరడమైనది లేని పరిస్థితులలో మేము కూడాలి ఉద్యమాలు మరి పోరాటాలు చేయవలసిన అవసరం వస్తుంది ఎందుకు అనగా ఎన్నో కుటుంబాలు ఇదే వృత్తిమీద ఆధారపడి తమ జీవన ఉపాధి కొనసాగిస్తున్నారు అందువల్ల దయచేసి మా విన్నపాన్ని గుర్తించి తప్పక అమలుపరుస్తారని ఈ 25వ మహాసభ సందర్భంగా తెలియజేయడమైనది ఇట్లు ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు వీటి దాసు గౌరవ సలహాదారులు ఎం రఘు టౌన్ అధ్యక్షుడు సోమశేఖర్ అర్బ మండల కార్యదర్శి అమృత రావు కోశాధికారి గౌరవాధ్యక్షులు లక్ష్మీనాచారి గారు తదితరులు పాల్గొన్నారు

## ముమ్మరంగా సామాజిక, ఆర్థిక సర్వే... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఇప్పటివరకు సర్వేలో ఖమ్మం జిల్లాకు చెందినవారు 522, ఇతర జిల్లాలకు చెందినవారు 107, ఇతర రాష్ట్రాలకు చెందినవారు 3

అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

సంబంధించిన వ్యక్తులు సర్వేకు సహకరించాలి



ఖమ్మం,:లోకల్ గైడ్ :ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో ఫిబ్రవరి 24న భూదాన్ భూములలో చేపట్టిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే ముమ్మరంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని 21 మంది తహశీల్దార్లకు సంబంధిత వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేయగా, ఇప్పటి వరకు ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన 182 మంది, ఖమ్మం జిల్లాలోని ఇతర మండలాలకు చెందిన వారు 340 మంది ఉన్నారని, అలాగే రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందినవారు 107 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు.సర్వే ప్రక్రియ కొనసాగుతుందని, యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు చేపట్టినట్లు, పూర్తి అయిన తర్వాత అర్హులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. సర్వే కు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సామాజిక, ఆర్థిక సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## మాల మహనాడు జిల్లా అధ్యక్షునికి సన్మానం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన చీగిరి ఆనంద్ ను మాల మహానాడు మంచిర్యాల జిల్లా నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆయన నేతృత్వంలో జిల్లాలో తమ కుల సంఘం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.కుల బాంధవులకు ఎలాంటి ఆపద వచ్చిన ఆయనతోపాటు తామందరం కూడా ముందుండి సహయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం...



మధిర,ఫిబ్రవరి 28(లోకల్ గైడ్):జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని. ఈ రోజు మధిర శ్రీనిధి స్కూల్ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ బి.అంజన బాబు మరియు డైరెక్టర్ సి.హెచ్.చందు,సి.వి.రామన్ కు ఘనంగా నివాళులర్పించి తదుపరి సైన్స్ ఎక్స్ పోను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి. మాట్లాడుతూ,సైన్స్ అండ్ టెక్నాలజీ చరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో నేటి అవసరాలకు అనుగుణంగా విద్యా బోధన అందించడం లో శ్రీనిధి ముందంజలో ఉన్నదని,స్థాపించిన నాటి నుండి సైన్స్ కు అత్యంత ప్రాధాన్యత నిస్తూ ఈ ప్రాంత పేద,మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. తదనంతరం సైన్స్ టీచర్లను ఘనంగా సన్మానించడం జరిగినది.చిన్నారులు చేసిన సైన్స్ ప్రాజెక్టు లు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ డి.శ్రీనివాస్, సైన్స్ టీచర్స్ పాల్గొన్నారు...

## మాటూరు ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు..



మధిర, ఫిబ్రవరి 28 (లోకల్ గైడ్):మధిర మండలంలోని మాటూరు ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి మాట్లాడుతూ,విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయడంలో ఈ వేడుకలు ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన అనేక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ముఖ్యంగా పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయిని చౌడవరపు సునీత ప్రత్యేకమైన శ్రద్ధ వహించి గడిచిన మూడు రోజులుగా క్విజ్,డ్రాయింగ్,డిబేట్ వంటి కార్యక్రమాలను విద్యార్థులతో చేయించడమే కాక..సైన్స్ డే రోజు సుమారుగా 40 లో కాస్ట్..నో కాస్ట్ మెటీరియల్ తో పలు మోడల్స్ తయారు చేయడం పలువురు ప్రశంసలు పొందడం జరిగింది.వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు సుమారు 15 వేల రూపాయల విలువైన బహుమతులు అందించడమే కాక సైన్స్ దినోత్సవ సందర్భంగా సునీత మేడం కుమార్తె చేడే శ్రీ హిత చేతుల మీదుగా పాఠశాల చిన్నారులందరికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచి రాయబారపు పుల్లారావు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ కొట్టె వెంకట్రావమ్మ పాఠశాల సైన్సు ఉపాధ్యాయులకు చిన్నారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు కొలగాని ప్రసాదరావు,ఆర్ బి శ్రీనివాసరావు,చౌడవరపు సునీతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు దీవి సాయికృష్ణమాచార్యులు,రమాదేవి,విశ్రాంత ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామస్తులు,పాల్గొన్నారు....

## శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి28(లోకల్ గైడ్ న్యూస్):చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎంపీకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణోత్సవ కార్యక్రమాలను తిలకిస్తూ భక్తులతో కలిసి భక్తిసేవలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. చిల్పూర్ గుట్ట ఆలయం ప్రాంత ప్రజలకే కాకుండా పరిసర జిల్లాల భక్తులకు కూడా ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఇ ఓ లక్ష్మీ ప్రసన్న, దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, అర్చకులు ఆలయ సిబ్బంది, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాసిపేట1ఇంక్లైన్ ఉద్యోగులకు పదోన్నతి పత్రాల పంపిణీ.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లాలోని కాసిపేట1ఇంక్లైన్ లో పనిచేస్తున్న 7గురు ఉద్యోగులకు పదోన్నతుల పత్రాలను మేనేజర్ సతీష్,ఎఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ లు అందజేశారు.ఓవర్ మెన్ ఉద్యోగులు 7గురికి హెడ్ ఓవర్ మన్ లుగా పదోన్నతులను వారికి యాజమాన్యం ప్రకటించింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గని మరింత అభివృద్ధి దశలో ముందుకు తీసుకెళ్లేందుకు పదోన్నతి పొందిన సిబ్బంది కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు.అదేవిధంగా 39సంవత్సరాల సుదీర్ఘ కాలం ఉద్యోగం చేసి పదవి విరమణ చేసిన కాసిపేట1గనిలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహించిన సూరంపూడి నాగేశ్వరరావు ను యాజమాన్యం,ఉద్యోగ సంఘాల నాయకులు,ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.ఉద్యోగ జీవితంలో బదిలీ ఫిల్లర్ గా పని చేసి అసిస్టెంట్ సూపరింటెండెంట్ గా పని చేశారని పలువురు అభినందించారు.ఈ సందర్భంగా మేనేజర్ సతీష్ శాలువా,జ్ఞాపికను అందచేసి సన్మానించారు.అనంతరం గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో బ్రాంచి సెక్రటరీ దాగం మల్లేష్,సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య,బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బియ్యల వెంకట స్వామి,పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మీ నారాయణ సన్మానించారు.ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి రవీంద్ర నిఖిల్,డిప్యూటీ మేనేజర్ వెంకటేష్,బుక్య సుమన్,పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మీ నారాయణ,సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీషాన్,సర్వేయర్ ప్రభాకర్,బన్న లక్ష్మన్ దాస్,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రాజేందర్,లింగయ్య,రవి,అనిల్,శ్రీనివాస్,రంజిత్ పాల్గొన్నారు.



## డివిజన్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ శాఖల డివిజన్ అధికారులతో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ లు అధికారులు అందరు ప్రతి డివిజన్ లో తమ ఇళ్లు అనుకొని పనిచేయాలని ఆదేశించారు.మున్సిపల్ వర్కర్స్ లకు సంబంధించిన వస్తువులను,దుస్తులను అందజేయాలని కమీషనర్ కు సూచించారు.ప్రతి డివిజన్ లో ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అన్వేష్,మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,వివిధ శాఖల అధికారులు,డివిజన్ అధికారులు, కార్పొరేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

## మమతా రోడ్ నారాయణ పాఠశాలలో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ హై స్కూల్ సైన్స్ ఎక్సపో



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : మమతా రోడ్ నారాయణ పాఠశాల ఆవరణలో శనివారం విద్యార్థుల నైపుణ్యాలకు అద్దం పట్టేలా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ సైన్స్ ఎక్స్‌పో నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా తాము నేర్చుకున్న అంశాలను తల్లిదండ్రులకు , అతిథులకు వివరించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం రామ్ కీ విచ్చేసి ప్రదర్శనను ప్రారంభించారు . విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా ఇలాంటి ప్రయోగాత్మక ప్రదర్శనల ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు . నారాయణ విద్యాసంస్థలు అందిస్తున్న ఇన్నోవేటివ్ లెర్నింగ్ పద్ధతులను ఆయన అభినందించారు . విద్యార్థులు అత్యంత నవీన పద్ధతులలో (ఇన్నోవాటివ్లీ ) సైన్స్ , మ్యాథ్స్ మరియు సోషల్ అంశాలపై అద్భుతమైన వర్కింగ్ మోడల్స్‌ను ప్రదర్శించారు . సాధారణంగా ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు చెప్తారు కానీ ఇక్కడ విద్యార్థులే తాము ఏం నేర్చుకున్నారో తమ లక్ష్యాలేమిటో ఆత్మవిశ్వాసంతో వివరించడం అందరినీ ఆకట్టుకుంది . తమ పిల్లలు ఇంతటి ప్రతిభను కనబరచడం చూసి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు . విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచడమే ఈ ఎస్ ఎల్ సి ముఖ్య ఉద్దేశమని తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు . ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు .

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సన్మానసభ పోస్టర్ ఆవిష్కరణ



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెనువెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వర్గీకరణ చట్టం అమలుచేశారు . ఈ సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ ఉద్యోగుల ఆధ్వర్యంలో మార్చి 6న హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరుగనున్న తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి సన్మానసభను మాదిగ ఉద్యోగులు అందరూ విజయవంతం చేయాలని కోరుతూ ఖమ్మం జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించటం జరిగింది . ఈ కార్యక్రమంలో డాక్టర్ చిర్ర బాబురావు , కిరణ్ చక్రవర్తి , వి చిన్నబాబురావు , చేకూరి రమేష్ , సగ్గుర్తి రామారావు , పొనుగోటి రవి , పేరెల్లి శ్రీను , పిట్టపింజర నాగేశ్వరరావు , కుక్కల రామారావు , మరికంటి కన్నారావు , కుక్కల బాబురావు , తూరుగంటి దశరథ , కాంపాటి బిక్షపతి , సిహెచ్ వెంకన్న , పలిమల రమేష్ , గురజాల నరేష్ , యడెల్లి వెంకట్ , పరిమళ రాము , గద్దల నాగరాజు , మాతంగి అనిల్ , రవికుమార్ , నాగరాజు , సైదులు , రాజేష్ , సూర్యం తదితరులు పాల్గొన్నారు .

## జులైవాడ ప్రభుత్వ పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి...వెల్లడి





హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి28(లోకల్ గైడ్ న్యూస్):జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జులైవాడలో శనివారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నది అన్నారు.పాఠశాల విద్యార్థులు స్వయంగా తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ను ఈ సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించారు. ఈ సైన్స్ ఫెయిర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులలో అంతర్లీనంగా దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి పాఠశాల స్థాయిలో సైన్స్ ఫెయిర్లు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు సత్యనారాయణ తో పాటు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బీఈడీ కళాశాల, డైట్ కళాశాల చాత్రోపాధ్యాయులు,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు కేసుల డిస్పోజల్ మరియు పెండింగ్ కేసుల పై న్యాయమూర్తులు మరియు న్యాయ సిబ్బందిచే ప్రజలకు సత్వర న్యాయం అందించాలని సమీక్ష సమావేశం



సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ)సిద్దిపేట జిల్లా లోని కోర్టులలో పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి మరియు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్ సూచించారు. శనివారం జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్ సిద్దిపేట జిల్లా కోర్టుకు రాగ జిల్లా జడ్జ్ సాయి రమాదేవి మరియు ఇతర న్యాయమూర్తులు స్వాగతం పలికారు అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించి కోర్టు హాల్లో ఏర్పాటుచేసిన జ్యుడీషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ లో పాల్గొని జిల్లాలో వివిధ కేసుల డిస్పోజల్ మరియు పెండింగ్ కేసుల పై న్యాయమూర్తులు మరియు న్యాయ సిబ్బందిచే సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయశాఖ పనిచేస్తుందని జిల్లాలో వివిధ కేసులలో వచ్చే కేసులను త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు అదేవిధంగా పెండింగ్ కేసులు లేకుండా ఎప్పటికప్పుడు డిస్పోజల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి కే. సాయి రమాదేవి, అదనపు జిల్లా జడ్జి వై.జయప్రసాద్, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి సంతోష్ కుమార్ మరియు మిగతా జిల్లా న్యాయమూర్తులు, ఏవో సుల్తాన్ ఆసిఫ్ ఇక్బాల్, వై.రవీందర్, మిగతా సిబ్బంది పోలీస్ అధికారులు మరియు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సిహెచ్ జనార్దన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ తాటికొండ రమేష్, మిగతా సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయనైనది.

## దేశవ్యాప్తంగా హెచ్‌పివి టీకాను ప్రారంభించిన ప్రధాని మోడి



రాజస్థాన్ : దేశవ్యాప్తంగా హెచ్‌పివి టీకా కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఈరోజు ఉదయం రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు, నివారించదగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యంగా కేంద్రం హెచ్‌పివి టీకా కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా 14 సంవత్సరాల బాలికలకు 'గార్డాసిల్' అనే టీకాను ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వనున్నారు. ఈ వ్యాక్సిన్ హెచ్‌పీవీ టైప్ 16, 18తో పాటు టైప్ 6, 11 రకాల నుంచి ఇది రక్షణ కల్పించనున్నట్లు కేంద్రం వివరించింది. ఆంధ్రప్రదేశ్‌లో సిఎం చంద్రబాబు విజయనగరం జిల్లా రావివలసలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. తెలంగాణలో మంత్రి దామోదర రాజనర్సింహ హైదరాబాద్‌లోని కోఠిలో ప్రారంభిస్తారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 6.75 లక్షల మందికి ఈ వ్యాక్సిన్ పంపిణీ చేస్తారు.

## తుది 'జాబితా' విడుదల.. ఓటర్లలో టెన్షన్!



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగనున్న తరుణంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ముగింపు దశకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సమగ్ర ఓటర్ల జాబితా సవరణ(ఎస్ఐఆర్)లోని తుది ఓటర్ల జాబితా శనివారం అందుబాటులోకి వచ్చింది. ఈ జాబితాను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడానికంటే ముందే నేరుగా పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారిగా కలకలం చెలరేగింది. తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో సరిచూసుకునేందుకు ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివస్తుండటంతో అన్ని జిల్లాల్లోనూ కోలాహలం నెలకొంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం తెల్లవారుజాము నుంచే ఓటర్ల జాబితా హార్డ్ కాపీలను జిల్లా మేజిస్ట్రేట్లు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు చేరవేశారు. అక్కడి నుంచి బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓ) విడతల వారీగా ఈ జాబితాలను సేకరించి, ఆయా కేంద్రాల్లో ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచారు. ముఖ్యంగా ఈ సవరణ ప్రక్రియలో దాదాపు 60 లక్షల మంది ఓటర్ల పేర్లపై సందిగ్ధత నెలకొనడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న ఈ ప్రక్రియలో భాగంగా ఈ పేర్లను 'పరిశీలన' విభాగంలో ఉంచారు. తాజాగా విడుదలైన తుది జాబితాలో వారిలో ఎంతమంది పేర్లు మనుగడలో ఉన్నాయి? ఇంకెంతమంది పేర్లు తొలగించారనే అంశం ఇప్పుడు రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో జాబితా అప్‌లోడ్ అయ్యేలోపు క్షేత్రస్థాయిలో పారదర్శకతను పెంచేందుకే ఆఫ్‌లైన్ పద్ధతికి ప్రాధాన్యత ఇచ్చామని ఎన్నికల సంఘం స్పష్టం చేసినప్పటికీ, ఓటర్లలో నెలకొన్న ఉత్కంఠ కారణంగా పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరుతున్నారు. తమ ఓటు హక్కు సురక్షితంగా ఉందో లేదోనన్న ఆందోళన ఓటర్లలో వ్యక్తమవుతోంది. మరోవైపు ఈ పరిణామం బెంగాల్ రాజకీయ వర్గాల్లో సెగలు పుట్టిస్తోంది. తుది జాబితా వెలువడటంతో అటు అధికార, ఇటు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు అప్రమత్తమయ్యారు. ప్రతి నియోజకవర్గంలోనూ బూత్‌ల వారీగా డేటాను విశ్లేషించేందుకు పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయికి చేరుకున్నారు. ఓట్ల తొలగింపుపై అప్పుడే ఆరోపణలు, ప్రత్యారోపణలు మొదలయ్యాయి. స్వల్ప మార్పులు కూడా గెలుపోటములను శాసించే అవకాశం ఉండటంతో, తమ పార్టీ మద్దతుదారులైన ఓటర్ల పేర్లను నిర్ధారించుకునే పనిలో పడ్డారు. ఎన్నికల సంఘం మాత్రం పారదర్శకతే తమ ప్రథమ కర్తవ్యమని పునరుద్ఘాటించింది. అర్హులైన ఓటర్ల పేర్లు ఎవరివైనా జాబితాలో లేకపోయినా లేదా ఏవైనా తప్పులున్నా తక్షణమే ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఆశ్రయించవచ్చని అధికారులు సూచించారు.

## ఐదు రాష్ట్రాల పోలింగ్: ఎన్నికల నగారాకు సన్నాహాలు



న్యూఢిల్లీ: దేశంలో ఎన్నికల కోలాహలం మొదలుకానుంది. కేరళ సహా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ మార్చి మూడో వారంలో వెలువడనున్నట్లు సంకేతాలు అందుతున్నాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం ఇప్పటికే క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించింది. కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషిలతో కూడిన ఈ బృందం తమిళనాడు పర్యటన ముగించుకుని ఢిల్లీకి చేరుకుంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం తన తదుపరి పర్యటనను మార్చి 5, 6 తేదీల్లో కేరళలో కొనసాగించనుంది. మరోవైపు పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో చోటుచేసుకున్న సందిగ్ధత కారణంగా, తుది ఓటర్ల జాబితాను నేడు (శనివారం) ప్రచురించాలని అధికారులు నిర్ణయించారు. బెంగాల్ పర్యటన తేదీలను కమిషన్ ఇంకా ఖరారు చేయాల్సి ఉంది. కాగా ఎన్నికల నగారా మోగనున్న తరుణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మార్చి 6న జరగాల్సిన ప్రధాని కేరళ పర్యటన ఇప్పుడు మార్చి 11కి వాయిదా పడింది. ఈ పర్యటన ముగిసిన తర్వాతే కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. కేరళ పర్యటనలో భాగంగా ఎర్నాకులం కలూర్ స్టేడియంలో ఎన్డీఏ ఎన్నికల మేనిఫెస్టోను ప్రధాని విడుదల చేయనుంది. దీంతో పాటు మెరైన్ డ్రైవ్‌లో ధీవర సభ నిర్వహించే కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొంటారు. రైల్వే శాఖకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలపై ఈ పర్యటనలో అధికారిక ప్రకటన వెలువడనుంది. మార్చి 14న అస్సాంలో కొత్త ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించేందుకు ప్రధాని వెళ్లనున్నారు. ఎన్నికల ప్రక్రియను వీలైనంత తక్కువ సమయంలో, సమర్థవంతంగా పూర్తి చేయడమే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం అడుగులు వేస్తోంది. గతంలో 2021లో ఎనిమిది విడతలుగా సుదీర్ఘంగా జరిగిన పశ్చిమ బెంగాల్ ఎన్నికలను ఈసారి కేవలం మూడు లేదా నాలుగు విడతల్లోనే ముగించాలని కమిషన్ యోచిస్తోంది. అయితే కేరళలో ఒకే విడతలో పోలింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాని పర్యటనలు, పరిపాలనాపరమైన లాంఛనాలు పూర్తికాగానే మార్చి 15 తర్వాత ఏ క్షణమైనా ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నాయని తెలుస్తోంది.

## ఘోర ప్రమాదం...
## కూలిన వైమానిక విమానం.. 12 మంది మృతి..!

న్యూఢిల్లీ: బొలీవియన్ రాజధాని లా పాజ్ సమీపంలోని ఎల్ ఆల్టో నగరంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బొలీవియన్ ఎయిర్ ఫోర్స్ హెర్క్యులస్ సి-130 విమానం కూలిపోయింది. ఈ ప్రమాదంలో పన్నెండు మంది మృతి చెందారు. స్థానిక మీడియా (ఎల్ డెబర్, యునిటెల్) తెలిపిన వివరాల ప్రకారం, విమానం ల్యాండింగ్ లేదా టేకాఫ్ సమయంలో రన్‌వేపై నుంచి జారి.. సమీప రోడ్డుపై ల్యాండ్ అయింది. ఈ ప్రమాదంలో విమానం అనేక కార్లు, వాహనాలను ఢకొట్టడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ప్రమాదంలో కనీసం 12 మంది మరణించారని, ఆరుగురు గాయపడ్డారని సమాచారం. బొలీవియన్ పోలీసులు, అగ్నిమాపక దళాలు గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించాయి. విమానంలో ఉన్న వ్యక్తుల సంఖ్య, వారి పరిస్థితులపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# చేలు.. ఏఐ మేలు

### ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో 26 ఉత్తమ ఏఐ ఆవిష్కరణలు



ఢిల్లీలో ఇటీవల జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో భాగంగా వ్యవసాయం, అనుబంధ రంగాలకు ఉపకరించే ఏఐ ఆధారిత సాంకేతికతలపై వెలువడిన సంకలనం సర్వత్రా ఆసక్తి రేపుతోంది. మహారాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఏఐ--అగ్రిటెక్ ఇన్నోవేషన్ సెంటర్, వాధ్వానీ ఏఐ, ప్రపంచ బ్యాంకు, భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) సహకారంతో రూపొందిన ఈ సంకలనంలో 13 దేశాల్లో వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న 260 ఆవిష్కరణల్లోంచి 26 ఉత్తమ ఏఐ వ్యవసాయ ఆవిష్కరణలను పొందుపరిచారు. రైతులకు వ్యవసాయ సూచనలు ఇచ్చేందుకు 13 ఏఐ సాంకేతికతలు, కోత అనంతరం, ట్రేసబిలిటీ, మార్కెట్ అవకాశాలపై 4, రుణ పరపతికి సంబంధించినవి 2, కార్బన్ మార్కెట్లపై 2, మరో 5 అభివృద్ధి దశలో ఉన్న ఏఐ సాంకేతికతల గురించి ఇందులో వివరించారు.

### కొన్ని ఏఐ వ్యవసాయ సాంకేతికతలు.. వాటి పనితీరు ఇలా..

మహారాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన 'మహా విస్తార్' మొబైల్ అప్లికేషన్లు, వెబ్ ప్లాట్‌ఫామ్స్, వాయిస్ బేస్డ్ సర?వసులను రైతులకు అందిస్తోంది. పంటల సాగు, పశువులు/ కోళ్లు/ చేపల రైతులకు అవసరమయ్యే అన్ని సేవలను స్థానిక భాషలో అందిస్తూ బహుళ ప్రాచుర్యం పొందింది. ఈ యాప్‌ను ఇప్పటికే 22 లక్షల రైతులు డౌన్‌లోడ్ చేసుకొని వాడుతున్నారు. రైతులు అడిగిన 15 లక్షల ప్రశ్నలకు ఏఐ సహకారంతో జవాబులు ఇచ్చారు.

డిజిటల్ జ్ఞానం తక్కువగా ఉండే చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే త్రీ--ఇన్--వన్ ఏఐ డిజిటల్ వ్యవస్థ 'ఫామ్‌బెటర్'. కెన్యా రూపొందించగా ఆఫ్రికా దేశాల రైతులు వాడుతున్నారు. 30% వరకు దిగుబడి పెరిగింది. 15% వరకు కోత అనంతర నష్టాలు తగ్గాయి. తెలంగాణలో విత్తనోత్పత్తి రైతులకు ఉపయోగపడుతున్న ఏఐ ఆధారిత సీడ్ ఇంటెలిజెన్స్ డాష్‌బోర్డ్ వ్యవస్థ 'సీడ్‌వర్క్స్ కోపైలట్'. దీని ద్వారా 8 వేల హైబ్రిడ్ వరి విత్తన రైతులు లబ్ధి పొందారు. 17 ఏళ్ల అనుభవంగల డిజిటల్ గ్రీన్ సంస్థ రూపొందించిన ఏఐ అడ్వైజరీ ప్లాట్‌ఫామ్ 'ఫార్మర్‌చాట్'. 4 లక్షల మంది భారతీయ రైతులతోపాటు కెన్యా, నైజీరియా, ఇథియోపియా, బ్రెజిల్ రైతులు వాడుతున్నారు. దీని సాయంతో రైతులకు వ్యవసాయ విస్తరణ వ్యయం 35 డాలర్ల నుంచి ఒక డాలర్‌కు తగ్గింది. కాలిఫోర్నియా (అమెరికా)కు చెందిన 'స్పోర్‌కామ్'గాలిలోని క్రిములను కనిపెట్టి రానున్న చీడపీడల గురించి రైతులకు ముందస్తు సూచనలిస్తుంది. 4 కోట్ల ఎకరాల్లో వాడుతున్నారు. తెలుగు రాష్ట్రాలు సహా అనేక రాష్ట్రాల్లో 1.2 కోట్ల మంది రైతులకు డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 'ఫీల్డ్‌వైజ్'ఏఐ సేవలందిస్తోంది. ప్రభుత్వ పథకాల అమలుకు కూడా దోహదపడుతోంది. పశువుల మెడలో సెన్సార్‌ను అమర్చడం ద్వారా జబ్బులను ముందే పసిగట్టేందుకు 'కౌ నెక్లెస్ సెన్సార్స్'సంస్థ ఏఐ సేవలందిస్తోంది. గుజరాత్‌కు చెందిన పరేఖ్ అగ్రిటెక్ ప్లాట్‌ఫామ్ డిజిటల్ మార్కెటింగ్ సేవలందిస్తోంది. రైతులు తమ ధాన్యానికి 5% నుంచి 7% అధిక ధర పొందుతున్నారు. పండ్ల నాణ్యతను గుర్తించి గ్రేడింగ్ చెయ్యడంలో 95% కచ్చితత్వంతో ఏఐ ఆధారిత పరికరం పంజాబ్ రైతులకు సేవలందిస్తోంది. సింగపూర్‌కు చెందిన 'టీఆర్ఎస్‌టీ01'సంస్థ దక్షిణాసియా దేశాల్లోని లక్షన్నర మంది రైతులకు ట్రేసబిలిటీ సేవలందిస్తోంది. 'ఖేత్‌స్కోర్'సంస్థ రైతు పరపతి సామర్థ్యాన్ని తెలియజెప్పే స్కోర్‌ను అందిస్తోంది. ఈ స్కోర్ ఆధారంగా రైతులు సులువుగా రుణాలు పొందవచ్చు. గులాబి పురుగు నుంచి పత్తిని కాపాడే ఏఐ స్మార్ట్ ఫెరమోన్ ట్రాప్ టెక్నాలజీని జాతీయ పత్తి పరిశోధనా సంస్థ రూపొందించింది. దీని సాయంతో 39% పురుగుమందుల వాడకం తగ్గింది. 18% దిగుబడి పెరిగింది. ఐసీఏఆర్ రూపొందించిన ఏఐ ఆధారిత సాయిల్ టెస్టింగ్ వ్యవస్థ 'వసుధ'. ద్రాక్ష తదితర పండ్ల తోటల్లో పురుగుమందుల పిచికారీ చేసుకోవడానికి ఉపయోగపడే ఏఐ ఆధారిత 'ఫామ్ గార్డియన్ రోవర్'వ్యవస్థ మహారాష్ట్రలో వినియోగిస్తున్నారు. దేశంలో 86% మంది చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడేలా రూపొందించిన మొబైల్ యాప్ ఆల్ట్ కార్బన్. నేలలోని 25 స్థూల, సూక్ష్మ పోషకాల స్థాయిని, వాతావరణ పరిస్థితులను మిళితం చేసి రైతులకు స్పష్టమైన సూచనలు చేసే విలక్షణ యాప్ ఇది. పశ్చిమ బెంగాల్‌లో 2,847 మంది వరి, తేయాకు రైతులు దీన్ని వాడటం ద్వారా 18% ఎరువుల వాడకం తగ్గించుకొని 20% నుంచి 32% మేరు దిగుబడి పెంచుకున్నారు.

### ఏఐతో సాగుకు సాయం...

వ్యవసాయ సంబంధ నిర్ణయాలు తీసుకోవడంలో, ఒడిదుడుకులను తట్టుకుంటూ దిగుబడులను పెంచుకోవడంలో కృత్రిమ మేధ దోహదపడుతోంది. వ్యవసాయ శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారులు, రైతులతో కలిసి ఆచరణాత్మక శాస్త్రీయ దృష్టితో రూపొందించే ఏఐ వ్యవస్థలు ప్రయోజనకరమైన డిజిటల్ సూచనలను అందించగలుగుతున్నాయి. కానీ సంప్రదాయ వ్యవసాయ విజ్ఞానానికి ఏఐ ప్రత్యామ్నాయం కాదు. ఈ సాంకేతికతలను సక్రమంగా అమలు చేస్తే వాతావరణ మార్పులను, ఒడిదుడుకులను తట్టుకునేందుకు దోహదపడతాయి.

# ఐపీఓ రివర్స్ గేర్!

### ఇన్వెస్టర్లకు ఈ ఏడాది నిరాశే...
### కొత్తగా లిస్టయిన 32 షేర్లలో 60% నేల చూపులు..
### ఇష్యూ ధర కంటే దిగువకు...
### 11 కంపెనీలు డిస్కౌంట్ ధరలో అరంగేట్రం
### కళతప్పుతున్న ప్రైమరీ మార్కెట్...



గత రెండు మూడేళ్లుగా రికార్డుల హోరుతో దలాల్ స్ట్రీట్‌లో దుమ్మురేపిన ఐపీఓ మార్కెట్.. కొత్త ఏడాదిలో కళతప్పుతోంది. ఈ ఏడాది కొత్తగా లిస్టయిన కంపెనీల షేర్లలో చాలా వరకు ఇష్యూ ధర కంటే దిగువకు పడిపోయి ఇన్వెస్టర్లకు నష్టాలు మిగిల్చాయి. అంతేకాదు, అరంగేట్రంలో తుస్సుమనిపిస్తుండటంతో లిస్టింగ్ లాభాల కోసం ప్రైమరీ మార్కెట్ వెంటపడే మదుపరులకు నిరాశ తప్పడం లేదు. ఏదైనా కంపెనీ ఐపీఓకు వస్తోందంటే మార్కెట్లో ఎక్కడలేని ఉత్సాహం ఉరకలెత్తేది. బంపర్ లిస్టింగ్‌లతో ఇన్వెస్టర్లకు లాభాల పంటే. మరిప్పుడో.. లాభాల సంగతి అటుంచితే.. ఎరక్కపోయి ఇరుక్కుపోయాం అంటూ ఇన్వెస్టర్లు గగ్గోలు పెట్టే పరిస్థితి. 2026లో ఇప్పటిదాకా ప్రధాన ఎక్ట?్చంజీల తో పాటు ఎస్ఎంఈ ప్లా ట్‌ఫామ్‌లో 32 కంపెనీ లు నిధుల సమీకరణ చేపట్టాయి. ఇందులో 11 కంపెనీలు నష్టా లతో అరంగేట్రం చేశాయి. 21 కంపెనీలు లాభాలతో లిస్టయినప్పటికీ.. చివరికి తొలిరోజున లాస్‌లోనే ముగిశాయి. అన్నింటికంటే అందోళనకరమైన అంశం ఏంటంటే.. 60% (19) కంపెనీల షేర్లు ఇప్పుడు ఇష్యూ ధర కంటే దిగువకు పడిపోవడం రివర్స్ ట్రెండ్‌కు అద్దం పడుతోంది.

### గతేడాది ఘనం...

ఈ ఏడాది ఇప్పటిదాకా ప్రీమియంతో లిస్టయిన 21 కంపెనీల్లో కేవలం 8 కంపెనీల షేర్లు మాత్రమే రెండంకెల్లో లాభాలు అందించాయి. గతేడాది ఇదే కాలంలో 18 స్టాక్స్ రెండంకెల వృద్ధితో అరంగేట్రం చేశాయి. మార్కెట్లో ప్రతికూల సెంటిమెంట్‌ను ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2026లో సగటు లిస్టింగ్ లాభం 8% కావడం దీనికి నిదర్శనం. కాగా, ఎస్ఎంఈ విభాగంలో లిస్టయిన అన్ని రంగాల్లోనూ ఈ ఏడాది ప్రతికూల పనితీరు కనబడుతోంది. అన్నింటికంటే తీవ్రంగా యజూర్ ఫైబర్స్ షేరు ఐపీఓ ధరతో పోలిస్తే 70 శాతం దిగువన ట్రేడవుతోంది. అరిటాస్ వినైల్, నర్మదేష్ బ్రాస్ ఇండస్ట్రీస్, విక్టరీ ఎలక్ట్రిక్ వెహికల్స్, ఆర్మర్ సెక్యూరిటీ, కనిష్క్ అల్యూమినియం షేర్లు ఇష్యూ ధరతో పోలిస్తే 42%-66% కిందికి జారడం ఎస్ఎంఈ కౌంటర్లో కరెక్షన్ తీవ్రతను సూచిస్తోంది.

### ప్రధాన ఇష్యూలు అంతంతే..

ఈ ఏడాది తొలి రెండు నెలల్లో ప్రధాన ఎక్ట?్చంజీల్లో (మెయిన్ బోర్డ్) ఐపీఓల జోరు కూడా తగ్గింది. కేవలం 5 కంపెనీలు మాత్రమే లిస్టింగ్ బాట పట్టాయి. ఇందులో కేవలం రెండు కంపెనీలు.. భారత్ కోకింగ్ కోల్ (44.6% లాభం), అమాగీ మీడియా ల్యాబ్స్ (6.9%) మాత్రమే లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇష్యూ ధరతో పోలిస్తే ఫ్రాక్టల్ ఎనలిటిక్స్ 10.1%, ఆయ్ ఫైనాన్స్ 1% షాడోఫ్యాక్స్ టెక్నాలజీస్ 4.3% నష్టాల్లో ఉన్నాయి. కాగా, 2025 తొలి రెండు నెలల్లో 50 లిస్టింగ్‌లు నమోదు కాగా, ఈ ఏడాది 32 ఇష్యూలు మార్కెట్లను తాకాయి. పబ్లిక్ ఆఫర్ల పరంగా 2025లో రికార్డుల మోత మోగింది. ఏకంగా 373 ఐపీఓలు వరుసకట్టాయి. ఇందులో 270 ఎస్ఎంఈ ఇష్యూలు కాగా, 103 మెయిన్ బోర్డ్ లిస్టింగ్‌లు ఉన్నాయి. అయితే, 2024లో అత్యధికంగా సగటు లిస్టింగ్ లాభాలు 49% నమోదయ్యాయి. 2025లో ఇది 10.6 శాతంగా ఉంది.

### మెరుపులు రెండే..

మొత్తం 32 లిస్టెడ్ కంపెనీల్లో 13 స్టాక్స్ మాత్రమే ఇష్యూ ధరపైన కదలాడుతున్నాయి. ఇందులో గ్రోవర్ జ్యుయెల్స్ ఐపీఓ ఇన్వెస్టర్లకు 95 శాతం లాభాలను పంచింది. కేఆర్ఎం ఆయుర్వేద, అక్రిషన్ న్యూట్రివేద, భారత్ కోకింగ్ కోల్ వరుసగా 52%, 49%, 45% చొప్పున దూసుకెళ్లాయి. భారత్ కోకింగ్ కోల్ (97.5%), ఈ టూ ఈ ట్రాన్స్‌పోర్టేషన్ (90%).. లిస్టింగ్‌లో జిగేల్‌మన్నవి ఈ రెండే. గతేడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో లిస్టింగ్‌లను చూస్తే, ఆరు కంపెనీల షేర్లు 90% పైగా ప్రీమియంతో బంపర్ లాభాలందించడం విశేషం.

# యువతలో మానసిక అనారోగ్యం!

### 18-34 ఏళ్లలోపు వారిలో అధికంగా సమస్యలు
### సేపియన్ ల్యాబ్స్ 'గ్లోబల్ మైండ్ హెల్త్'నివేదికలో వెల్లడి
### 84 దేశాలకు గాను భారత్‌కు 60వ స్థానం




న్యూఢిల్లీ: ఆధునిక కాలంలో కుటుంబ బంధాలు బలహీనపడడం, జీవన శైలి మారిపోవడం, స్మార్ట్‌ఫోన్లు యువత మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. కుంగుబాటుకు గురి చేస్తున్నాయి. ప్రపంచమంతటా ఈ పరిణామం నెలకొంది. భారత్ సైతం ఇందుకు మినహాయింపు కాదు. దేశంలో 18 నుంచి 34 ఏళ్లలోపు యువతలో మానసిక అనారోగ్య సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయి. మానసిక ఆరోగ్య గణన(ఎంహెచ్‌క్యూ) ర్యాకింగ్‌లో 84 దేశాలకుగాను భారత్‌కు 60వ స్థానంలో నిలిచిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అమెరికా చెందిన సేపియన్ ల్యాబ్స్ 'గ్లోబల్ మైండ్ హెల్త్'పేరిట ఈ అధ్యయనం నిర్వహించింది. తాజాగా తమ నివేదికను విడుదల చేసింది. భారతీయ యువతలో మానసిక ఆరోగ్యం దిగవ స్థాయిలో ఉన్నట్లు తేలి?చచెప్పింది. దేశంలో 55 ఏళు దాటిన పెద్దలతో పోలిస్తే 18--34 ఏళ్ల యువతలోనే ఈ సమస్య ఎక్కువగా ఉన్నట్లు పేర్కొంది.

సేపియన్ ల్యాబ్స్ అధ్యయనం ప్రకారం.. భారతీయ యువత సగటు ఎంహెచ్‌క్యూ స్కోర్ 33గా ఉంది. వారు 'బాధల్లో ఉన్న, కష్టపడుతున్న'కేటగిరీలో నిలిచారు. 55 ఏళ్లు దాటిన పెద్దల సగటు స్కోర్ దాదాపు 100గా ఉండడం గమనార్హం. వారు 'జీవితాన్ని చక్కగా నిర్వహించుకుంటున్న, విజయవంతమైన' కేటగిరీలో ఉన్నారు. కోవిడ్--19 మహమ్మారి మొదలైన తర్వాత యువతలో మానసిక అనారోగ్య సమస్యలు పెరిగిపోయాయని, వారు ఇప్పటికీ పూర్తిస్థాయిలో సాధారణ స్థితికి చేరుకోలేదని సేపియన్ ల్యాబ్స్ వ్యవస్థాపకులు, చీఫ్ సైంటిస్టు తార త్యాగరాజన్ చెప్పారు. 2019 నుంచి తాము అధ్యయనం కొనసాగిస్తున్నామని, 55 ఏళ్లు దాటినవారి మెంటల్ హెల్త్‌లో పెద్దగా మార్పులు లేవని వెల్లడించారు. వారి ఎంహెచ్‌క్యూ స్కోర్ స్థిరంగా ఉందని స్పష్టంచేశారు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే అన్ని దేశాల్లో పెద్దల కంటే 18--34 ఏళ్ల యువతే మానసిక అనారోగ్య సమస్యలు ఎక్కువగా ఎదుర్కొంటోంది. చీకటి ఖండంగా భావించే ఆఫ్రికాలోని ఘన, నైజీరియా, జింబాబ్వే, కెన్యా, టాంజానియా తదితర దేశాల్లోని యువతలో మానసిక అనారోగ్య సమస్యలు తక్కువగా ఉన్నట్లు తేలింది. అంటే వారిలో మెంటల్ హెల్త్ మెరుగ్గానే ఉన్నట్లు స్పష్టమవుతోంది. జపాన్, తైవాన్, హాంకాంగ్, యునైటెడ్ కింగ్‌డమ్(యూకే), చైనా యువతలో మెంటల్ హెల్త్ ఏమాత్రం బాగా లేదని అధ్యయనం తెలియజేసింది రెండేళ్లపాటు ఈ సర్వే నిర్వహించారు. 84 దేశాల్లో 10 లక్షల మందికిపైగా ప్రజలను ప్రశ్నించారు. ఇంటర్నెట్ ద్వారా వారి అభిప్రాయాలు సేకరించారు. వీరిలో వేర్వేరు వయసులకు చెందినవారు ఉన్నారు. ఆధునిక జీవితం యువత మానసిక ఆరోగ్యంపై కొంత ప్రతికూల ప్రభావం చూపుతున్నట్లు గుర్తించారు. సంపన్న, అభివృద్ధి చెందిన దేశాల్లోనూ యువతలో కుంగుబాటు లక్షణాలు కనిపిస్తున్నాయి. వారి మానసిక ఆరోగ్యం క్రమంగా దిగజారుతోంది. భారత్‌లో 18--34 ఏళ్ల యువతలో 64 శాతం మంది తాము కుటుంబ సభ్యులతో చక్కటి సంబంధాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. 55 ఏళ్లు దాటివారిలో 78 శాతం మంది ఇదే మాట చెప్పారు.

అధికంగా ఆదాయం ఆర్జిస్తున్నవారి కంటే కుటుంబంతో కలిసి ఉన్నవారే మానసికంగా ఆరోగ్యంగా ఉంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా సగటున 14 ఏళ్లకు మొదటిసారిగా స్మార్ట్‌ఫోన్ ఉపయోగిస్తుండగా, భారత్‌లో సగటున 16.5 ఏళ్లకు స్మార్ట్‌ఫోన్ వాడకం ప్రారంభిస్తున్నారు. ఇండియాలో 55 ఏళ్లు దాటినవారిలో కేవలం 11 శాతం మంది అతిగా శుద్ధి చేసిన ఆహారం తీసుకుంటున్నారు. యువతలో మాత్రం ఏకంగా 44 శాతం మంది ఇలాంటి హానికర ఆహారం స్వీకరిస్తున్నారు. ప్రజల్లో మానసిక అనారోగ్య సమస్యలపై పశ్చిమ దేశాలు దృష్టి పెడుతున్నాయి. దీనిపై పరిశోధన, పరిష్కార మార్గాల కోసం ప్రతిఏటా నిధుల కేటాయింపులు పెంచుతున్నాయి. అమెరికా ప్రభుత్వం 2024లో ఇందుకోసం 2.2 బిలియన్ డాలర్లు వెచ్?చించింది. యూకే సైతం భారీగానే నిధులు ఖర్చుచేస్తోంది. అయినప్పటికీ ఆశించిన ఫలితాలు కనిపించడం లేదని నిపుణులు చెబుతున్నారు. మానసిక అనారోగ్యం విషయంలో కేవలం చికిత్సతో సరిపెట్టకుండా.. అందుకు మూల కారణం ఏమటన్నది పరిశోధిస్తున్నామని తార త్యాగరాజన్ తెలియజేశారు. కుటుంబ బంధాలు బలహీన పడడం, ఆధ్యాత్?మక అంశాలపై దృష్టి పెట్టకపోవడం, చిన్న వయసులోనే స్మార్ట్‌ఫోన్లకు బానిస కావడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని స్వీకరించకుండా.. అతిగా శుద్ధి చేసిన ఆహారం తీసుకోవడం వంటివి యువతకు ముప్పుగా పరిణమిస్తున్నాయ ని వివరించారు. జీవనశైలిలో మార్పులు చేసుకుంటే మానసిక ఆరోగ్యం తప్పకుండా మెరుగుపడుతుందని సూచించారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులతో అనుబంధం పెంచుకోవాలని చెప్పారు.

# టీ20 వరల్డ్ కప్: ఇంగ్లండ్ ‘హ్యాట్రిక్’

## ‘సూపర్-8’లో మూడో గెలుపు
## 4 వికెట్లతో ఓడిన న్యూజిలాండ్
## విల్ జాక్స్ ఆల్‌రౌండ్ ప్రదర్శన




కొలంబో: న్యూజిలాండ్‌తో ‘సూపర్ ఎయిట్స్’ మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయానికి చివరి 3 ఓవర్లలో 43 పరుగులు కావాలి. స్పిన్‌కు బాగా అనుకూలిస్తూ బ్యాటింగ్‌కు కష్టంగా మారిన పిచ్‌పై ఇది అంత సులువు కాదనిపించింది. కానీ ఫిలిప్స్ వేసిన 18వ ఓవర్లో జాక్స్, రేహన్ కలిసి 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో సహా 22 పరుగులు రాబట్టి లెక్కను సులువు చేశారు. తర్వాతి 9 బంతుల్లో మరో 22 పరుగులు సాధించి మ్యాచ్‌ను ముగించారు. దాంతో ‘సూపర్ ఎయిట్స్’లో ఆడిన మూడు మ్యాచ్‌లూ గెలిచి ఇంగ్లండ్ అగ్రస్థానంతో ముగించగా... గెలిస్తే నేరుగా సెమీస్ చేరే అవకాశాన్ని కివీస్ పోగొట్టుకుంది. శుక్రవారం జరిగిన పోరులో ఇంగ్లండ్ 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (28 బంతుల్లో 39; 4 ఫోర్లు, 1 సిక్స్), టీమ్ సీఫెర్ట్ (25 బంతుల్లో 35; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించారు. అనంతరం ఇంగ్లండ్ 19.3 ఓవర్లలో 6 వికెట్లకు 161 పరుగులు చేసి గెలిచింది. టామ్ బాంటన్ (24 బంతుల్లో 33; 3 ఫోర్లు, 1 సిక్స్), ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ విల్ జాక్స్ (18 బంతుల్లో 32 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్) కీలక ప్రదర్శన కనబర్చారు.

### ఓపెనర్లు మినహా...

తొలి వికెట్‌కు 42 బంతుల్లోనే 64 పరుగులు జోడించి ఓపెనర్లు సీఫెర్ట్, ఫిన్ అలెన్ (19 బంతుల్లో 29; 3 సిక్స్‌లు) కివీస్‌కు శుభారంభం అందించారు. ఆర్చర్ ఓవర్లో సీఫెర్ట్ వరుసగా 4, 4, 6 బాదడంతో పవర్‌ప్లేలో జట్టు 54 పరుగులు చేసింది. అయితే రెండు పరుగుల వ్యవధిలో ఓపెనర్లు వెనుదిరగ్గా, తర్వాతి బ్యాటర్లలో ఫిలిప్స్ ఒక్కడే చెప్పుకోదగ్గ పరుగులు సాధించాడు. ఇతర బ్యాటర్లంతా విఫలం కావడంతో న్యూజిలాండ్ తక్కువ స్కోరుకే పరిమితమైంది. తొలి వరల్డ్ కప్ మ్యాచ్ ఆడిన రేహన్ అహ్మద్ తన తొలి బంతికే రచిన్ రవీంద్ర (11)ను అవుట్ చేయడంతో జట్టు పతనం మొదలైంది. 38 పరుగుల వ్యవధిలో కివీస్ మిడిలార్డర్‌లో నాలుగు వికెట్లు కోల్పోయింది. ఆఖరి నాలుగు ఓవర్లలో జట్టు 27 పరుగులు మాత్రమే చేయగలిగింది.

### సమష్టి ప్రదర్శన...

ఛేదనలో ఇంగ్లండ్ ఓపెనర్లు సాల్ట్ (2), బట్లర్ (0) మరోసారి విఫలమయ్యారు. అయితే ఆ తర్వాత హ్యారీ బ్రూక్ (24 బంతుల్లో 26; 3 ఫోర్లు, 1 సిక్స్), బెతెల్ (16 బంతుల్లో 21; 4 ఫోర్లు) కలిసి కీలక పరుగులు జోడించారు. వీరిద్దరి తర్వాత బాంటన్ బాధ్యత తీసుకోగా, స్యామ్ కరన్ (22 బంతుల్లో 24; 2 ఫోర్లు, 1 సిక్స్) అండగా నిలిచాడు. అయితే ఈ ఇద్దరినీ కూడా తక్కువ వ్యవధిలో అవుట్ చేసి కివీస్ విజయంపై ఆశలు పెంచుకుంది. కానీ జాక్స్, రేహన్ అహ్మద్ (7 బంతుల్లో 19 నాటౌట్; 1 ఫోర్, 2 సిక్స్‌లు) కలిసి అంతా మార్చేశారు. 16 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో అభేద్యంగా 44 పరుగులు జోడించి జట్టును గెలిపించారు.

### స్వదేశానికి మ్యాట్ హెన్రీ...

కొలంబో: న్యూజిలాండ్ ప్రధాన పేస్ బౌలర్ మ్యాట్ హెన్రీ వ్యక్తిగత కారణాలతో స్వదేశానికి పయనమయ్యాడు. తన భార్య హోలీ రెండో బిడ్డకు జన్మనివ్వనుండటంతో ఆ సమయంలో కుటుంబంతో ఉండేందుకు హెన్రీ ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఇంగ్లండ్‌తో మ్యాచ్ తర్వాత అతను న్యూజిలాండ్‌కు బయల్దేరాడు. జట్టు హెడ్ కోచ్ రాబ్ వాల్టర్ ఈ విషయాన్ని వెల్లడించాడు. నేడు జరిగే పాక్, శ్రీలంక మ్యాచ్ ఫలితం తర్వాత కివీస్ సెమీస్‌కు చేరితే హెన్రీ మళ్లీ తిరిగి వచ్చి జట్టుతో కలుస్తాడు.

### స్కోరు వివరాలు

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: సీఫెర్ట్ (స్టంప్డ్) బట్లర్ (బి) రషీద్ 35; అలెన్ (సి) బెతెల్ (బి) జాక్స్ 29; రచిన్ (సి) బెతెల్ (బి) రేహన్ 11; ఫిలిప్స్ (బి) జాక్స్ 39; చాప్‌మన్ (స్టంప్డ్) బట్లర్ (బి) రషీద్ 15; మిచెల్ (సి) జాక్స్ (బి) డాసన్ 3; సాంట్నర్ (నాటౌట్) 9; మెక్‌కోన్‌కీ (బి) రేహన్ 14; హెన్రీ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 3; మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 159. వికెట్ల పతనం: 1-64, 2-66, 3-97, 4-123, 5-133, 6-135, 7-152. బౌలింగ్: ఆర్చర్ 3-1-24-0, డాసన్ 4-0-32-1, కరన్ 1-0-10-0, రషీద్ 4-0-28-2, జాక్స్ 4-0-23-2, బెతెల్ 1-0-13-0, రేహన్ 3-0-28-2.

ఇంగ్లండ్ ఇన్నింగ్స్: సాల్ట్ (సి) సీఫెర్ట్ (బి) హెన్రీ 2; బట్లర్ (సి) సీఫెర్ట్ (బి) ఫెర్గూసన్ 0; బ్రూక్ (సి) మిచెల్ (బి) ఫిలిప్స్ 26; బెతెల్ (సి) ఫిలిప్స్ (బి) రచిన్ 21; బాంటన్ (సి) చాప్‌మన్ (బి) రచిన్ 33; కరన్ (సి) ఫిలిప్స్ (బి) రచిన్ 24; జాక్స్ (నాటౌట్) 32; రేహన్ (నాటౌట్) 19; ఎక్స్‌ట్రాలు 4; మొత్తం (19.3




ఓవర్లలో 6 వికెట్లకు) 161. వికెట్ల పతనం: 1-2, 2-2, 3-50, 4-58, 5-100, 6-117. బౌలింగ్: హెన్రీ 2.3-0-19-1, ఫెర్గూసన్ 2-0-14-1, సాంట్నర్ 4-0-29-0, మెక్‌కోన్‌కీ 1-0-13-0, ఫిలిప్స్ 4-0-43-1, రచిన్ 4-0-19-3, సోధి 2-0-21-0.

# సైబర్ భద్రతలో రాజీ లేదు

దేశవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టడానికి, జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంది. మెసేజింగ్ యాప్‌లకు సంబంధించి ప్రతిపాదించిన ‘సిమ్ బైండింగ్’ నిబంధనల్లో ఎటువంటి సడలింపు ఉండబోదని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేశారు. ముఖ్యంగా వెబ్ ఆధారిత మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లకు విధించిన 6 గంటల ఆటోమేటిక్ లాగ్-అవుట్ నిబంధనను సడలించబోమని తేల్చి చెప్పారు.

### ఏమిటీ సిమ్ బైండింగ్? వినియోగదారులపై ప్రభావం?

టెలికాం సైబర్ సెక్యూరిటీ రూల్స్-2024 ప్రకారం వాట్సాప్, టెలిగ్రామ్.. మెసేజింగ్ యాప్‌లు ఇకపై వినియోగదారుడి ఫోన్‌లోని యాక్టివ్ సిమ్ కార్డుతో నిరంతరం అనుసంధానమై ఉండాలి. ఒకవేళ ఫోన్ నుంచి ఒరిజినల్ సిమ్ కార్డును తొలగించినా లేదా అది డీయాక్టివేట్ అయినా ఆ పరికరంలో మెసేజింగ్ సేవలు తక్షణమే నిలిచిపోతాయి. ల్యాప్‌టాప్ లేదా పీసీల్లో వాడే వెబ్ వెర్షన్లు ప్రతి



6 గంటలకు ఒకసారి ఆటోమేటిక్‌గా లాగ్-అవుట్ అవుతాయి. వినియోగదారులు క్యూఆర్ కోడ్ ద్వారా మళ్లీ ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధనలను పాటించడానికి ఇచ్చిన 90 రోజుల గడువు ఫిబ్రవరి 28, 2026తో ముగియనుంది. దీన్ని పొడిగించే ఆలోచన లేదని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డాట్) స్పష్టం చేసింది. ‘జాతీయ భద్రతే మాకు ముఖ్యం. మోసాలను నివారించడానికి సిమ్ బైండింగ్ తప్పనిసరి. ఇందులో రాజీ పడే ప్రసక్తే లేదు’ అని సింధియా పేర్కొన్నారు.

### ఏజీఆర్, స్పెక్ట్రమ్ వేలం

టెలికాం ఆపరేటర్లు కోరుతున్న సర్దుబాటు చేసిన స్థూల ఆదాయ (ఏజీఆర్) ఉపశమనంపై మంత్రి స్పందిస్తూ సుప్రీంకోర్టు తీర్పునకు లోబడే ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. వొడాఫోన్ ఐడియా తరహాలో ఏజీఆర్ ఉపశమనం కోరే ఏ సంస్థ అయినా న్యాయపరమైన మార్గాలనే అనుసరించాలని సూచించారు. మరోవైపు, తదుపరి స్పెక్ట్రమ్ వేలం కోసం ట్రాయ్ సిఫార్సులను సమర్పించిందన్నారు. వీటిని పరిశీలించి త్వరలోనే వేలం కాలక్రమాన్ని విడుదల చేస్తామని వెల్లడించారు.

### శాటిలైట్ ఇంటర్నెట్: స్టార్‌లింక్‌కు షరతులు

భారతదేశంలో శాటిలైట్ కమ్యూనికేషన్ సేవలను ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ భద్రతా ప్రమాణాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తోంది. ఎలాన్ మాస్క్ నేతృత్వంలోని స్టార్‌లింక్ ఇంకా అవసరమైన భద్రతా డెమోలను పూర్తి చేయలేదని మంత్రి తెలిపారు. భారత సరిహద్దుల వెలుపల ఇంటర్నెట్ సేవలను నిలిపివేసే సామర్థ్యం, నెట్‌వర్క్‌పై పూర్తి స్థాయి భద్రతా నియంత్రణ వంటి అంశాల్లో స్పష్టత వచ్చిన తర్వాతే స్పెక్ట్రమ్ కేటాయింపులు జరుగుతాయని వివరించారు.




# ఇక లాంఛనమే!

## కర్ణాటకపై ఓవరాల్‌గా 477 పరుగుల ఆధిక్యం
## హుబ్లీలో సీఎం ఒమర్ అబ్దుల్లా

హుబ్లీ: దేశవాళీ ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నమెంట్ రంజీ ట్రోఫీ విజేత తేలే సమయం ఆసన్నమైంది. సీజన్ ఆసాంతం నిలకడైన ఆటతీరుతో ప్రధాన జట్లను ఓడిస్తూ ఫైనల్ చేరిన జమ్మూకశ్మీర్ జట్టు... తొలి రంజీ టైటిల్ అందుకోవడం ఇక లాంఛనమే! బ్యాటర్ల సమష్టి ప్రదర్శనకు... బౌలర్ల సంపూర్ణ సహకారం తోడవడంతో... కర్ణాటకతో జరుగుతున్న రంజీ ఫైనల్లో జమ్మూకశ్మీర్ జట్టు భారీ ఆధిక్యం సాధించింది. శుక్రవారం నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి జమ్మూకశ్మీర్ రెండో ఇన్నింగ్స్‌లో 57 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది.

ఓపెనర్ కమ్రాన్ ఇక్బాల్ (160 బంతుల్లో 94 బ్యాటింగ్; 11 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీకి చేరువకాగా... అబ్దుల్ సమద్ (70 బంతుల్లో 32; 4 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. 291 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని ఓవరాల్‌గా జమ్మూకశ్మీర్ జట్టు ప్రస్తుతం 477 పరుగుల ముందంజలో ఉంది. నేడు ఆటకు చివరి రోజు కాగా... చేతిలో 6 వికెట్లు ఉన్న జమ్మూకశ్మీర్ జట్టు మరెన్ని పరుగులు జోడిస్తుందో చూడాలి. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతోనే టైటిల్‌ను ఖరారు చేసుకోవాలని భావిస్తున్నట్లు జమ్మూకశ్మీర్ కెప్టెన్ పారస్ డోగ్రా ఇప్పటికే వెల్లడించిన నేపథ్యంలో... ఆ జట్టు వీలైనంత ఎక్కువసేపు బ్యాటింగ్ చేయడం ఖాయం. అదే జరిగితే... కర్ణాటక ముందు భారీ లక్ష్యం నిలవడంతో పాటు తగినంత సమయం ఉండదు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ప్రకారం జమ్మూకశ్మీర్ జట్టుకు టైటిల్ దక్కుతుంది.

### మయాంక్ ఒంటరి పోరాటం..

ఓవర్‌నైట్ స్కోరు 220/5తో శుక్రవారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన కర్ణాటక... చివరకు 93.3 ఓవర్లలో 293 పరుగులకు ఆలౌటైంది. మయాంక్ అగర్వాల్ (266 బంతుల్లో 160; 21 ఫోర్లు) ఒంటరి పోరాటం చేయగా... అతడికి సహచరుల నుంచి సరైన సహకారం లభించలేదు. కృతిక్ కృష్ణ (101 బంతుల్లో 36; 2 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. జమ్మూకశ్మీర్ బౌలర్లలో ఆఖిబ్ నబీ 5 వికెట్లతో సత్తాచాటగా... సునీల్ కుమార్, యుధ్‌వీర్ సింగ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. దీంతో జమ్మూకశ్మీర్ జట్టుకు 291 పరుగుల తొలి



ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది.

### ఖతర్నాక్ కమ్రాన్...

తొలి ఇన్నింగ్స్‌లో తోటివాళ్లంతా చక్కటి ఆటతీరు కనబరిస్తే... ఓపెనర్ కమ్రాన్ ఇక్బాల్ మాత్రం సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో సహచరులు ఆకట్టుకోలేకపోయినా... ఈసారి బాధ్యత తన భుజాలపై వేసుకొని ఇన్నింగ్స్‌ను నడిపించాడు. యావర్ హసన్ (1), శుభమ్ పుండిర్ (4), కెప్టెన్ పారస్ డోగ్రా (16) ఇలా ఒకరి తర్వాత ఒకరు పెవిలియన్‌కు వరుస కడుతున్నా... ఏమాత్రం తడబడకుండా చక్కటి షాట్‌లతో స్కోరు పెంచాడు. 89 బంతుల్లో హాఫ్‌సెంచరీ పూర్తి చేసుకున్న ఇక్బాల్... శతకానికి ఆరు పరుగుల దూరంలో నిలిచాడు. అతడితో పాటు సాహిల్ (16 బ్యాటింగ్; 2 ఫోర్లు) క్రీజులోఉన్నాడు. కర్ణాటక బౌలర్లలో ప్రసిధ్ 2 వికెట్లు తీశాడు.

### హుబ్లీలో జమ్మూకశ్మీర్ సీఎం

దేశవాళీల్లో ఇప్పటి వరకు ఒక్క పెద్ద టైటిల్ కూడా గెలవని జమ్మూకశ్మీర్ జట్టు తొలిసారి రంజీ ట్రోఫీ అందుకునేందుకు సిద్ధమైంది. ఈ మధుర క్షణాలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా హుబ్లీ చేరుకున్నారు. గతంలో జమ్మూకశ్మీర్ క్రికెట్ జట్టుకు అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేసిన ప్రస్తుత బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ సహా... పలువురు ప్రముఖులు సైతం జమ్మూకశ్మీర్ జట్టును అభినందించేందుకు ఫైనల్‌కు విచ్చేయనున్నారు.

### స్కోరు వివరాలు

జమ్మూకశ్మీర్ తొలి ఇన్నింగ్స్: 584; కర్ణాటక తొలి ఇన్నింగ్స్: కేఎల్ రాహుల్ (సి) కన్హయ్య (బి) ఆఖిబ్ నబీ 13; మయాంక్ (ఎల్బీ) (బి) ఆఖిబ్ నబీ 160; పడిక్కల్ (సి) సమద్ (బి) సునీల్ 11; కరుణ్ నాయర్ (బి) ఆఖిబ్ నబీ 0; స్మరణ్ (సి) కన్హయ్య (బి) ఆఖిబ్ 0; శ్రేయస్ గోపాల్ (ఎల్బీ) (బి) యుద్‌వీర్ 27; కృతిక్ (ఎల్బీ) (బి) సాహిల్ 36; విద్యాధర్ (సి) (సబ్) కుండల్ (బి) సునీల్ 11; విజయ్ కుమార్ వైశాఖ్ (నాటౌట్) 17; శిఖర్ శెట్టి (ఎల్బీ) (బి) ఆఖిబ్ నబీ 0; ప్రసిధ్ (సి)సునీల్ (బి) యుధ్‌వీర్ 4; ఎక్స్‌ట్రాలు 14; మొత్తం (93.3 ఓవర్లలో ఆలౌట్) 293. వికెట్ల పతనం: 1-27, 2-56, 3-57, 4-57, 5-162, 6-241, 7-256, 8-278, 9-288, 10-293. బౌలింగ్: ఆఖిబ్ నబీ 23-7-54-5; సునీల్ కుమార్ 19-6-51-2; యుద్‌వీర్ సింగ్ 14.3-3-55-2; ఆబిద్ ముస్తాఖ్ 23-2-75-0; సాహిల్ లోత్రా 12-1-50-1; అబ్దుల్ సమద్ 2-0-5-0.

# దీపిందర్ గోయల్ కొత్త స్టార్టప్‌లో ఉద్యోగాలు




**జొమాటో వ్యవస్థాపకుడు, ఎటర్నల్ వైస్ చైర్మన్ దీపిందర్ గోయల్ తన హెల్త్-టెక్ స్టార్టప్ ‘టెంపుల్’ కోసం ఉద్యోగ నియామకాలను ప్రారంభించారు. తాజాగా సోషల్ మీడియా వేదిక ‘ఎక్స్’ (గతంలో ట్విట్టర్)లో చేసిన పోస్టులో, మెషిన్ లెర్నింగ్ నుంచి న్యూరల్ డీకోడింగ్ పరిశోధకుల వరకు పలు ఇంజనీరింగ్ హోదాలకు అభ్యర్థులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అయితే, ఈ నియామక ప్రకటనలో శరీర కొవ్వు శాతాన్ని అర్హత ప్రమాణంగా పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. పురుషులు 16 శాతం కంటే తక్కువున్నవారు, మహిళలు 26 శాతం కంటే తక్కువ శరీర కొవ్వు ఉన్నవారే దరఖాస్తు చేసుకోవాలని గోయల్ స్పష్టం చేశారు.**

### ఏమిటీ ‘టెంపుల్’?

ప్రస్తుతం పరిశోధన, ప్రోటోటైప్ దశలో ఉన్న ‘టెంపుల్’ అనేది ధరించదగిన (వేరబుల్) పరికరం. ఇది మెదడు రక్త ప్రవాహాన్ని ఖచ్చితంగా, రియల్ టైమ్‌లో, నిరంతరంగా కొలిచే ప్రయోగాత్మక పరికరం. గోయల్ ప్రకారం.. ఈ స్టార్టప్ ఎలైట్ అథ్లెట్ల కోసం అత్యాధునిక పనితీరు కొలిచే పరికరాన్ని అభివృద్ధి చేస్తోంది.

### ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యం

‘టెంపుల్’ స్టార్టప్ ‘క్రాఫ్ట్’, ‘కేటగిరీ’ పట్ల మక్కువ కలిగిన వ్యక్తులను కోరుకుంటోంది. అభ్యర్థులు కేవలం నైపుణ్యం కలిగిన ఇంజనీర్లు మాత్రమే కాకుండా, తమ శారీరక సామర్థ్యాలను మెరుగుపరచడానికి కృషి చేసే అథ్లెట్లుగా ఉండాలని గోయల్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రకటన వైరల్ కావడంతో సోషల్ మీడియాలో విభిన్న కామెంట్లు వ్యక్తమయ్యాయి. కొందరు గోయల్ ధైర్యవంతమైన ఆలోచనను ప్రశంసిస్తే, మరికొందరు శరీర కొవ్వు శాతం ఆధారంగా నియామకాలు చేపట్టడం సరైన ఫిల్టర్ కాదని అభిప్రాయపడ్డారు. “16 శాతం కంటే తక్కువ శరీర కొవ్వుతో ఎంబెడెడ్ సిస్టమ్స్ ఇంజనీర్ దొరకడం కష్టం” అని ఓ యూజర్ సరదాగా కామెంట్ చేశారు.

## పోలిపల్లి గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం

### అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసిన కర్రోతు బంగార్రాజు



)2026.ఫిబ్రవరి.28:విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలం లోని పోలిపల్లి గ్రామం లో ఈ రోజు పేదల సేవలో భాగంగా నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ & నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు పాల్గొని గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా తాము కృషి చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కర్రోతు సత్యన్నారాయణ, ఎఫ్ఎస్‌సీఎస్ ప్రెసిడెంట్ రామునాయుడు, పార్లమెంట్ తెలుగుయువత కార్యనిర్వహణ కార్యదర్శి కర్రోతు రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పతివాడ పెద్ద శంకర్, సచివాలయ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు



పిడుగురాళ్ల,పల్నాడు జిల్లా ప్రతినిధి జి ఎస్ రాజు :పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని, పిడుగురాళ్ల పట్టణంలోని 6వ, 7వ వార్డులకు చెందిన వివిధ రకాల పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల పట్టణంలో వివిధ హోదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొనటం జరిగింది.

## ఎన్నో ఏళ్ల నిరీక్షణ..ఎమ్మెల్యే రాకతో రహదారులకు మోక్షం

### కూటమి ప్రభుత్వంలో అభివృద్ధిలో భాగస్వామి కావడం నా అదృష్టం

కళ్యాణదుర్గం ఫిబ్రవరి 28:రహదారుల నిర్మాణంతోనే గ్రామాల అభివృద్ధిపేదలకు అండగా కూటమి





ప్రభుత్వం.. ఎమ్మెల్యే అమిలినేనిరాయలసీమకు అన్యాయం చేశారంటు కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు.పర్యావరణ అనుమతులు తీసుకోకుండా మట్టి పనులు చేసిన వైసీపీ ప్రభుత్వం సుప్రీం కోర్టు 100 కోట్ల ఫైన్ వేస్తే అందులో 25 కోట్లు కూటమి ప్రభుత్వం కట్టిందిఎంపీగ నేను మంజూరు చేశా అంటూ ఎన్నికల ముందు టెంకాయ కొట్టడం కాదు..అగ్రిమెంట్ ఎందుకు చేయలేదు..టెండర్లు ఎందుకు పిలవలేదు.పనులు చేసిన ప్రతి ఒక్కరికి బిల్లులు మంజూరు అవుతాయి.రైతులకు పవరిహారం, 143 చెరువులకు నీళ్లు ఇవ్వడం, జంబగుంపల వద్ద రిజర్వాయర్, శెట్టూరు మండలం యాటకల్లు వద్ద రిజర్వాయర్ నిర్మాణాలను ముఖ్యమంత్రి దృష్టికి మార్చి 04న సమావేశంలో అడుగుతాంఇళ్ల వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, అధికారులు, టీడీపీ నాయకులు కళ్యాణదుర్గం నుంచి బొమ్మగానిపల్లి వరకు 3.5 కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి భూమిపూజఈ ప్రాంతానికి ఎంతో మంది ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు వచ్చారు, చూసారు, చెప్పారు వెళ్లారు అంతే తప్ప ఏ ఒక్కరు కూడా ప్రధాన రహదారులు కూడా వేయకుండా, కమీషన్ల కోసం పనిచేశారు తప్ప అభివృద్ధి చేయాలన్న తపనతో ఒక్కరు కూడా పనిచేయలేదు.ఎన్నికల సమయంలో గ్రామాల్లో పర్యటించిన అమిలినేని సురేంద్ర బాబు గెలిచిన తరవాత ప్రతి గ్రామానికి రోడ్లు వేసి చూపిస్తాను అని చెప్పారు..చెప్పిన మాట ప్రకారం గ్రామాలకు రోడ్ల కోసం అహర్నిశలు కృషి చేసి ఇప్పటికే రహదారులు నిర్మాణం జరుగుతున్నాయి.ఎన్నో ఏళ్లుగా కళ్యాణదుర్గం నుంచి బొమ్మగానిపల్లి గ్రామానికి 3.5 కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులు ఆర్ అండ్ బీ అధికారులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు భూమి చేయడం జరిగింది..పేదలకు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అందులో భాగంగానే ఒక రోజు ముందుగానే లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పింఛన్లను ఒక పండుగలాగా పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. నేడు కళ్యాణదుర్గం మున్సిపాలిటీ 18వ వార్డులో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భద్రత భరోసా పింఛన్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ మాజీ ఎంపీ రంగయ్య ఇక్కడ నుంచి మరో చోటకు వెళ్లి మీడియా సమావేశం పెట్టి రాయలసీమకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అన్యాయం చెసారు అని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని వైసీపీ ప్రభుత్వంలో పర్యావరణ అనుమతులు కూడా తీసుకోకుండా మట్టి పనులు చేసి మాత్రం చేసి 800 కోట్లు కొల్లగొట్టారని సుప్రీం కోర్టు ప్రభుత్వానికి 100 కోట్ల రూపాయలు ఫైన్ వేస్తే ఆ డబ్బును కూటమి ప్రభుత్వం 25 కోట్లు చెల్లించిందని తెలిపారు.కన్నెపల్లి వద్ద బ్రిడ్జి నిర్మానికి ఎన్నికల సమయంలో అప్పటి ఎంపీగా ఉన్న రంగయ్య బ్రిడ్జి మంజూరైంది అని టెంకాయ కొట్టి వెళ్లారని మరి మంజూరైన బ్రిడ్జికి అగ్రిమెంట్ అందుకు చేయించలేదు, టెండర్లు ఎందుకు పిలవలేదో ముందు సమాధానం చెప్పాలన్నారు.కళ్యాణదుర్గం నియోజకవర్గానికి ముఖ్యంగా బీటీపీ కాలువకు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇవ్వడం, కళ్యాణదుర్గం ప్రాంతంలో కేవలం 114 చెరువులే కాదు మొత్తం 143 చెరువులకు నీళ్లు ఇవ్వడం కోసం, కుందుర్పి మండలం జంబగుంపల వద్ద రిజర్వాయర్, శెట్టూరు మండలం యాటకల్లు వద్ద మరొక రిజర్వాయర్ నిర్మాణం కోసం, అలాగే మరిన్ని రోడ్లు, హాస్పిటల్ కావాలని ముఖ్యమంత్రి వద్ద అనంతపురం జిల్లా సమీక్షా సమావేశంలో మాట్లాడనున్నామని తెలిపారు.

## శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాలతో




కళ్యాణదుర్గం ఫిబ్రవరి 28:రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న,ఎన్టీఆర్ భరోసా పెన్షన్,కార్యక్రమాన్ని రేపు ఆదివారం సెలవు రోజు కనుక ఒకరోజు ముందుగానే,ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలతోప్రతి ఇంటింటికి పెన్షన్ ని మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్ 15వ వార్డు నందు పెన్షన్ దారులకు పెన్షన్ అందజేయ చేశారు, పెన్షన్ దారులు ఒకరోజు ముందుగానే పెన్షన్ అందడంతో ఇది మంచి ప్రభుత్వం అని తమ ఆనందాన్ని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో 15వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు వార్డ్ ఉపాధ్యక్షుడు తలారి రమేష్, మాజీ డీలర్ దాసరి వెంకటేశులు, డీలర్ పొగాకుల మోహన్, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికీ అందించిన కర్రోతు బంగార్రాజు



)2026.ఫిబ్రవరి.28:ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల నగర పంచాయతీ 7వ వార్డులో ఇంటింటికీ వెళ్లి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ & నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు పాల్గొన్నారు.బంగార్రాజు మాట్లాడుతూ,ఈ రోజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి మీ అందరినీ హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను. మీ ముఖాల్లో కనిపిస్తున్న ఆనందం, ఆశ్వాసం చూస్తే నాకు ఎంతో సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ పథకాన్ని మరింత విస్తృతంగా, బలంగా అమలు చేస్తున్నారు. గతంలో రూ.3,000గా ఉన్న పెన్షన్‌ను ఇప్పుడు రూ.4,000కు పెంచారు. దివ్యాంగులకు రూ.6,000, పూర్తి వైకల్యం ఉన్నవారికి రూ.10,000 నుంచి రూ.15,000 వరకు పెంచి, దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకంగా నిలబెట్టారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ప్రతినిధి గేదెల రాజారావు, నగర పంచాయతీ అధ్యక్షులు లంక అప్పలనాయుడు, పార్లమెంట్ కార్యదర్శి చందక గౌరీ, నగర పంచాయతీ తెలుగు యువత అధ్యక్షులు బైరెడ్డి కళ్యాణ్, నగర పంచాయతీ కమిషనర్ ఎస్. జనార్దన్ రావు, టిడిపి నాయకులు కాళ్ల రాజశేఖర్, కలిశెట్టి కన్నంనాయుడు, సచివాలయం సిబ్బంది మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## పుట్లూరు ఇన్చార్జ్ పంచాయతీ రాజ్ జేఈ 'అధికార మదం'

### నేతలకు చుక్కలు చూపిస్తున్న వైనం?




పుట్లూరు : పుట్లూరు మండల పంచాయతీ రాజ్ ఇన్చార్జ్ జేఈగా వ్యవహరిస్తున్న ఓ అధికారి తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎల్లనూరు మండలం చింతకాయమంద-1 సచివాలయంలో పనిచేస్తూ, ఇక్కడ ఇన్చార్జ్ బాధ్యతలు చూస్తున్న ఈయన..ఒక సామాజిక వర్గానికి చెందిన కీలక నేతల అండతో రెచ్చిపోతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇన్చార్జ్ అధికారి అనే విషయాన్ని మరిచి, తానే సుపీరియర్ అనే ధోరణితో వ్యవహరిస్తున్నారని,స్థానిక నేతలపై తన బలాన్ని ప్రదర్శిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని సమాచారం. గత ఏడాది సిమెంట్ రోడ్ల నిర్మాణ సమయంలో తక్కళ్లపల్లి, గాండ్లపాడు గ్రామాల్లో వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నించారనే విమర్శలు ఉన్నాయి. ఈ అధికారిపై ఎమ్మెల్యేకు అనేక ఫిర్యాదులు అందినప్పటికీ,మండలంలోని తన బంధువుల అండదండలు ఉండటంతో ఎమ్మెల్యే కూడా మిన్నకుండిపోతున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు.ఇసుక తోలుకోవడానికి ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వడం,తోటి అధికారులను సైతం లెక్కచేయకుండా నిర్లక్ష్యంగా మాట్లాడటంపై మండల స్థాయిలో ఆగ్రహం వ్యక్తమవుతోంది.మరి ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## సోమందేపల్లిలో ఆర్టీఐ వార్తకు స్పందించిన అధికారులు

### దుర్గా నగర్‌లో వీధి లైట్లు పునరుద్ధరణ



సోమందేపల్లి ఫిబ్రవరి 28:శ్రీ సత్యసాయి జిల్లా 'సోమందేపల్లి మండలం దుర్గా నగర్‌లో రెండు నెలలుగా వీధి లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు' అనే విషయం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ఫిబ్రవరి 25 వ తేదీ సమస్యను వెలుగులోకి తెచ్చింది. ఈ నేపథ్యంలో ఆర్టీఐ వార్తకు అధికారులు స్పందించారు. మంత్రి సవిత వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సోమందేపల్లి ఎంపీడీవో వెంకటలక్ష్మి పర్యవేక్షణలో పంచాయితీ కార్యాలయంలో పని చేసే కంప్యూటర్ ఆపరేటర్ ఆనంద్, లైన్‌మెన్ సీనా, సిబ్బంది దుర్గా నగర్‌లో పాడైన విద్యుత్ దీపాలను మరమ్మతు చేసి కొత్త బల్బులను అమర్చారు. దీంతో కాలనీలో మళ్లీ వీధి లైట్లు వెలుగుతుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించిన మంత్రి సవితకి, ఎంపీడీవో వెంకటలక్ష్మికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా సమస్యను వెలుగులోకి తెచ్చి పరిష్కారానికి కృషి చేసిన ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ విలేకరి శ్రీదేవికి స్థానిక ప్రజలు, బూత్ కన్వీనర్ నటరాజ చారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

## సోమందేపల్లి మండలం నడింపల్లిలో దారుణ ఘటన



### కన్న బిడ్డను చెత్త కుప్పలో పడేసిన కసాయి తల్లి



సోమందేపల్లి ఫిబ్రవరి 28:శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలం నడింపల్లి గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. అప్పుడే పుట్టిన శిశువును ఓ తల్లి చెత్త దిబ్బలో పడేసిన ఘటన శనివారం కలకలం రేపింది. శిశువు ఏడుపు వినిపించడంతో అప్రమత్తమైన గ్రామస్తులు అక్కడికి చేరుకుని, చెత్త దిబ్బలో పడి ఉన్న బాబును గుర్తించారు. వెంటనే స్పందించిన స్థానికులు మగ శిశువును హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాబు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ అమానుష ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన గ్రామంలో విషాద వాతావరణాన్ని నెలకొల్పింది.

## పెన్షన్లను ఇంటింటికి అందించిన ఆంజనేయులు



పుట్టపర్తి ఫిబ్రవరి 28 శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం ఓబుళ దేవర చెరువు మండలంలోని నాయనా కోట, నాయనా కోట తండా, వీరప్ప గారి పల్లిలోని బూత్ నెంబర్ 169 లో శనివారం కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పుట్టపర్తి నియోజకవర్గ బీ.సీ. సెల్ ప్రధాన కార్యదర్శి మరియు ఓ.డి.సి. వడ్డెర్ల సెవ సంఘం అధ్యక్షుడు ఈడగుట్ట ఆంజనేయులు ఎన్టీఆర్. భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందజేశారు. ఒకరోజు ముందుగానే పింఛన్ సొమ్ము అందించడంతో అవ్వ, తాతలకు లబ్ధిదారుల కళ్ళల్లోని ఆనందంతో వారి వారి ఇళ్లల్లో ఒకరోజు ముందుగానే పండగ వాతావరణం నెలకొందని ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం..ఎమ్మెల్యే అమిలినేని

### విద్యుత్ లైట్లు, చుట్టు కంప చెట్లు తొలగించి ఇబ్బంది లేకుండా చూస్తా



కళ్యాణదుర్గం :విద్యార్థుల చదువు కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని కళ్యాణదుర్గంలో కూడా విద్యార్థులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.నేడు కళ్యాణదుర్గం పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తనిఖీ చేశారు..వసతి గృహంలో ఉన్న గదులు, లైబ్రరీ, మినరల్ వాటర్ ప్లాంట్ వంటగది అన్ని పరిశీలించారు..వసతి గృహం కొండకు ఆనుకుని ఉండటం వలన తరచు ఎలుగుబంట్లు సంచరిస్తున్నాయని, వీధి లైట్లు లేకపోవడం, చుట్టూ కంపచెట్లు పెరిగి విద్యార్థులు బయపడుతున్నారని ఎమ్మెల్యే అమిలినేని దృష్టికి వసతి గృహం నిర్వాహకులు, విద్యార్థులు తీసుకువచ్చారు.స్పందించిన ఎమ్మెల్యే వారంలోగా వసతి గృహం చుట్టూ ఉన్న కంపచెట్లు తొలగించి, వీధిలైట్లు వేయిస్తానని హామీ ఇచ్చారు.అలాగే అటవి శాఖ అధికారులతో చర్చించి కాంపౌండ్ వాల్ చుట్టూ అవకాశం ఉంటే వేయించేలా చూస్తామని తెలిపారు.వసతి గృహం వద్ద ఎమ్మెల్యే అమిలినేని అధికారులు, సిబ్బందితో కలసి మొక్కలను నాటారు అనంతరం విద్యార్థులతో కలసి నేల మీద కూర్చుని ఫోటో దిగారు

## మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల జోరు

### స్పీడ్ గా సాగుతున్న గాంధీ సర్కిల్లో డ్రైనేజి పనులు శ్రీ

#### డ్రైనేజీ పనుల పరిశీలించిన టీడీపీ యువ నాయకులు దేవినేని అవినాష్



కళ్యాణదుర్గం కళ్యాణదుర్గం: పట్టణంలోని ప్రధాన కూడలి అయిన గాంధీ సర్కిల్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మేనల్లుడు దేవినేని అవినాష్ శనివారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం :**

చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని టీడీపీ యువ నాయకులు అవినాష్ అధికారులను ఆదేశించారు. టీడీపీ నాయకులు గోపి ,మున్సిపల్ వైస్ చైర్మన్ జయం పణింద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ రహీం లతో కలిసి పనుల నాణ్యతను ఆయన పర్యవేక్షించారు.మహనీయుల విగ్రహాల ఏర్పాటు:

**అభివృద్ధి పనులతో పాటు, గాంధీ సర్కిల్‌ను సుందరీకరించే చర్యల్లో భాగంగా:**

**మహాత్మా గాంధీ విగ్రహం.అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం.**

ఈ విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన స్థలాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టణ గౌరవాన్ని పెంచేలా, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఈ విగ్రహాలను ప్రతిష్టించనున్నట్లు ఈ సందర్భంగా నేతలు వెల్లడించారు.పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తీసుకుంటున్న ప్రత్యేక చొరవ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాడుబడ్డ పెళ్లకూరు తాసిల్దారు కార్యాలయం.

పెళ్లకూరు మండలంలోని ఫిబ్రవరి 28:తాసిల్దారు కార్యాలయం శిథిలావస్థలో ఉంది. గోడలు పగుళ్లతో, పైకప్పు చినిగిపోతూ ప్రమాద సూచనలతో కనిపిస్తున్నా, అదే భవనంలో రెవెన్యూ సిబ్బంది విధులు నిర్వర్తించడం ఆందోళన కలిగిస్తోంది. ప్రజలు భయంతో పనులు చేసుకునే పరిస్థితి ఏర్పడింది.

### అపరిశుభ్రతలో కార్యాలయం అభివృద్ధి ఎక్కడ?

కార్యాలయం లోపల పాడైపోయిన ఫర్నిచర్, ఎక్కడికక్కడ చెత్త,



దుమ్ముతో నిండిన గదులు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారాయి. ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రదేశం స్వచ్ఛత లేకుండా ఉండటం ప్రభుత్వ ప్రతిష్టను అవమానపరుస్తోంది.

### పట్టించుకోని అధికారులు బాధ్యత ఎవరికి?




మండల రెవెన్యూ అధికారులు ఈ దుస్థితిని చూసి కూడా స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. భవనం ప్రమాదకర స్థితిలో ఉన్నప్పటికీ మరమ్మతులు చేయకపోవడం, నిధుల లేమి పేరుతో కాలక్షేపం చేయడం ప్రజల ఆగ్రహాన్ని రగిలిస్తోంది.

### ప్రభుత్వానికి ప్రశ్న ఇదేనా అభివృద్ధి?

అభివృద్ధి మాటల్లోనే మిగిలిపోయిందా? ప్రభుత్వ కార్యాలయం ఈ స్థితిలో ఉంటే సాధారణ ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వెంటనే నూతన భవనం నిర్మాణం లేదా సమగ్ర మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ లోపమా?

ప్రభుత్వ భవనాలు మరియు రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించి, తరచూ ఆర్ అండ్ బి అధికారులు పర్యవేక్షణ జరపాల్సి ఉంటుంది. తద్వారా తీవ్రతను బట్టి మరమ్మతులు చేయాలా లేక కొత్త బిల్డింగ్ నిర్మించాలా అనేది ఆర్ అండ్ బి నిర్ణయిస్తుంది. సానుకూలతను బట్టి నిధులను ఏర్పాటు చేసి పరిస్థితులను చక్కదిద్దుతుంది. కానీ పెళ్లకూరు మండల తాసిల్దారు కార్యాలయ భవనాన్ని పరిశీలిస్తే అందుకు పూర్తి విరుద్ధంగా ఉందని తెలుస్తుంది.



# విద్యతో పాటు సాంకేతిక విద్య విద్యార్థులకు ఎంతో అవసరం.

మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులకు విద్యతోపాటు సాంకేతిక విద్య కూడా ఎంతో ప్రాముఖ్యత చోటుచేసుకుందని మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సెయింట్ మేరీస్ పాఠశాల ఆవరణంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు విద్యార్థులలో విశ్లేషణాత్మక ఆలోచన,సమస్య పరిష్కార నైపుణ్యం,సృజనాత్మకత పెంపొందించడమే సైన్స్ ఫెయిర్ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. నేటి ఆధునిక ప్రపంచంలో అనేక రంగాలలో ముందుకు సాగుతుందని ఆ దిశగా విద్యార్థులు సాంకేతిక విద్యను పెంపొందించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా విద్యార్థులు పలు సృజనాత్మక,విన్నూత ప్రాజెక్టులను ప్రదర్శించారు.డిజాస్టర్ మేనేజ్మెంట్,మొబైల్ హాస్పిటల్,మ్యాథ్స్ పార్క్,న్యాయశాఖ నమూనాలు,రోబోటిక్స్,సౌరశక్తి వినియోగం,బ్రహ్మోస్ క్షిపణి,వ్యవసాయ సాంకేతిక వంటి అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన పలురకాల మోడల్స్ ప్రయోగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ప్రతి ప్రాజెక్టు వెనుక ఉన్న శాస్త్ర సూత్రాలను విద్యార్థులు స్పష్టంగా వివరించి అందరిని ఆకట్టుకున్నారు.అదేవిధంగా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ఫెయిర్ పురస్కరించుకొని ప్రత్యేకంగా పలు రకాల ఇన్స్టుమెంట్స్ ప్రదర్శించారు.ఈ సందర్భంగా పలువురు పాఠశాల పోషకులు సైన్స్ ఫెయిర్ సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించి వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు చింతల వసంత,జంగం కల్పన,తిరుమల వాసు,రాజకుమార్,నీలి హారిక,నిచ్చకోల వంశీ,డీకొండ పద్మలత,నాయకులు దావ రమేష్,నీలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాజిపేటలో ఘనంగా టైలర్స్ డే

పవర్ లిఫ్టింగ్‌లో రెండు బంగారు పతకాలు సాధించిన దామరుపుల మొగిలికి సన్మానం




కాజీపేట/ హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి28(లోకల్ గైడ్ న్యూస్):కాజిపేట పట్టణంలో శనివారం టైలర్స్ డే సందర్భంగా మిషన్ల సృష్టికర్త అయిన విలియమ్ హో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కాజిపేట మాస్టర్స్ టైలర్స్ అసోసియేషన్ నాయకులు జెండాను ఆవిష్కరించారు. ఆధిమూలం యాదగిరి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమ వెంకటేశ్ మాట్లాడుతూ, రెడీమేడ్ వ్యాపారం విస్తరించడంతో దర్జీలకు గిరాకీ తగ్గిందని అన్నారు. అనేక మంది దర్జీలు తమ కుటుంబాలను పోషించుకునే స్థితిలో కూడా లేరని తెలిపారు. దర్జీ కుటుంబాలను



ప్రభుత్వ పథకాల ద్వారా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం టైలర్ వృత్తి ప్రోత్సాహంలో కొనసాగుతున్న రామగిరి సత్యంను శాలువాతో సన్మానించారు. అలాగే కాజిపేట సోమిడికి చెందిన దామరుపుల మొగిలి,15 జనవరి 2025న ఛత్తీస్‌గఢ్‌లో మరియు17 జనవరి 2026న హరిద్వార్‌లో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఐరన్ క్లబ్ జిమ్ రామగిరి, కాజిపేట, హన్మకొండ జిల్లా, తెలంగాణ తరపున పాల్గొని రెండు పోటీలలో రెండు బంగారు పతకాలను సాధించారు. ఈ సందర్భంగా మొగిలిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెండో విడతలో నూతన సర్వేయర్లకు లైసెన్స్ పత్రాలను అందజేతా




సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ) నూతనంగా శిక్షణ పూర్తి చేసుకుని ఉత్తీర్ణత సాధించిన సర్వేయర్లకు లైసెన్సుల పంపిణీలో భూ రికార్డుల పై రైతులకు, యాజమాన్యులకు భరోసా కల్పించేలా లైసెన్స్ సర్వేయర్ లు పని చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శిక్షణ పూర్తి చేసుకున్న 110 మంది సర్వేయర్లకు ధృవీకరణ లైసెన్స్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ పేద ప్రజల కష్టాలను తొలగించేందుకు రైతులకు చుట్టంగా ఉండే విధంగా అద్భుతమైన భూ భారతి చట్టం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు.రెండవ విడతలో సర్వేయర్ అభ్యర్థులకు శిక్షణ అందించి పరీక్షలు ఆధారంగా ఉత్తీర్ణత సాధించి జిల్లాలో అర్హత సంపాదించిన 110 మంది అభ్యర్థులకు లైసెన్సులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ లను మండలాల వారీగా అందుబాటులో ఉన్న భూమి ఆధారంగా అలాట్మెంట్ చేస్తామని అన్నారు.భూములు ఉన్న రైతులకు భరోసా కల్పించే భూ భారతి చట్టం అమలు కోసం సర్వేయర్ లకు ఆధునిక సాంకేతిక వినియోగించేందుకు సామాగ్రి ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ సుదర్శన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే... రేపటి శాస్త్రవేత్తలు

సోలిటైర్ గ్లోబల్ స్కూల్ లోఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన ప్రిన్సిపాల్ అనిల్ వసంత్




రాజేంద్రనగర్ ఫిబ్రవరి 28, ( లోకల్ గైడ్ ): విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో తోడ్పడతాయని సోలిటైర్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిల్ వసంత్ అన్నారు. శనివారం కాటేదాన్ సోలిటైర్ గ్లోబల్ స్కూల్ లో విద్యార్థిని, విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యం పెంపొందించడంతోపాటు సమాజానికి ఉపయోగపడే ఎన్నో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.ఈ ప్రదర్శనలను విద్యార్థుల తల్లి తండ్రులు తిలకించి వాటి ఉపయోగాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.బ్లడ్ గ్రూప్స్, షుగర్ టెస్ట్, హైట్ వంటి పరీక్షలు విద్యార్థులు ఉచితంగా చేశారు. ఈ సందర్బంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ...చిన్ననాటి పరిశోధనలే భవిష్యత్తులో గొప్ప ఆవిష్కరణలకు పునాది అని, పిల్లల ప్రతిభను గుర్తించి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఏ అంశంలోనైనా ప్రయోగాత్మకంగా అధ్యయనం చేయడం నేర్చుకోవాలన్నారు.సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా మెరుగైన సమాజం కోసం ఎటువంటి ప్రాజెక్టులు అవసరం అనేది విద్యార్థి దశనుంచి అలవర్చుకోవడం ద్వారా మెరుగైన సమాజం ఏర్పాటులో భాగస్వాములు అయ్యేందుకు వీలుగా ఉంటుందన్నారు. సైన్స్ ద్వారానే మెరుగైన సమాజం ఏర్పడుతుందని విద్యార్థుల ప్రదర్శనలు నిరూపించాయన్నారు.పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా మార్చేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన వర్షం నీటి సంరక్షణ, రోబోటిక్స్, సాంకేతిక కళ, వాయు కాలుష్య నియంత్రణ, సోలార్ సిస్టం, నానో టెక్నాలజీ, అటవీ పర్యావరణ వ్యవస్థ, ప్రతిబింబం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అముక్త రెడ్డి, ఉపాధ్యాయులు మల్లేష్, అర్జున్,విశాల్, ఖాజా, సుజాత రావు, రూబీనా, సరిత తివారి, ఉమా ఐరా, రిజ్వి,లలిత, వైష్ణవి, మాధవి, రహమాత్, ఆఫ్సర్, అమృత, బబితా, మౌనిక, సునీత, లక్ష్మి,హారతి, హుమేరా, సాన ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




# టిజిఓ రంగారెడ్డి జిల్లా అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన టిజిఓ సెంట్రల్ అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరు శ్రీనివాసరావు, శ్యామ్.



రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ):రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం మహిళా విభాగం చైర్ పర్సన్ రేవతి ఆధ్వర్యంలో శనివారం టి జీ ఓ స్ భవన్ లో రంగారెడ్డి జిల్లా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉత్సవాల పోస్టర్ ను రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ రామారావు ,కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి,మహిళా విభాగం రాష్ట్ర కోశాధికారి శాంతి శ్రీ, శిరీష, నరహరి, షౌకత్ మొదలగు వారు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో నలుగురు పోలీస్ అధికారులు పదవీ విరమణ

-ఘనంగా సత్కరించిన సిపి డాక్టర్ ఎం.రమేష్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ రిటైర్ అయిన సిబ్బందికి పెన్షన్ పత్రాలు అందజేసి, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. పదవీ విరమణ పొందిన వారిలో చందానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఘనపురం శ్యామ్ ప్రసాద్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ కె.నాగేశ్వర్ రెడ్డి, గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ కొండా సత్యనారాయణ గౌడ్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ చిర్రా సత్యనారాయణ ఉన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..పోలీస్ శాఖలో నిస్వార్థంగా సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న అధికారుల అనుభవాలు శాఖకు ఆదర్శమని అన్నారు. విధి నిర్వహణలో పోలీసులు చేసే త్యాగాల వెనుక వారి కుటుంబ సభ్యుల సహకారం అమూల్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో పోలీస్ శాఖకు అవసరమైతే రిటైర్డ్ సిబ్బంది తమ అనుభవాన్ని పంచుకుని సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, అడ్మిన్ ఏడీసీపీ ఎఫ్.రెహ్మాన్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీఏఓ (అకౌంట్స్) వెంకట్ రెడ్డి, ఏఓ (అడ్మిన్) జ్యోతిర్మణి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమకర్, సైబరాబాద్ పోలీస్ సహకార సంఘం ఇన్‌చార్జ్ జి.మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని- రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్, హయత్ నగర్ మండలంలో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా చౌక ధర దుకాణాలను, అంగన్వాడి కేంద్రాన్ని, విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ హాస్టల్, స్కూల్, వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ ను కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, భారతి, జ్యోతిలతో కలిసి రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా చైర్మన్ జాతీయ ఆహార భద్రతా చట్టం - 2013 అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, అంగన్వాడీలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రణాళిక బద్ధంగా మెనూ ను రూపొందించిందని, దానికి అనుగుణంగా మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఆహార భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులందరికీ చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. లబ్దిదారులకు చట్టబద్దమైన హక్కులు అమలు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, బరువు తక్కువ ఉన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలకు కోడిగుడ్లు, పోషకాహారం కచ్చితంగా అందించాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల రిజిస్టర్లు, కేటాయింపు ఉత్తర్వులు, ఈ-పోస్ లావాదేవీలను పరిశీలించారు. లబ్దిదారులకు బియ్యం సకాలంలో అందుతున్నాయా, అక్రమాలు జరుగుతున్నాయా అనే అంశాలపై వివరాలు తీసుకున్నారు. ఐసిడిఎస్, పీఎం పోషణ పథకాల అమలు, పోషకాహార సరఫరా నాణ్యత, ప్రసూతి ప్రయోజన పథకం అమలు, ఎన్ఎఫ్ఎస్ఏ కింద అర్హ కుటుంబాల గుర్తింపు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పనితీరు, సామాజి క తనిఖీలు, విజిలెన్స్ కమిటీల పనితీరు, గోదాముల పరిస్థితి, నాణ్యత సంరక్షణ చర్యలపై చర్చించారు. నాణ్యమైన ఆహార ధాన్యాలు పార దర్శకంగా, సకాలంలో లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల, విద్యార్థుల సమస్యలను తెలిపేందుకు పాఠశాల, చౌక ధర దుకాణాల ఆవరణలో అధికారుల ఫోన్ నెంబర్లతో కూడిన ఫిర్యాదు పట్టికను అమర్చాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీలలో పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని అందించాలని చైర్మన్ సూచించారు. ఎప్పటికప్పుడు రేషన్ నిల్వలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అదేవిధంగా సరుకులపై గడువు తేదీని పరిశీలించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కమిషన్ చైర్మన్ పర్యటనలో ఆర్డీఓలు అనంత్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, డిఇఓ సుసిందర్ రావు, డీఎంహెచ్ఓ లలితా దేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత, జిల్లా మేనేజర్ హరీష్, సంక్షేమ శాఖ అధికారులు రామరావు, రామేశ్వరి దేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే వైద్యులు పట్టణ ప్రాంతంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వైద్యశాల అందించడంపై దృష్టి సారించాలి .

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 28.(లోకల్ గైడ్). కాబోయే వైద్యులు పట్టణ ప్రాంతం తో పాటు, గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడం పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల లో నిర్వహిస్తున్న వైద కళాశాల వార్షికోత్సవ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .పట్టణ ప్రాంతంలో ప్రజలకు 75 శాతం నాణ్యమైన వైద్య సంరక్షణ సేవలు అందుబాటులో ఉన్నాయని,అయితే ఈ శాతం గ్రామీణ ప్రాంతంలో కేవలం 35% మాత్రమే ఉన్నాయన్నారు. ప్రభుత్వపరంగా ఆరోగ్య సదుపాయాలతో పాటు, ప్రాథమిక వైద్యరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాల ద్వారా వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ, ఇంకా 65% మంది గ్రామీణ ప్రాంతంలో ప్రజలు సరైన వైద్యశాలు పొందలేకపోతున్నారని, అందువల్ల వైద్యులందరూ గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడంపై దృష్టి సాధించాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ అంతంలేని చదువని, భవిష్యత్తులో పీజీ, స్పెషలైజేషన్ కి ఇది ఉపయోగపడుతుందని, అంతేకాక ఎంచుకున్న సబ్జెక్టులో నిష్ణాతులు కావాల్సిన అవసరం ఉందని, అందుకు వైద్య విద్యార్థులు భవిష్యత్తులో మంచి సబ్జెక్టులు ఎంచుకొని విజయం సాధించాలని ఆశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన జిమ్ ను ప్రారంభించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు .

# 30 ఏళ్ల నిరంతర సేవలకు ముగింపు

-ఎస్ఐ ఘనపురం శ్యాంప్రసాద్‌కు ఘన వీడ్కోలు

-సన్మానించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పరిధిలోని చందానగర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఘనాపురం శ్యాంప్రసాద్ పోలీస్ శాఖలో గత మూడు దశాబ్దాలపాటు అంకితభావంతో సేవలందించిన ఎస్ఐ ఘన పురం శ్యాంప్రసాద్ శనివారం (ఫిబ్రవరి 28) అధికారికంగా ఉద్యోగ విరమణ చేశారు. 30 సంవత్సరాలపాటు వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. తన సేవా కాలంలో క్రమశిక్షణ, నిజాయితీ, బాధ్యతాయుతమైన విధానంతో సహచరుల మన్ననలు పొందారు. ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ, చట్ట పరిరక్షణలో నిబద్ధతతో పనిచేశారు. అనేక సున్నితమైన కేసులను సమర్థవంతంగా పరిష్కరించి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా సహచరులు, మిత్రులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికి, సేవలను స్మరించుకున్నారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కుటుంబ సభ్యులు, సహచరులు ఆకాంక్షించారు. పోలీస్ శాఖకు అందించిన విశిష్ట సేవలు చిరస్మరణీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులు, సహచర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా చిన్నారి పాప హత్య చేసిన అగ్రకుల పెత్తందారులను కఠినంగా శిక్షించాలి.

డివైఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ఫిబ్రవరి 28. (లోకల్ గైడ్). నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతరలో అగ్రకుల అహంకారానికి బలైన చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవాలని, చిన్నారి చావుకు కారణమైన 8 మందిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో క్లాక్ టవర్ సెంటర్ కొవ్వొత్తులతో పసి పాపకు నివాళులర్పించి, ప్లకార్డులతో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ 79 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ కుల,మతపరమైన ఘటనలు చోటు చేసుకోవడం బాధాకరం. అభం శుభం తెలియని రెండు నెలల పసిపాపను హత్య చేయడం దుర్మార్గమైన చర్య. మల్లన్న జాతరకు వెళ్లిన మహిళను తక్కువ కులం అని చెప్పి దేవుని దర్శించుకోవడానికి 100 రూపాయలు ఇవ్వాలని లేకుంటే తక్కువ కులస్తులు వెళ్లకూడదని పెత్తందారులు ఉకుం జారీ చేశారు, ఇదేమిటని ప్రశ్నించిన బాధితుల పైన కులంతో దూషించి ఆమెను అతని భర్తను తమ్ముడని విచక్షణారహితంగా దాడి చేశారు. రెండు నెలల పసిపాపను చూసిన కొట్టొద్దని అడిగినందుకు పాపను తన్నడంతో చనిపోయింది. ఇంతటి దుర్మార్గపు అగ్రకుల అహంకారంతో వ్యవహరించిన వారిని అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం వహించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి . దీనిపై ముఖ్యమంత్రి వెంటనే స్పందించి రాజకీయాలకతీతంగా అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలి. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గుండాల నరేష్, నాయకులు రఘువరన్, మేడి కిరణ్,మహేష్, భూక్యా రాథోడ్ నాయక్,యాదగిరి,శివ,మాదాసు శ్రావణ్, సుకుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 28. (లోకల్ గైడ్) మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున, అధిక సంఖ్యలో మహిళల పాల్గొనికతో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహిళల హక్కుల సాధనకై ఉద్యమాలను బలోపేతం చేయాలని ఆమె పేర్కొన్నారు.శనివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఐద్వా జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లు లక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో విద్యకు నామమాత్రపు నిధులు మాత్రమే కేటాయించారని,దేశవ్యాప్తంగా పాఠశాలలు మూతపడుతున్నాయని, అనేకమంది విద్యార్థినులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం 20 శాతం నిధులను విద్యా రంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా మహిళలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, మహిళలపై జరిగిన హత్య కేసులను మూసివేయడం లేదా కొట్టివేయడం మహిళా లోకానికి జరిగిన తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. సంబంధిత ఘటనలపై ప్రభుత్వం పూర్తి వివరాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆడపిల్లల తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఆమె అన్నారు.రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న దాడులకు అశ్లీలత, పోర్న్ వీడియోలు, గంజాయి, మద్యం వంటి కారణాలు ఉన్నాయని, వీటిని నియంత్రించడం ప్రభుత్వాల బాధ్యత అని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొమ్మెర జాతరలో జరిగిన దారుణ ఘటనపై స్పందిస్తూ, పసిపాపను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసుల తీరు ఆశ్చర్యకరమని పేర్కొంటూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.చిన్నారులు, మహిళలపై జరుగుతున్న కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా త్వరితగతిన విచారించి నిందితులకు కఠిన శిక్షలు విధించాలని, బాధితులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా లోకం భారీ సభలు, సమావేశాలు నిర్వహించి మహిళల ఐక్యతను చాటాలని తెలిపారు. మహిళల సమస్యలపై రాజీలేని పోరాటాలు కొనసాగిస్తున్నామని, మహిళలంతా ఐద్వా సభ్యత్వం పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అనురాధ, జిట్టా సరోజ, నిమ్మల పద్మ, జిల్లా ఆఫీస్ బేరర్స్ తుమ్మల పద్మ, చిన్నబోయిన నాగమణి, గోవర్ధన ధనలక్ష్మి, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# దొంగనోట్లు చెలామణి చేస్తున్న అంతరాష్ట్ర ముఠా అరెస్ట్...

6లక్షల నకిలీ కరెన్సీ స్వాధీనం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో దొంగనోట్ల చలామణి చేస్తున్న12మంది నిందితులను,3కార్లు11సెల్ ఫోన్లు,సుమారు 6లక్షల దొంగ నోట్లు లక్షట్ పేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.మంచిర్యాల ఏసపి ప్రకాష్ తెలిపిన వివరాలు ప్రకారం ఇటిక్యాల గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కానుగంటి క్రాంతి,అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గడిగొప్పుల రవీందర్,ఆర్కే6 కాలనీకి చెందిన తాంద్ర ప్రకాష్,కోన మధుకర్,సుంక సురేష్ కుమార్,కమాని అనిల్,బండారి సత్యనారాయణ,లక్షెటిపేట బెంగళూరు బేకరీ కి చెందిన హెచ్ రాము నాయక్,జెండా వెంకటాపూర్ కు చెందినకందిమల్ల తిరుపతి,గొల్ల కుమార స్వామి,నగునూరి రాము,దేవనబోయిన సంపత్ కుమార్ లను అరెస్టు చేయగా ఆంధ్రప్రదేశ్ కాకినాడకు చెందినరాము,మరో వ్యక్తి రవి పరారీలో ఉన్నట్లు ఏసిపి తెలిపారు.లక్షెట్టిపేట మండలం ఇటిక్యాలలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వర్కర్ లు సాంబారి నారాయణ,వెంకటేట్టి మమత లు ఈనెల 25న ఉదయం11గంటల ప్రాంతంలో తెలుపు రంగు కారులో1500 రూపాయల పెట్రోల్ పోసింది.కారు యజమానులు ఇచ్చిన మూడు 500నోట్లలో మూడు కూడా దొంగ నోట్లు అని తేలడంతో పెట్రోల్ బంక్ మేనేజర్ నయీం కు తెలియజేసి బంకులోని సీసీటీవీ ద్వారా పరిశీలించగా టిఎస్19టిజి 9158గా గుర్తించినట్లు తెలిపారు.వెంటనే వారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఎ1నుండి ఎ6 నిందితులు కాకినాడకు వెళ్లి ఎ13 ఎ14 నుండి 6లక్షల రూపాయల నకిలీ నోట్లను లక్సెట్టిపేట తీసుకొచ్చి నిందితుల ద్వారా చలామణి చేయడానికి ప్రయత్నించగా లక్షెట్టిపేట పోలీసులు నిందితులందరినీ పట్టుకొని వారి వద్ద నుండి 5లక్షల 98,500,3వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.నిందితులను పట్టుకోవడంలో చాక చక్యంగా వ్యవహరించిన సిఐ లక్సెట్టిపేట్ డి రమణమూర్తి,ఎస్ఐ లక్సెట్టిపేట్ జి సురేష్,పోలీస్ సిబ్బందిని మంచిర్యాల డిసిపి అభినందించారు.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499